అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 10-4-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 99 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు | వెల : 6.50

ఆత్మీయ ఆలింగనం



కమ్యూనిస్టుల ఐక్యత

వామపక్షాలే దేశానికి రక్ష

చారిత్రక అవసరం

పూర్వవైభవానికి కలిసి పనిచేద్దాం

- సీపీఐ, సీపీఐ(ఎం) ఉమ్మడి సమావేశం ఓ ముందడుగు
- రాష్ట్రాల వారీగా నిర్వహించేందుకు ఇది స్ఫూర్తిదాయకం
- త్యాగాలతో ఏర్పడిన ఎర్రజెండా అజరామరం
- మోడీ సర్కారును గద్దెదించడమే లక్ష్యం
- మతోన్మాదం, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం
- దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులకు ఏచూరి, రాజా పిలుపు

కమ్యూనిస్టుల ఐక్యత చారిత్రక కర్తవ్యమని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. దేశంలో, రాష్ట్రంలో వామపక్షాలకు పూర్వవైభవం తెచ్చేందుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలిసి పనిచేయాలని కోరారు. వామపక్షాలే దేశానికి ప్రత్యామ్నాయమని ఉద్ఘాటించారు. ఎర్రజెండా రంగులద్దుకుని ఏర్పడింది కాదని, అమరుల నెత్తురద్దుకుని ఆవిర్భవించిందని, అందుకే అది అజరామరమని చెప్పారు. వామపక్షాల ఐక్యతకు సీపీఐ, సీపీఐ(ఎం) ఉమ్మడి సమావేశం ఓ ముందడుగు అని అభివర్ణించారు. నిర్దిష్ట రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాల వారీగా నిర్వహించేందుకు ఈ సమావేశం స్ఫూర్తిదాయకమని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో నేడు దేశం, రాజ్యాంగమే ప్రమాదంలో పడిందన్నారు. మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఏకం కావాలని, దేశంలోని వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులన్నీ కలిసి రావాలని వారు కోరారు.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే తమ లక్ష్యమని, అప్పుడే దేశానికి భవిష్యత్తు ఉంటుందని వారు ప్రకటించారు. సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో ఉమ్మడి సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆయా పార్టీల రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రంలు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇరు పార్టీలకు చెందిన మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ పాల్గొని ప్రసంగించారు.

మరిన్ని వివరాలు 10లో

ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతమే దేశానికి ప్రమాదకరం : డి రాజా

కమ్యూనిజం అత్యంత ప్రమాకరమంటూ ప్రధాని మోడీ చెప్తున్నారని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. ప్రజలను విభజించి దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఫాసిస్టు భావజాలంతో ఉన్న ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతమే ప్రమాదకరమని విమర్శించారు. హిందూత్వ రాష్ట్రం ...5లో

మోడీ పాలనలో ఆర్థిక అసమానతలు : ఏచూరి

మోడీ పాలనలో దేశంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగాయని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. 40 శాతం సంపద ఒక శాతం సంపన్నుల వద్ద కేంద్రీకృతమై ఉందన్నారు. 50 శాతం ప్రజల వద్ద మూడు శాతం ...5లో




అభివాదం చేస్తున్న నేతలు — కె.ఎస్. హరి



హాజరైన ఉభయ పార్టీల శ్రేణులు

మోడీ మళ్లీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారు




- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రధాని మోడీ మళ్లీ గెలిస్తే దేశాన్నే అమ్మేస్తారని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని పార్టీల కంటే ఎక్కువగా కమ్యూనిస్టులపైనే ఆ కర్తవ్యం ఎక్కువగా ఉందన్నారు. ఫాసిస్ట్ శక్తుల పాలన దేశానికి అత్యంత ప్రమాదకరంగా ...5లో

ఆ ఓడరేవుపై దాడి చేసే దమ్ముందా?


- సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ



ప్రధాని మోడీకి గుజరాత్‌లోని ముంద్రా ఓడరేవుపై దాడి చేసే ధైర్యముందా? అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ ప్రశ్నించారు. దేశంలోకి డ్రగ్స్ ఆ ఓడరేవు ద్వారానే సరఫరా అవుతున్నాయని వివరించారు. ఇప్పటికిప్పుడు గుజరాత్ ఓడరేవుపై దాడి చేస్తే కొన్ని వేల కోట్ల డ్రగ్స్ బయటపడుతాయని తెలిపారు. గాడ్సే వారసుడిగా మోడీ వచ్చారనీ, ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ...5లో

కమ్యూనిస్టుల గడ్డ ఇది

- కలిసికట్టుగా ముందుకు సాగుదాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని




నవతెలంగాణ-సిటీబ్యూరో

నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన ఎర్రగడ్డ ఇది.. ఈ గడ్డపై కాషాయ జెండాను ఎగరనివ్వమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. 'నీ బాంచన్ దొర.. నీ కాల్మొక్తా..' అన్న తెలంగాణ పేదవానికి ధైర్యం చెప్పి.. తెలివి నేర్పి.. బందుకూ చేత పట్టించి 4వేల మంది కమ్యూనిస్టులు రక్తతర్పణం గావించి, పదిలక్షల ఎకరాల భూమి పంచి.. నిజాంను గడగడలాడించి ...5లో

జెండాలు ఒక్కటి చేసి కొట్లాడదాం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రెండు పార్టీల జెండాలు ఒక్కటి చేసి కొట్లాడదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈరోజు ఒక పండుగ రోజు.. ఇది శుభోదయం.. ఒక అరుణోదయం అని అన్నారు. దేశానికి దశ, దిశ చూపిన పార్టీలు ఎర్రజెండాలే అని తెలిపారు. ఈ సమావేశం ఒక యూనిక్.. బతికి ఉన్నంత కాలం ఎర్రజెండాను మోద్దాం, చనిపోయాక ...5లో

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి..

సీఎం కేసీఆర్ ఆదేశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్‌కు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి తక్షణ చర్యల్లో భాగంగా సోమవారం ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని సీఎం వారికి సూచించారు. సంబంధిత ఏర్పాట్లు, కార్యాచరణకు చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారిని ఆదేశించారు. గతంలో నిర్వహించిన విధంగానే 7 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ ప్రారంభించాలని కోరారు. తద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.

...5లో

27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

- అక్టోబరు 10న వరంగల్‌లో భారీ బహిరంగ సభ : కేటీఆర్ 3లో..

మరో కులదురహంకార హత్య

ప్రేమ వ్యవహారమే కారణంగా అనుమానాలు?

- వేటకొడవళ్లతో దారుణంగా నరికి చంపిన దుండగులు
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన మిర్యాలగూడ డీఎస్పీ



(ఫైల్)

నవతెలంగాణ-నిడమనూరు

ప్రేమ వ్యవహారం ఓ యువకుడి ప్రాణం తీసింది. కులాలు వేరన్న కారణంతో కక్ష పెంచుకున్న అమ్మాయి బంధువులు పథకం ప్రకారం యువకున్ని దారుణంగా వెంబడించి వేట కొడవళ్లతో నరికి చంపారు. ఈ ఘటన ఆదివారం నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం గుంటిపల్లి గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలం గుంటిపల్లి అన్నారం గ్రామానికి చెందిన దళిత సామాజిక తరగతికి చెందిన ఇరుగు నవీన్(24) అదే గ్రామానికి చెందిన యువతి.. రెండేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ వ్యవహారం అమ్మాయి ఇంట్లో తెలవడంతో ఆమెని నవీన్‌ను కలవకుండా కుటుంబ సభ్యులు కట్టడి చేసి పెండ్లి చేసేందుకు యత్నిస్తున్నారు. ఈ విషయంలో ఆమె కుటుంబసభ్యులు నవీన్‌ను పలుమార్లు బెదిరించారు. దాంతో యువకుడు రెండు నెలలుగా మిర్యాలగూడలోని ఓ మెకానిక్ షాపులో పనిచేస్తున్నాడు. ఆదివారం తల్లిదండ్రులను చూసేందుకు మిర్యాలగూడ నుంచి గ్రామానికి వచ్చే క్రమంలో గుంటిపల్లి వద్ద ...2లో




ప్రజాప్రతినిధికి నిలువెత్తు రూపం రాఘవరెడ్డి

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

- ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో కీలకపాత్ర పోషించిన నర్రా : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిజమైన ప్రజాప్రతినిధి అంటే ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, అలాంటి నాయకుల్లో నర్రా రాఘవరెడ్డి ఒకరని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని ఎంవీఎన్ ట్రస్టు ఆధ్వర్యంలో నర్రా రాఘవరెడ్డి 8వ వర్ధంతి సభ ఆ ట్రస్టు కార్యనిర్వాహక కార్యదర్శి పి.నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ ...5లో



చేద్దామంటే కొలువే లేదు !



'ఏ రంగం చూసినా ఏమున్నది గర్వకారణం.. సర్వం కార్పొరేట్ మయం..ప్రజల బతుకులు వీధులమయం..' అన్నట్టుగా మోడీ సర్కారు తీరు ఉందని చెప్పటానికి దేశంలో పడిపోతున్న ఉపాధిలేమియే.. ప్రత్యక్ష తార్కాణం. చేద్దామంటే కొలువు లేదు. ఉన్నా అరకొర వేతనమే. అదీ అభద్రతామయమే. ఏపూటకాపూట అన్నట్టు నెట్టుకొస్తున్న పరిస్థితి. ఉప్పూ, పప్పూ, తొక్కూ, నూనె ఇలా ప్రతి దాంట్లోనూ పొదుపే. రెండు కొనేదగ్గర ఒకటి కొంటూ జీవితాలను నెట్టుకొస్తున్న దుస్థితి. ప్రతి ఇంటింటి రామాయణమూ ఇదే. ఓవైపు పెరుగుతున్న నిరుద్యోగ సమస్య..మరోవైపు తగ్గిపోతున్న వినియోగ వ్యయం...ఇంకోవైపు పేదల బతుకులు అస్తవ్యస్తంగా ఉంటే...వాస్తవాలను వక్రీకరిస్తూ 'భారత్ వెలిగిపోతుంది..అచ్ఛేదిన్' అంటూ ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు తమ భజన కొనసాగిస్తూనే ఉన్నారు.

అరకొర వేతనాలు, అభద్రత

- ఏ రంగంలో చూసినా ఇదే పరిస్థితి
- పడిపోతున్న వినియోగ వ్యయం
- వాస్తవాల వక్రీకరణలో ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు
- వ్యవసాయంలో కొంత మెరుగు

న్యూఢిల్లీ : కోవిడ్ మహమ్మారి సృష్టించిన కల్లోలం నుంచి ప్రజానీకం ఇంకా తేరుకోలేదు. ఓ వైపు ప్రజల వినియోగ వ్యయం తగ్గిపోతుంటే మరోవైపు ఉపాధి లేక యువత అల్లాడిపోతున్నది. వాస్తవానికి వినియోగ వ్యయానికి సంబంధించిన గణాంకాలు 2011-12 నుంచి అధికారికంగా అందుబాటులో లేవు. దీనిపై 2017-18లో సేకరించిన వివరాలను ప్రభుత్వం ఇప్పటివరకూ విడుదల చేయకుండా తొక్కిపెట్టింది. పైగా అదంతా తప్పులతడక అని ప్రచారం చేస్తున్నది. వినియోగ వ్యయం పడిపోతోందంటూ వచ్చిన ఈ నివేదిక మీడియాలో వెలుగు చూసినా అధికారులు మాత్రం అందుకు అంగీకరించడం లేదు. ఉపాధికి సంబంధించిన గణాంకాల సేకరణకు గతంలో అనుసరించిన పద్ధతికి సైతం స్వస్తి చెప్పారు. దీనివల్ల అన్ని వివరాలూ బయటకు రావడం లేదు.

భారత ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తున్న ప్రయివేటు సంస్థ సీఎంఐఈ అందించిన సమాచారాన్ని విశ్లేషిద్దాం. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఈ సంస్థ అత్యంత వేగవంతమైన సమాచారాన్ని ఇస్తున్నది. అధికారిక గణాంకాలేవీ అందుబాటులో లేకపోవడంతో సీఎంఐఈ అందించిన సమాచారమే కీలకమవుతున్నది. గణాంకాల మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న జాతీయ శాంపిల్ సర్వే కార్యాలయం మాదిరిగానే ఈ సంస్థ కూడా నమూనాలను సేకరిస్తున్నది. వీటి ప్రకారం... 2019 మార్చి నుంచి 2023 మార్చి వరకూ దేశంలో కొత్తగా 50 లక్షల ఉద్యోగాలను కల్పించారు. మొదటిసారి లాక్‌డౌన్ విధించినప్పుడు ఉద్యోగాల కల్పన బాగా పడిపోయింది. ఆ తర్వాత కూడా ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు చెబుతున్నట్టు పరిస్థితి అద్భుతంగా ఏమీ మారలేదు. ఉద్యోగాల కల్పన రేటు మెరుగుపడకపోగా దారుణంగా దిగజారింది.

కొత్త ఉద్యోగాల సంగతేంటీ..?

నాలుగేండ్ల కాలంలో కేవలం 10.25 లక్షల ఉద్యోగాలు మాత్రమే కొత్తగా వచ్చి చేరాయి. అంటే ఏటా 0.3 శాతం వృద్ధి మాత్రమే కన్పించింది. ఇది దిగ్భ్రాంతి కలిగించే విషయం. జనాభా పెరుగుదల రేటుతో పోలిస్తే ఇది చాలా ...5లో

చాంప్ ప్రియాంశు

ఓర్లీన్స్ టైటిల్ రజావత్ వశం
ఫైనల్లో మాగ్నస్‌పై మెరుపు విజయం

భారత యువ షట్లర్ ప్రియాంశురజావత్ కెరీర్ అత్యుత్తమ విజయం నమోదు చేశాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ సీనియర్ లెవల్‌లో రెండో రౌండ్ ప్రదర్శనే రజావత్‌కు గతంలో అత్యుత్తమం. ఓర్లీన్స్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నీలో సూపర్‌గా రాణించిన ప్రియాంశురజావత్ కెరీర్ తొలి టైటిల్ విజయం అందుకున్నాడు. టైటిల్ పోరులో డెన్మార్క్ షట్లర్‌పై 2-1తో మెరుపు విజయం సాధించి ఔరా అనిపించాడు.

ఓర్లీన్స్ (ఫ్రాన్స్)

ప్రియాంశురజావత్.. భారత బ్యాడ్మింటన్‌లో మరో యువ తార. సీనియర్ షట్లర్లు క్రమంగా పూర్వ వైభవం కోల్పోతున్న తరుణంలో పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రియాంశురజావత్ మెరుపు ప్రదర్శన చేశాడు. ఓర్లీన్స్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నీ పురుషుల సింగిల్స్ విజేతగా అవతరించాడు. ఆదివారం జరిగిన మెన్స్ సింగిల్స్ ఫైనల్లో డెన్మార్క్ షట్లర్ మాగ్నస్ జొహనెసెన్‌పై 21-15, 19-21, 21-16తో ప్రియాంశురజావత్ అదరగొట్టాడు. 68 నిమిషాల్లో ముగిసిన టైటిల్ పోరులో భారత షట్లర్ మూడు గేముల్లో విజయం సాధించాడు. 21 ఏండ్ల ప్రియాంశురజావత్‌కు సీనియర్ లెవల్‌లో ఇదే తొలి టైటిల్ విజయం కావటం గమనార్హం.

ఎటువంటి అంచనాలు లేకుండా ఓర్లీన్స్ ఓపెన్ బరిలో నిలిచిన ప్రియాంశురజావత్.. ప్రీ క్వార్టర్స్‌లో టాప్ సీడ్, జపాన్ షట్లర్ కెంట నిషిమోటపై విజయంతో అందరి దృష్టిని ఆకర్షించాడు. కెంట నిషిమోటపై విజయం గాలివాటం కాదని క్వార్టర్‌ఫైనల్లో, సెమీఫైనల్లో ఏకపక్ష విజయాలతో నిరూపించిన ప్రియాంశు రజావత్.. టైటిల్ పోరులోనూ వెనక్కి తగ్గలేదు. మూడు గేముల తుది సమరంలో తొలి గేమ్‌లో 21-15తో నెగ్గాడు. ఫస్ట్



హాఫ్‌లో ఉత్కంఠగా సాగిన గేమ్‌ను విరామం అనంతరం ప్రియాంశు ఏకపక్షం చేశాడు. 11-9తో బ్రేక్ టైమ్‌కు ముందంజలో నిలిచిన రజావత్.. ఆ తర్వాత దూసుకెళ్లాడు. 18-11తో తొలి గేమ్‌ను లాంఛనం చేసుకున్నాడు. కీలక రెండో గేమ్‌లో డెన్మార్క్ ఆటగాడు మాగ్నస్ పుంజుకున్నాడు. 8-11తో విరామ సమయానికి ప్రియాంశువెనుకంజ వేశాడు. కానీ ద్వితీయార్థంలో 14-14తో స్కోరు సమం చేసి..16-14, 17-15తో ఆధిక్యం సాధించాడు. చావోరేవో తేల్చుకోవాల్సిన గేమ్‌లో మాగ్నస్ మెప్పించాడు. 17-17 వద్ద ప్రియాంశును నిలువరించి.. 21-19తో రెండో గేమ్‌ను గెల్చుకున్నాడు. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లాడు. టైటిల్ విజేతను తేల్చే మూడో గేమ్ ఏకపక్షంగా సాగింది. ప్రియాంశురజావత్ ఆరంభం నుంచీ రెచ్చిపోయాడు. 11-9తో విరామ సమయానికి ఆధిక్యంలో నిలిచిన ప్రియాంశు సెకండ్‌హాఫ్‌లో ఎక్కడా ఆగలేదు. వరుస పాయింట్లతో చెలరేగాడు. 21-16తో మూడో గేమ్‌తో పాటు కెరీర్ తొలి డబ్ల్యూబీఎఫ్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.

సన్‌రైజర్స్ బోణీ

• పంజాబ్‌పై హైదరాబాద్ గెలుపు
• రాణించిన త్రిపాఠి, మార్కరం



నవతెలంగాణ-హైదరాబాద్ :

సన్‌రైజర్స్ హైదరాబాద్ బోణీ కొట్టింది. ఐపీఎల్16లో తొలి విజయం నమోదు చేసింది. ఉప్పల్ స్టేడియంలో ఆదివారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 143 పరుగుల స్వల్ప ఛేదనలో రాహుల్ త్రిపాఠి (74 నాటౌట్, 48 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు), కెప్టెన్ ఎడెన్ మార్కరం (37 నాటౌట్, 21 బంతుల్లో 6 ఫోర్లు) మెరవటంతో సన్‌రైజర్స్ సులువుగా గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 143 పరుగులు చేసింది. స్పిన్నర్ మయాంక్ మార్కండె (4/15) మాయజాలానికి తోడు మార్కో జాన్సెన్ (2/16), ఉమ్రాన్ మాలిక్ (2/32) నిప్పులు చెరగటంతో పంజాబ్ కింగ్స్ ఓ దశలో 88/9తో స్వల్ప స్కోరుకే కుప్పకూలే ప్రమాదంలో పడింది. ఆ జట్టు కెప్టెన్ శిఖర్ ధావన్ (99 నాటౌట్, 66 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఒంటరి పోరాటంతో పంజాబ్ కింగ్స్‌కు మెరుగైన స్కోరు అందించాడు. మూడు మ్యాచుల్లో హైదరాబాద్‌కు ఇది తొలి విజయం కాగా, పంజాబ్ కింగ్స్ మూడు మ్యాచుల్లో ఇది తొలి ఓటమి.

రాణించిన రాహుల్ : 144 పరుగుల స్వల్ప ఛేదనలో హైదరాబాద్‌కు మంచి ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు హ్యారీ బ్రూక్ (13), మయాంక్ అగర్వాల్ (21) నిరాశపరిచారు. 45/2తో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆత్మరక్షణలో పడింది. ఈ సమయంలో జతకట్టిన రాహుల్ త్రిపాఠి (74 నాటౌట్), ఎడెన్ మార్కరం (37 నాటౌట్) మూడో వికెట్‌కు అజేయంగా 100 పరుగులు జోడించారు. క్రీజులో కుదురుకునేందుకు సమయం తీసుకున్న రాహుల్ త్రిపాఠి.. ఆ తర్వాత బౌండరీలతో చెలరేగాడు. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో సీజన్లో హైదరాబాద్ తరఫున తొలి అర్థ సెంచరీ సాధించాడు. మార్కరం సైతం ఆరు బౌండరీలతో మెరవటంతో మరో 17 బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ లాంఛనం పూర్తి చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, రాహుల్ చాహర్ చెరో వికెట్ తీసుకున్నారు.

ధావన్ ఒక్కడే : టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్‌కు సన్‌రైజర్స్ బౌలర్లు చుక్కలు చూపించారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే వికెట్ల వేటకు తెరలేపిన హైదరాబాద్.. క్రమం తప్పకుండా వికెట్లు కూలగొట్టింది. భువి, జాన్సెన్ విజృంభణతో పవర్‌ప్లే అనంతరం 41/3తో నిలిచిన పంజాబ్ కింగ్స్‌ను మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ మయాంక్ మార్కండె (4/15) మాయ చేశాడు. శామ్ కరణ్ (22), షారుక్ ఖాన్ (4), రాహుల్ (0), ఎలిస్ (0) వికెట్లతో మాయజాలం ప్రదర్శించాడు. ఉమ్రాన్ మాలిక్ సైతం మెరవటంతో 88 పరుగులకే పంజాబ్ 9 వికెట్లు కోల్పోయింది. కానీ కెప్టెన్ శిఖర్ ధావన్ (99 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. పదో వికెట్‌కు అజేయంగా 55 పరుగులు జోడించిన ధావన్.. 66 బంతుల్లో 12 ఫోర్లు,5 సిక్సర్లతో పంజాబ్‌కు పోరాడగలిగే స్కోరు అందించాడు.

స్కోరు వివరాలు :

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ : 143/9 (ధావన్ 99, కరణ్ 22, మార్కండె 4/15, జాన్సెన్ 2/16)

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్ : 145/2 (త్రిపాఠి 74, మార్కరం 37, అర్షదీప్ సింగ్ 1/20)

కోల్‌కత విజయానికి 24 బంతుల్లో 50 పరుగులు అవసరం. క్రీజులో రసెల్, రింకూ సింగ్. కోల్‌కత వైపు స్పష్టమైన మొగ్గు. స్పిన్ మాస్టర్ రషీద్ ఖాన్ హ్యాట్రిక్ వికెట్లతో టైటాన్స్‌ను రేసులో నిలిపాడు.బిగ్ హిట్టర్లు రసెల్ (1), నరైన్ (0), శార్దుల్ (0) రషీద్ మాయలో పడ్డారు. ఇక గుజరాత్ గెలుపు లాంఛనమే అనిపించింది. చివరి ఓవర్లో 29 పరుగులు అవసరం కావటంతో కోల్‌కత విజయంపై ఎవరికీ ఆలోచన లేదు. ఈ సమయంలోనే రింకూ సింగ్ (48 నాటౌట్) అద్భుతం ఆవిష్కరించాడు. వరుసగా చివరి ఐదు బంతులకు సిక్సర్లు కొట్టాడు. రింకూ విధ్వంసంతో నైట్‌రైడర్స్ రెండో విజయం సాధించగా.. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ తొలి పరాజయం చవిచూసింది. ఐపీఎల్ చరిత్రలోనే మునుపెన్నడూ చూడని అద్భుతం రింకూ సింగ్ నమ్మశక్యం కాని విధ్వంసక ఇన్నింగ్స్‌తో సాధ్యపడింది.

రింకూ 'సింగం'

• ఛేదనలో సంచలన ఇన్నింగ్స్
• రషీద్ ఖాన్ హ్యాట్రిక్ వృథా
• టైటాన్స్‌పై నైట్‌రైడర్స్ గెలుపు



నవతెలంగాణ-అహ్మదాబాద్

రింకూ సింగ్ (48 నాటౌట్, 21 బంతుల్లో 1 ఫోర్, 6 సిక్స్‌లు) అద్వితీయ ఇన్నింగ్స్‌తో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. గుజరాత్ టైటాన్స్‌పై కోల్‌కత నైట్‌రైడర్స్‌ను 3 వికెట్ల తేడాతో గెలిపించాడు. ఆశల్లేని మ్యాచ్‌లో గ్రౌండ్‌కు నలువైపులా వరుసగా ఐదు సిక్సర్లు సంధించి కోల్‌కత నైట్‌రైడర్స్‌కు ఊహించని విజయాన్ని కట్టబెట్టాడు. 205 పరుగుల భారీ ఛేదనలో వెంకటేశ్ అయ్యర్ (83, 40 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లు), నితీశ్ రానా (45, 29 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించారు. 16 ఓవర్ల వరకు మ్యాచ్ కోల్‌కత చేతుల్లో ఉండగా.. రషీద్ ఖాన్ (3/37) హ్యాట్రిక్ వికెట్లతో టైటాన్స్ పట్టు బిగించింది. చివరి ఓవర్లో యశ్ దయాల్‌పై రింకూ సింగ్ విశ్వరూపంతో ఐపీఎల్ చరిత్రలోనే మునుపెన్నడూ ఎరుగని ముగింపు అభిమానులను ఆస్వాదించారు. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్‌కు ఇది తొలి ఓటమి కాగా.. కోల్‌కత నైట్‌రైడర్స్‌కు ఇది రెండో విజయం. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ సాయి సుదర్శన్ (53, 38 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), విజయ్ శంకర్ (63 నాటౌట్, 24 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) రాణించటంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 204 పరుగుల భారీ స్కోరు చేసింది. టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య గైర్హాజరీలో రషీద్ ఖాన్ సారథ్యం వహించాడు. రింకూ సింగ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

రింకూ అద్భుతం : భారీ ఛేదనలో కోల్‌కతకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు గుర్బాజ్ (15), జగదీశన్ (6) ఆరంభంలోనే విఫలమయ్యారు. ఈ సమయంలో వెంకటేశ్ అయ్యర్ (83), కెప్టెన్ నితీశ్ రానా (45) మూడో వికెట్‌కు 100 పరుగులు జోడించారు. ఈ ఇద్దరు మెరవటంతో ఛేదనలో నైట్‌రైడర్స్ లక్ష్యం దిశగా సాగింది. అర్థ సెంచరీ ముంగిట రానా అవుటైనా.. రింకూ సింగ్ తోడుగా అయ్యర్ అదరగొట్టాడు. ఐదు సిక్సర్లు, ఎనిమిది ఫోర్లతో అయ్యర్ చెలరేగాడు. అతడు క్రీజులో ఉండగా టైటాన్స్ బౌలర్లు చేష్టలుడిగారు. భారీ షాట్‌కు వెళ్లి అయ్యర్ అవుట్ కాగా.. రషీద్ ఖాన్ హ్యాట్రిక్ వికెట్ల వేటతో కోల్‌కత ఆశలు ఆవిరయ్యాయి. రసెల్ (1), నరైన్ (0), శార్దుల్ (0) నిష్క్రమణతో టైటాన్స్ గెలుపు లాంఛనం చేసుకుంది. చివరి ఆరు బంతుల్లో 29 పరుగులు అవసరం కాగా.. ఎవరూ కోల్‌కత నుంచి పోరాటం ఊహించలేదు. తొలి బంతికి ఉమేశ్ యాదవ్ సింగిల్‌తో రింకూ సింగ్‌కు స్ట్రయిక్ ఇవ్వగా.. చివరి ఐదు బంతులను స్టాండ్స్‌లోకి పంపించిన రింకూ అద్భుతమే చేశాడు. 20 ఓవర్లలో 7 వికెట్లకు 207 పరుగులు చేసిన కోల్‌కత 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

రాణించిన సాయి, శంకర్ : తొలుత బ్యాటింగ్ చేసిన టైటాన్స్ భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (39), సాహా (17) శుభారంభం అందించారు. సాయి సుదర్శన్ (53), విజయ్ శంకర్ (63 నాటౌట్) అర్థ సెంచరీలతో కదం తొక్కారు. సాయి, శంకర్ మెరుపులతో టైటాన్స్ 204 పరుగులు చేసింది. పవర్‌ప్లేలో గిల్.. మిడిల్ ఓవర్లలో సాయి సుదర్శన్, డెత్ ఓవర్లలో విజయ్ శంకర్ టైటాన్స్ పరుగుల వేటకు సారథ్యం వహించారు. డెవిడ్ మిల్లర్ (2 నాటౌట్) అజేయంగా నిలిచాడు. కోల్‌కత స్పిన్నర్ సునీల్ నరైన్ (3/33) మూడు వికెట్లు తీసుకున్నాడు.

స్కోరు వివరాలు :

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ : సాహా (సి) జగదీశన్ (బి) నరైన్ 17, గిల్ (సి) ఉమేశ్ (బి) నరైన్ 39, సాయి సుదర్శన్ (సి) రాయ్ (బి) నరైన్ 53, అభినవ్ (బి) సుయాశ్ 14, విజయ్ శంకర్ నాటౌట్ 63, డెవిడ్ మిల్లర్ నాటౌట్ 2, ఎక్స్‌ట్రాలు : 16, మొత్తం : (20 ఓవర్లలో 4 వికెట్లకు) 204.

వికెట్ల పతనం : 1-33, 2-100, 3-118, 4-153.

బౌలింగ్ : ఉమేశ్ 3-0-24-0, శార్దుల్ 3-0-40-0, ఫెర్గుసన్ 4-0-40-0, నరైన్ 4-0-33-3, చక్రవర్తి 2-0-27-0, సుయాశ్ 4-0-35-1.

కోల్‌కత నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్ : గుర్బాజ్ (సి) యశ్ (బి) షమి 15, జగదీశన్ (సి) అభినవ్ (బి) లిటిల్ 6, అయ్యర్ (సి) గిల్ (బి) జోసెఫ్ 83, రానా (సి) షమి (బి) జోసెఫ్ 45, రింకూ సింగ్ నాటౌట్ 48, రసెల్ (సి) భరత్ (బి) రషీద్ ఖాన్ 1, సునీల్ నరైన్ (సి) జయంత్ (బి) రషీద్ ఖాన్ 0, శార్దుల్ (ఎల్బీ) రషీద్ ఖాన్ 0, ఉమేశ్ నాటౌట్ 5, ఎక్స్‌ట్రాలు : 4, మొత్తం : (20 ఓవర్లలో 7 వికెట్లకు) 207.

వికెట్ల పతనం : 1-20, 2-28, 3-128, 4-154, 5-155, 6-155, 7-155.

బౌలింగ్ : షమి 4-0-28-1, లిటిల్ 4-0-45-1, జోసెఫ్ 4-0-27-2, యశ్ 4-0-69-0, రషీద్ ఖాన్ 4-0-37-3.

మరో కులదురహంకార హత్య

(మొదటిపేజీ తరువాయి)

తన స్నేహితుడు ఈట అనిల్‌ని కలిసేందుకు ఆగాడు. గుంటిపల్లి అన్నారంకు చెందిన ఓ వ్యక్తి నవీన్‌కు ఫోన్ చేసి ఎక్కడ ఉన్నావని అడుగగా.. తాను స్నేహితునితో కలిసి మద్యం సేవిస్తున్నానని చెప్పాడు. అనంతరం ఫోన్ చేసిన వ్యక్తి అమ్మాయి బంధువులైన 9 మంది కలిసి మారణాయుధాలతో మూడు ద్విచక్రవాహనాలపై గుంటిపల్లికి వచ్చి నవీన్‌పై దాడి చేశారు. ఈ క్రమంలో అనిల్ తప్పించుకున్నాడు. కానీ నవీన్‌ను మాత్రం వేడకొడవళ్లతో వెంబడించి దారుణంగా నరికి చంపారు. విషయం తెలుసుకున్న పోలీసులు డాగ్‌స్క్వాడ్ బృందాలను రప్పించి క్లూస్‌టీం ద్వారా ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనాస్థలాన్ని డీఎస్పీ వెంకటగిరి పరిశీలించారు. మృతుని స్నేహితుడు ఈట అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ గాంధీనాయక్, ఎస్ఐ శోభన్‌బాబు కేసు నమోదు చేశారు.

క్రమబద్ధీకరణ ఉత్తర్వులివ్వండి

• కాంట్రాక్టు అధ్యాపకుల మౌన ఆవేదన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ ఉత్తర్వులివ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాలేజీల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం (టీఎస్‌జీసీసీఎల్‌ఏ-475) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చిత్రపటంతో ఇంటర్ మూల్యాంకన కేంద్రాల వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో మౌన ఆవేదన మూడోరోజు విజయవంతంగా కొనసాగింది.రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని వేడుకుంటూ పలుచోట్ల ప్లకార్డులు ప్రదర్శించారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎంఏఎం ఇంటర్ మూల్యాంకనం కేంద్రం వద్ద కాంట్రాక్టు అధ్యాపకులు క్రమబద్ధీకరణ త్వరగా జరగాలని కోరుతూ ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రెటరీ విశ్వేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్యదర్శి శైలజ, నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాచిగూడ ఇంటర్ మూల్యాంక కేంద్ర వద్ద కాంట్రాక్టు అధ్యాపకులు క్యాంప్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోవర్ధన్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఇంటర్ విద్య మూల్యాంకన కేంద్రం వద్ద క్యాంపు అధికారులకు కాంట్రాక్ట్ అధ్యాపకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, కరణి శ్రీనివాస్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. హన్మకొండ ఇంటర్ విద్య మూల్యాంకన కేంద్రం వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా 475 నాయకులు తమ ఆవేదనను వినతిపత్రం రూపంలో క్యాంపు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్‌ను నెరవేర్చాలని కోరారు. కరీంనగర్ ఇంటర్ విద్యా మూల్యాంక కేంద్రం వద్ద తమ మౌన ఆవేదన క్యాంప్ ఆఫీసర్ రాజ్యలక్ష్మికి ఆ జిల్లా నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఖమ్మం ఇంటర్ మూల్యాంకన కేంద్రం వద్ద కాంట్రాక్టు అధ్యాపక సంఘ నాయకులు కొండ వినోద్ బాబు, మురళీకృష్ణ, కృష్ణార్జున్, శ్రీకాంత్, మల్లయ్య, సత్యనారాయణ, మధు తదితరులు మౌన ఆవేదనను వినతిపత్ర రూపంలో క్యాంపు అధికారి రవిబాబుకు అందజేశారు.

మేకిన్ ఇండియా బొక్కబోర్లా

పీఎల్ఐది కూడా అదే దారి
దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం

• ఆర్బీఐ, అంతర్జాతీయ వాణిజ్య గణాంకాల వెల్లడి
• మోడీ ప్రభుత్వం వద్ద పరిష్కారం లేదు : నిపుణులు, విశ్లేషకులు

గతేడాదికి సంబంధించి భారత్ దిగుమతి-ఎగుమతి డేటాపై రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన సమాచారం ఆందోళనను కలిగిస్తున్నది. ఇది భారత్‌లో పారిశ్రామిక ఉత్పత్తి వైఫల్యం, ఉపాధి సంక్షోభం పెరుగుతున్న తీరును వివరిస్తున్నది. ప్రబలమైన నిరుద్యోగం భారత ఆర్థిక వ్యవస్థ యొక్క అత్యంత ముఖ్యమైన సమస్యలలో ఒకటి. 2014 సాధారణ ఎన్నికలలో 2 కోట్ల వార్షిక ఉద్యోగాల వాగ్దానం నరేంద్ర మోడీ 'అచ్ఛే దిన్'లో ప్రధాన భాగం. కానీ మోడీ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగం తాండవిస్తున్నది. కేంద్రం ప్రవేశపెట్టిన మేకిన్ ఇండియా వంటి పథకాలు విఫలమవుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి.

న్యూఢిల్లీ : కేంద్రం ప్రవేశపెట్టిన పథకాల్లో గొప్పగా ప్రచారం చేసుకుంటున్న పథకం మేకిన్ ఇండియా. భారతదేశంలో తయారీని ప్రోత్సహించడానికి మోడీ ప్రభుత్వం మేకిన్ ఇండియా, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ), ఎగుమతి రాయితీలు, కొత్త కార్మిక చట్టాలు మొదలైన అనేక పథకాలను ప్రకటించింది. ప్రపంచంలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో భారత్‌లో ఎక్కువ ఉత్పత్తి చేసి ప్రపంచానికి ఎగుమతి చేయాలని భావిస్తున్నది. అయితే, అంతర్జాతీయ గణాంకాలు, ఆర్బీఐ సమాచారాన్ని బట్టి చూస్తే మేకిన్ ఇండియా, పీఎల్ఐలు ఆశించిన స్థాయిలో ఫలితాన్ని చూపెట్టలేక వైఫల్యం చెందాయి. మోడీ సర్కారు పేలవ పనితీరుతో మేకిన్ ఇండియా ఫెయిలైందనీ, దాని మీద ఆధారపడిన పరిశ్రమలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాయని మార్కెట్ నిపుణులు, విశ్లేషకులు తెలిపారు.

అక్టోబర్-డిసెంబర్ 2022కి సంబంధించిన ట్రేడ్ డేటాలో రిజర్వ్ బ్యాంక్, మీడియా నివేదికలు ప్రధానంగా దృష్టి సారించిన కరెంట్ ఖాతా లోటు (గత ఏడాది ఇదే త్రైమాసికంలో దాదాపు రూ. 2.45 లక్షల కోట్లనుంచి చివరి త్రైమాసికంలో రూ. 1.48 లక్షల కోట్లకు) తగ్గింది. వస్తువుల దిగుమతి-ఎగుమతి లోటు (దాదాపు 6.40 లక్షల కోట్ల నుంచి దాదాపు రూ. 5.49 లక్షల కోట్లకు) పడిపోయింది. కానీ ప్రభుత్వ ఆర్థిక విధానం దృష్ట్యా ఈ త్రైమాసికంలో భారతదేశం నుంచి వస్తువుల ఎగుమతులు కేవలం రూ. 8.59 లక్షల కోట్లుగా ఉన్నది. గతేడాది ఇది రూ.8.83 లక్షల కోట్లుగా ఉండటం గమనించాల్సిన అంశం. రష్యా నుంచి చౌకైన ముడి చమురును శుద్ధి చేయడం ద్వారా రిలయన్స్ పెట్రోలియం ఉత్పత్తులను తిరిగి ఎగుమతి చేయడాన్ని మినహాయించి, వస్తువుల ఎగుమతి గత సంవత్సరం రూ. 7.44 లక్షల కోట్లతో పోలిస్తే రూ. 6.78 లక్షల కోట్లకు పడిపోయింది.

అయినప్పటికీ సేవల ఎగుమతుల పెరుగుదల కారణంగా చెల్లింపుల బ్యాలెన్స్ కరెంట్ ఖాతాలో లోటు తగ్గింది. సేవల ఎగుమతులు మునుపటి సంవత్సరంతో పోలిస్తే త్రైమాసికంలో రూ. 1.30 లక్షల కోట్లు పెరిగి రూ. 6.79 లక్షల కోట్లకు చేరాయి. అలాగే తొమ్మిది నెలల్లో రూ. 5.31 లక్షల కోట్లు పెరిగి రూ. 19.60 లక్షల కోట్లకు చేరాయి. వీటిలో 45 శాతం ఐటీ సేవలు ఉన్నాయి. మిగిలిన వాటిలో కన్సల్టెన్సీ, అకౌంటింగ్, లీగల్, హెల్త్, టూరిజం మొదలైన సేవలు ఉన్నాయి.

ఏ దేశంలోనైనా పెద్ద ఎత్తున ఉపాధి కల్పన, సాంకేతిక అభివృద్ధి కారణంగా వ్యవసాయం, అసంఘటిత రంగాలలో మిగులుగా మారిన నిరుద్యోగ శ్రామికశక్తికి మెరుగైన ఉపాధిని అందించడానికి తయారీ రంగం సర్వతోముఖంగా విస్తరించడమే ఏకైక మార్గం. పారిశ్రామిక ఉత్పత్తి, ఉపాధిలో వేగవంతమైన వద్ధి కూడా వేతన రేటు పెరుగుదలకు



మరియు కార్మికుల జీవన ప్రమాణాల పెరుగుదలకు దారితీస్తుంది. అయితే మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్నది. ప్రభుత్వ గణాంకాలు, జాతీయ, అంతర్జాతీయ నివేదికలూ ఇదే విషయాన్ని వెల్లడించాయి కూడా. అయితే, మోడీ ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువత సమస్యను పరిష్కరించడంలో మాత్రం విఫలమైందని నిపుణులు అంటున్నారు.

గత సంవత్సరాల్లో ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్స్ (పీఎల్ఐ) పేరుతో వివిధ దేశీయ, విదేశీ కార్పొరేట్‌లకు ప్రభుత్వం మూడు లక్షల కోట్ల రూపాయలకు పైగా మూలధనాన్ని నింపింది. గ్లోబల్ కాంపిటీషన్‌తో సమానంగా దేశీయ తయారీని తీసుకురావడం, భారత్‌లో ఉత్పత్తి చేసే కొన్ని ప్రపంచ ఛాంపియన్ కంపెనీలను సృష్టించడం దీని ఉద్దేశ్యం. కానీ కేంద్ర అస్తవ్యస్త విధానాల కారణంగా పీఎల్ఐ విజయవంతం కాలేకపోయిందని మార్కెట్ నిపుణులు తెలిపారు.

మేకిన్ ఇండియా, పీఎల్ఐ మొదలైన వాటి ద్వారా ప్రపంచవ్యాప్త ఎగుమతులకు భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మార్చే ఈ విధానం ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ విజయవంతం కావడం లేదు. నిజానికి, భారతీయ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ), ఎగుమతి ఆదాయాలలో తయారీ రంగం యొక్క వాటా క్రమంగా క్షీణిస్తున్నదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


భారత్‌లోని ఇలాంటి పరిస్థితులు తీవ్ర ఆర్థిక, పారిశ్రామిక సంక్షోభానికి దారి తీయొచ్చని చెప్పారు. మేకిన్ ఇండియాపై మోడీ ప్రభుత్వం ఎన్ని వాదనలు చేసినప్పటికీ ఈ విధానాల ద్వారా భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మరియు ఎగుమతి కేంద్రంగా మార్చడానికి చేస్తున్న ప్రయత్నాలలో విజయం సాధించేలా కనిపించడం లేదు. భారత అంతర్జాతీయ వాణిజ్య గణాంకాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ సర్కారు వద్ద ఉపాధి కల్పనకు సమర్థవంతమైన పరిష్కారం లేదనీ, భవిష్యత్తులో నిరుద్యోగం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గుజరాత్ సీఎంగా మోడీ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారా?

• మోడీకి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేకే ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గురాజత్ సీఎంగా ఉన్న సమయంలో ప్రధాన మంత్రి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారా? అని రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె కేశవరావు ప్రధాని మోడీని ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎంపీలు కేఆర్ సురేష్‌రెడ్డి, వెంకటేష్ నేతకానితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధికారిక కార్యక్రమంలో బీఆర్ఎస్‌పైనా, తమ పార్టీ నేతలపైనా అవహేళనగా మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. తెలంగాణలో అభివృద్ధి జరగడం లేదనడం సరికాదన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందనే అహంభావంతో బీజేపీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ప్రధాని మోడీ అధికారిక కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొనలేదంటున్న బీజేపీ నేతలు గతాన్ని కూడా గుర్తు చేసుకోవాలని సూచించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మోడీ సీఎంగా ఉన్న సమయంలో ఆయన కార్యక్రమాలకు వెళ్లలేదని గుర్తు చేశారు. రైల్వే



ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొటోకాల్ ప్రకారం బీఆర్ఎస్ ఎంపీల పేర్లు ఎక్కడా పేర్కొనలేదని చెప్పారు. అందుకే ఆ కార్యక్రమానికి తమ పార్టీ ఎంపీలు వెళ్లలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్థలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. కేంద్రం ఒక్క వైద్య కళాశాల ఇవ్వనప్పటికీ ప్రతి జిల్లాలో ఒక వైద్య కళాశాల ఇచ్చే దిశగా తమ ప్రభుత్వం కృషి చేసున్నదని చెప్పారు. ఇప్పటికే 18 మెడికల్ కళాశాలలు మంజూరు చేశామని గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను మాత్రమే కేటాయించారే తప్ప ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో జరిగినంత అభివృద్ధి దేశంలో ఎక్కడా జరగలేదని గుర్తు చేశారు. ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను కేంద్రం నెరవేర్చలేదని మండిపడ్డారు.

మాస్టర్ హెల్త్ చెకప్‌తో సత్ఫలితాలు

- మహిళా జర్నలిస్టుల ఆరోగ్య శిబిరం విజయవంతం
- 571 మందికి ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ - హైదరాబాద్

హైదరాబాద్‌లో సమాచార శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా జర్నలిస్టుల ఆరోగ్య శిబిరంలో మొత్తం 571 మంది జర్నలిస్టులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గత మార్చి 29 వ తేదీ నుండి ప్రారంభం అయిన ఆరోగ్య శిబిరం 10 రోజుల పాటు అంటే ఆదివారం వరకు విజయవంతం కొనసాగింది. ఆరోగ్య శిబిరం వైద్య ఆరోగ్య , సమాచార పౌర సంబంధాల శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. మహిళా జర్నలిస్టులకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఆరోగ్య శిబిరాలు ప్రారంభించింది. రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కె.టి.రామారావు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు మహిళా జర్నలిస్టులకు ఈ మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్‌కుమార్ ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరాలు అన్ని జిల్లాల్లో కూడా ప్రారంభించారు.. మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన 205 అక్రిడిటేటెడ్ మహిళా జర్నలిస్టులు , వివిధ పత్రికా, న్యూస్ ఛానెళ్లలో పనిచేస్తూ ఆర్గనైజేషన్ గుర్తింపు కార్డులు ఉన్న మరో 306 మంది మహిళా జర్నలిస్టులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. మాస్టర్ హెల్త్ చెకప్‌లో సీబీపీ, బ్లడ్ షుగర్, డయాబెటిక్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, కాల్షియం, మూత్ర పరీక్షలు, విటమిన్ డీ12, బి3 మొదలైనవి, ఉన్నాయి. ఈసీజీ, ఎక్స్-రే, అల్ట్రాసోనోగ్రఫీ, మామోగ్రామ్, పాప్ స్మెర్ వంటి రోగనిర్ధారణ పరీక్షలు జరిగాయి, స్క్రీనింగ్ పరీక్షలు, మెడికల్ ఆఫీసర్ ఎగ్జామినేషన్, ఐ స్క్రీనింగ్, డెంటల్ పరీక్షలు, గైనకాలజీ పరీక్షలు చేశారు. పరీక్షల నివేదికలను అదే రోజున అందచేశారు. జర్నలిస్టుల కుటుంబాలకు ఈ శిబిరం ఎంతో తోడ్పాటు ఇచ్చిందని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న మహిళా జర్నలిస్టులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపిన సమాచార శాఖ కమిషనర్ , ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్‌కు కతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య శిబిరం నిర్వహణలో తోడ్పాటు ఇచ్చిన సమాచార శాఖ అధికారులకు, అరోగ్యశాఖ అధికారులకు మహిళా జర్నలిస్టులు కతజ్ఞతలు తెలిపారు.

27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

- వేడుకలు ఘనంగా నిర్వహించండి
- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- అక్టోబరు 10న వరంగల్‌లో భారీ బహిరంగ సభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఆ రోజు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ సూచించారు. అన్ని జిల్లాలతోపాటు పార్టీ విస్తరించిన ఇతర రాష్ట్రాల్లోనూ ఆవిర్భావ దినోత్సవాలను విస్తృతంగా నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తి చేయాలంటూ సంబంధిత బాధ్యులను ఆయన ఆదేశించారు. ఈ మేరకు కేటీఆర్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 27న పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరగనున్న బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశంలో పలు రాజకీయ తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. వాటిపై చర్చించి ఆమోదించనున్నారు. ఈ క్రమంలో ఈనెల 25న నియోజకవర్గ స్థాయిలో పార్టీ ప్రతినిధుల సమావేశాలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత అక్టోబరు 10న వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. మరోవైపు తమ పార్టీ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలకు కిందిస్థాయి శ్రేణుల నుంచి మంచి స్పందన వస్తున్నదని ఆయన తెలిపారు. ఇదే ఉత్సాహంతో 25న నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధుల సభలను నిర్వహించుకోవాలని...అధిష్టానం నియమించిన ఇంఛార్జ్‌లు, స్థానిక ఎమ్మెల్యేల అధ్యక్షతన వాటిని కొనసాగించాలని కోరారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఈ సమావేశాల నిర్వహణను సమన్వయం చేస్తారని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డుల్లో ఆ రోజు ఉదయమే పండగ వాతావరణంలో పార్టీ జెండాలను ఎగరవేయాలని ఆయన సూచించారు. గ్రామాలు, వార్డుల్లో జెండా పండుగ కార్యక్రమం ముగించుకుని ఉదయం 10 గంటల కల్లా నియోజకవర్గ కేంద్రాల్లోని సమావేశ స్థలికి చేరుకోవాలని కార్యకర్తలు, నాయకులను కోరారు. సమావేశాలకు హాజరయ్యే పార్టీ ప్రతినిధులకు అవసరమైన భోజనాలు, ఇతర వసతులు ఏర్పాటు చేయాలని, వేసవి నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లకు కేటీఆర్ సూచించారు.

పలువురు ఇన్‌చార్జీల నియామకం...

మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలను పార్టీ అధినేత కేసీఆర్ నియమించారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఇంఛార్జ్‌గా మర్రి రాజశేఖర్ రెడ్డి, గోషామహల్ నియోజకవర్గం ఇంఛార్జ్‌గా నంద కిషోర్ వ్యాస్ బిలాల్, భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఎంపీ మాలోతు కవితను నియమిస్తూ ఆయన ఆదేశాలు జారీ చేశారు.

ముస్లిం పాలకుల తెలుగు శాసనాలు మత సామరస్యానికి ప్రతీకలు

- పుస్తకావిష్కరణలో మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముస్లిం పాలన ప్రారంభ కాలం నుంచి అసఫ్ జాహీ రాజుల చివరి వరకు తెలంగాణలో మత సామరస్యం వెల్లివిరిసిందని రాష్ట్ర మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ముద్రించిన, ప్రముఖ చరిత్ర పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి రచించిన "తెలంగాణ ముస్లిం పాలకులు - తెలుగు శాసనాలు" పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి అవిష్కరించారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ పుస్తకాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆది నుంచి హిందూ ముస్లిం కలిసి బతుకుతున్నామని తెలిపారు. ఆ క్రమంలో తెలంగాణలో గంగా జమున సంస్కృతి నెలకొందని గుర్తుచేశారు. ముస్లిం పాలకులు తెలుగులో చక్కటి శాసనాలను వెలువరించారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్, పుస్తక రచయిత శివనాగిరెడ్డి, హెరిటేజ్ శాఖ ఉన్నతాధికారులు నారాయణ, రాములు నాయక్, నాగరాజు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ సహదేవ్ పాల్గొన్నారు.

కార్మికవర్గ ఐక్యతతోనే పాలకుల విధానాలను తిప్పి కొట్టగలం

శాండ్విక్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆర్.సుధాభాస్కర్



- కార్మిక సంక్షేమం కోసం అనునిత్యం కృషి
- యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- శాండ్విక్ పరిశ్రమలో ఘనంగా యూనియన్ 39వ వ్యవస్థాపక దినోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికవర్గ ఐక్యతతోనే పాలకుల విధానాలను తిప్పి కొట్టగలమని శాండ్విక్ యూనియన్ మాజీ అధ్యక్షులు, నవతెలంగాణ పత్రిక సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో ఆదివారం జరిగిన కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ 39వ వ్యవస్థాపక దినోత్సవంలో యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములుతో కలిసి సుధా భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో సుధా భాస్కర్ మాట్లాడుతూ.. 1985 ఏప్రిల్ 9న సీఐటీయూకి అనుబంధంగా స్థాపించిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ (అప్పటి విడియా ఎంప్లాయిస్ యూనియన్) కార్మికులను ఐక్యంగా ఉంచడానికి సిద్ధాంత ప్రాముఖ్యత ప్రధాన కారణమన్నారు. అమెరికా నాటో విస్తరణ స్వార్థం మూలకంగా రష్యా ఉక్రెయిన్ యుద్ధం వచ్చిందని, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత అతలాకుతలం చేసిందన్నారు. భారతదేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పెట్టుబడిదారులు కార్మికవర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి ఉపయోగ పడుతున్నదని ఆరోపించారు. కార్మికవర్గ ఐక్యత ద్వారా వీటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

చుక్క రాములు మాట్లాడుతూ.. ఎన్ని యాజమాన్యాలు మారినా ఐక్యతను కాపాడుకుంటూ కార్మిక సంక్షేమానికి అనునిత్యం కృషిచేస్తూ 39 ఏండ్లుగా యూనియన్‌ను కాపాడుకుంటూ వచ్చామన్నారు. మన బేరసారాల శక్తి తగ్గిపోకుండా కాపాడుకోవడం మన తక్షణ కర్తవ్యమన్నారు. గరిష్టస్థాయిలో కార్మికుల సంఘటిత శక్తిని నిర్మించుకోవడానికి ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాజీ, ప్రస్తుత ఆఫీస్ బేరర్స్ కమిటీ సభ్యులను సత్కరించారు. అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.పాండురంగా రెడ్డి, ఎమ్.మనోహర్, ఎ.వీరారావు, హెచ్. వెంకట్రావు, వి. సదాశివరెడ్డి, ఎస్.త్రిలోచన్ కుమార్, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

సీపీఆర్ నేర్చుకుని..ప్రతి ప్రాణాన్ని కాపాడుదాం

ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

- రాష్ట్రంలో సడెన్ కార్డియాక్ అరెస్టుతో 4 వేల మంది మరణం



నవతెలంగాణ-సిద్దిపేట

సీపీఆర్ నేర్చుకుంటే 50శాతం మందిని బతికించొచ్చనీ, కార్డియాక్ అరెస్టుతో స్పృహ కోల్పోయిన వ్యక్తులను సీపీఆర్ విధానంతో తిరిగి స్పృహలోకి తీసుకురావొచ్చని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశ వ్యాప్తంగా 2 శాతం మందికి మాత్రమే సీపీఆర్‌పై అవగాహన ఉన్నదనీ, కాబట్టి అందరం సీపీఆర్ నేర్చుకుని ప్రతి ప్రాణాన్ని కాపాడదామని పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి హాజరై.. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మంత్రి సమక్షంలో స్వయంగా సీపీఆర్ చేసి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సడెన్ కార్డియాక్ అరెస్టుతో దేశంలో 15 లక్షల మంది, రాష్ట్రంలో 4 వేల మంది చనిపోతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా రెండు శాతం మందికి మాత్రమే సీపీఆర్‌పై అవగాహనా ఉందని, కాబట్టి అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సీపీఆర్ శిక్షణా కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హార్ట్‌ఎటాక్, సడెన్ కార్డియాక్ అరెస్ట్ వేర్వేరుగా ఉంటాయని, కార్డియాక్ అరెస్ట్ అనేది శ్వాస ఆడకపోవడం, పల్స్ లేకపోవడంగా ఉంటుందన్నారు. రూ.15 కోట్లతో ఏఈడీ మిషన్లు ఆస్పత్రుల్లో అందుబాటులోకి తెస్తామని, మున్సిపల్ చట్టాల్లో సవరణ చేసి, అపార్టుమెంట్‌లకు అనుమతులు ఇచ్చినప్పుడు ఏఈడీ మిషన్లు ఏర్పాటు చేయాలని చెబుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణలో ప్రతి బ్యాచ్‌లో 20 మంది చొప్పున 1826 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తి చేశామని, మొత్తం 36,500 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా తరహాలోనే పోలీస్ హెల్త్ ప్రొఫైల్ మిగతా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తామన్నారు. ఇటీవల సీపీఆర్ చేసి విలువైన ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందిని మంత్రి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, గిడ్డంగి కార్పొరేషన్ చైర్మెన్ సాయిచంద్, పోలీసు కమిషనర్ శ్వేత, డీఎంహెచ్‌ఓ డాక్టర్ కాశీనాథ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం..బాలిక మృతి




(ఫైల్)

పాము కాటేసిందని వైద్యానికి వెళ్తే..

- ఎలుక కరిచిందంటూ గంటైనా అందించని వైద్యం
- ప్రధాన రహదారిపై గ్రామస్తుల రాస్తారోకో

నవతెలంగాణ - వెంకటాపురం

పాము కాటేసిందంటూ ములుగు జిల్లా వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం తీసుకొస్తే.. ఎలుక కరిచిందంటూ వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అత్యవసరంగా అందించాల్సిన వైద్య సేవలు అందకపోవడం, బాలిక నోట్లో నుంచి నురగరావడం గమనించిన వైద్యులు ఏటూరునాగారం తరలించాలని ఉచిత సలహా అందించి చేతులు దులుపుకున్నారు. బాలికను ఏటూరునాగారం తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందింది. బాలిక మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బెస్తగూడెం గ్రామస్థులు వెంకటాపురం ప్రధాన రహదారిపై అంబేద్కర్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. మృతురాలి తల్లిదండ్రులు యాదగిరి, రజిత తెలిపిన వివరాల ప్రకారం... బెస్తగూడెం గ్రామానికి చెందిన తేజశ్రీ (6) ఆదివారం ఇంట్లో మంచంపై ఆడుకుంటుండగా.. బీరువా సమీపంలో ఉన్న పాము బాలిక కాలుపై కాటువేసింది. బాలిక వెంటనే తల్లిదండ్రులకు విషయాన్ని చెంపగా.. చికిత్స కోసం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. తమ కూతురిని పాముకాటేసిందంటూ ఆస్పత్రి సిబ్బందికి తెలపగా.. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది వైద్యాధికారికి సమాచారాన్ని అందించారు. తీరు బడిగా వచ్చిన వైద్యాధికారి పాము కాదు.. ఎలుక కరిచిందంటూ గంటకు పైగా వైద్యం అందించలేదంటూ బాలిక తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. గంట తర్వాత బాలిక నోట్లో నుంచి నురగరావడం గమనించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం తరలించాలని ఉచిత సలహా ఇచ్చారు. బాలికను ఏటూరునాగారం తరలిస్తుండగా బాలిక మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఆగ్రహించిన బాలిక తల్లిదండ్రులు, గ్రామస్తులు.. పేరూరు-వెంకటాపురం ప్రధాన రహదారిపై అంబేద్కర్ సెంటర్ వద్ద బాలిక మృతదేహంతో రాస్తారోకో నిర్వహించారు. 2 గంటలకు పైగా ప్రధాన రహదారిపై బైటాయించారు. దాంతో ఆందోళన స్థలానికి చేరుకున్న సీఐ శివప్రసాద్ బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు. వైద్యుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ ఫోన్‌లో వివరించారు. వైద్యులు సకాలంలో బాలికకు వైద్యం అందించి ఉంటే బాలిక బతికేదని, వైద్యుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బాలిక మృతి చెందిందని వైద్యాధికారిపై ఫిర్యాదు చేశారు. కాగా, వైద్యుల నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులు మీకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని సీఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ప్రభుత్వంతో పవర్ జేఏసీ చర్చలు విఫలం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ.. మంత్రి జగదీశ్‌రెడ్డితో ఆదివారం నిర్వహించిన చర్చలు విఫలమయ్యాయి. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చర్చల్లో ప్రభుత్వం వైపు నుంచి 7 శాతం మేర పీఆర్సీని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనను జేఏసీ తిరస్కరించింది. విద్యుత్ ఉద్యోగులకు 25 శాతం ఫిట్‌మెంట్‌ను ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో సోమవారం నుంచి కొనసాగే సన్నాహక సమావేశాలు యథావిధిగా కొనసాగుతాయని జేఏసీ నాయకులు సాయిబాబు, పి.రత్నాకరరావు, శ్రీధర్, బీసీ రెడ్డి, అనిల్ కుమార్, వజీర్ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, విద్యుత్ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. డిమాండ్లపై ప్రభుత్వంతో చర్చించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఆదివారం నిర్వహించిన చర్చల్లో ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎమ్‌డీ ప్రభాకరరావు, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ రఘుమారెడ్డి, ఎన్‌పీడీసీఎల్ సీఎమ్‌డీ గోపాలరావు, ట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాసరావు, జేఏసీ నాయకులు గోవర్ధన్, వెంకన్న గౌడ్, సుధాకరరెడ్డి, రాంజీ, సత్యనారాయణరావు, ఈశ్వరగౌడ్, ప్రభాకర్, నాగరాజు, వేణు, సదానందం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో..ముగ్గురు మృతి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి నుంచి మేడ్చల్ వైపు వేగంగా వెళ్తున్న కారు ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. మరో ఘటనలో ఎంఆర్‌సీఈటీ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్న సుస్వాంత్ నాయక్ (23) అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో దూలపల్లి నుంచి బహదూర్ పల్లికి బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో అతని వాహనం ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమం ..

- ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతోంది : ఆప్ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదనీ, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆమ్ ఆద్మి పార్టీ ఆధ్వర్యంలో 'మోడీ హటావో-దేశ్‌కి బచావో' నినాదంతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దిడ్డి సుధాకర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ 2014లో మోడీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేశారని గుర్తుచేశారు. నల్ల ధనాన్ని బయటకు తెస్తాం.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామనే వాగ్దానాలెన్నో చేసి ఇప్పుడు చేతులెత్తేశారని విమర్శించారు. ఇలాంటి అంశాల నుంచి ప్రజల ఆలోచనల్ని పక్కదారి పట్టించేందుకు బీజేపీ భావోద్వేగాలను రెచ్చగొట్టి పబ్బం గుడుపుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతికి వ్యతిరేకమంటూ గప్పాలు కొట్టే మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ అదాని గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఎందుకు చెప్పటం లేదని నిలదీశారు. రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలను పార్టీ ప్రయోజనాలకు వాడుకోవద్దని హితవు పలికారు. సుధాకర్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు సమస్యలన్నీ పక్కనపెట్టి, దైవభక్తి, దేశభక్తి పేరుతో దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎస్ఎల్ పద్మ మాట్లాడుతూ దేశంలో కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావుల తదితరులను పక్కదారి పట్టించడంలో మోడీ అగ్రభాగాన ఉన్నారని తెలిపారు.భారత రాజ్యాంగాన్ని మార్చేసి దాని స్థానంలో మనుస్మృతిని ప్రవేశ పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎంఆర్‌జీ వినోద్ రెడ్డి, ఆప్ కోర్ కమిటీ సభ్యులు భూక్యా శోభన్‌బాబు, బుర్ర రాములు గౌడ్, మాజీద్, అబ్దుల్ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీకి గురవుతున్న ఆరోగ్య మిత్రలు

- అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి : కె. భూపాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ఆరోగ్య మిత్రలు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. భూపాల్ ప్రభుత్వాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని జరిగిన ఆరోగ్య మిత్రల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 15 ఏండ్లుగా ఆరోగ్య మిత్రలకు అన్యాయం జరుగుతున్నదని విమర్శించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. కనీసం వేతనం ఇవ్వకుండా వారితోమ వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వారు తమ సమస్యల కోసం పోరాడాలనీ, అప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. ఆరోగ్య మిత్రాలను స్కిల్డ్ ఎంప్లాయిస్‌గా గుర్తించి, అర్హతకు తగ్గట్టుగా వెంటనే క్యాడర్ మార్పు చేయాలని కోరారు. కనీస వేతనం రూ. 28 వేలు ఇవ్వడంతోపాటు, టీఏ,డీఏటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించి, షఫ్టింగ్ విధానాన్ని రద్దు చేయాలని ఆరోగ్య మిత్రల ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య డిమాండ్ చేశారు.

పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దు చేయాల్సిందే

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- మరో ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదు
- పీఆర్సీని తక్షణమే నియమించాలి
- పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను మంజూరు చేయాలి : టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయాల్సిందేనని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులు, ఉపాధ్యాయులను మరోసారి వంచించే ప్రయత్నంలో భాగంగానే కంటితుడుపు చర్యగా కేంద్రం కమిటీ వేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించింది. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరింది. మరో ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ)ని తక్షణమే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను మంజూరు చేయాలని డిమాండ్ చేసింది. ఆదివారం హైదరాబాద్‌లో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో పాఠశాలల్లో విద్యార్థుల నమోదును ఆరేండ్లు నిండిన తర్వాతే చేర్చుకోవాలంటూ పేర్కొనడం సరైంది కాదన్నారు. ఇది విద్యార్థులను ప్రయివేటు బడులవైపు మళ్లించడం తప్ప మరొకటి కాదని చెప్పారు. ప్రీప్రైమరీ తరగతులను అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తామని, ఆరేండ్లు నిండిన వారిని ఒకటో తరగతిలో చేర్చుకోవాలని చెప్పడం ద్వారా కేజీ తరగతుల పేరుతో నిర్వహిస్తున్న కార్పొరేట్ పాఠశాలలకు చట్టబద్ధత వచ్చినట్లవుతుందని విమర్శించారు. నూతన విద్యావిధానాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. అధ్యక్షత వహించిన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య మాట్లాడుతూ కేంద్రం ఎన్‌సీఈఆర్టీ పుస్తకాల్లో చరిత్రకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగిస్తూ వారి ఎజెండాలో భాగంగా ఉన్న మతపరమైన అంశాలను చొప్పించడం దేశ మౌలిక సూత్రాలకు భంగం కలిగే అవకాశముందన్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణ ఆసన్నమైందని చెప్పారు. వెంటనే పీఆర్సీ కమిటీని నియమించాలని కోరారు. ఈ ఏడాది, జులై నుంచే కొత్త పీఆర్సీ అమలు కావాల్సి ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులు గత పీఆర్సీలాగా నష్టపోతామంటూ ఆందోళన చెందుతున్నారని అన్నారు. పీఆర్సీని ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, పదోన్నతులు, బదిలీలకు సంబంధించి కోర్టులో ఉన్న స్టేను ఖాళీ చేయించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని, వాటిని వేసవి సెలవుల్లోనే చేపట్టాలని, అన్ని గురుకుల సొసైటీలను ఒకే డైరెక్టరేట్ పరిధిలోకి తెచ్చి ఒకే టైంటేబుల్ వర్తింపచేయాలని, పారిటీ స్కేల్‌ను అమలు చేయాలని, వాటిలోని ఉపాధ్యాయులకు 70:30 దామాషాలో పదోన్నతులు, బదిలీలు జీవోనెంబర్ 317ను అమలు చేయాలని, మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టేలా, కోర్టు ఆటంకాలను తొలగించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీ సిబ్బందికి ఈహెచ్‌ఎస్ పథకాన్ని అమలు చేయాలని, కేజీబీవీ టీచర్లకు బేసిక్ పేను వేతనంగా చెల్లించాలంటూ తీర్మానాన్ని ఆమోదించారు.

దు:ఖపు తెర?

ఈ నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర
మానవ మనుగడకు
నిత్య బహు చెర
మనిషికి మనసుకి
మిళితమై నడిచె
నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర

***

ఈ నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర
జీవానికి నిర్జీవానికి
బహుబంధమైన
నిరాధార నిరంతర చెర
నీడలా వెంటాడే
నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర

***

ఈ నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర
కన్నీళళను పునీతం చేసే
పురిటి నెప్పుల పొర
సహచర చరమగీతం
ఈ చర పొర తెర



నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర

***

ఈ నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర
శాంతికి సమరానికి
ఆశకి అంగలారిన ఘోషకి
సన్నని ద్రవ గీతం
నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర

***

ఈ నెత్తుటి పొర
ఈ దు:ఖపు తెర
నిబ్బరాల్ని
నిండైన పంజరాల్ని
శక్తుల్ని, యుక్తుల్ని
కత్తుల్ని, పొత్తుల్ని
కొలుచుకొని
తలచుకొని
వలచుకొని
మలచుకొని
కలుసుకొని
కొని పోవు కలికాలపు చెర
ఈ దు:ఖపు తెర
ఈ మృత్యువు పొర

- డా॥ బద్దిపూడి జయరావు,
9949065296

నవతెలంగాణ దర్వాజ 4

సోమవారం 10-4-2023 ‖ హైదరాబాద్

సాహితీ వార్తలు

డా. వాసా ప్రభావతి స్మారక కవితల పోటీ

పాలపిట్ట-వాసా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సాహితీవేత్త డా. వాసా ప్రభావతి సంస్మరణార్థం దేశభక్తి - పురోగతి - జాతీయత ప్రధానాంశాలుగా కవితల పోటీ నిర్వహించాలని సంకల్పించాయి. ఈ కవితల పోటీకి అమృతోత్సవాల సందర్భమే ప్రధాన వస్తువుగా ఉండాలి. మొదటి, రెండు, మూడవ బహుమతులుగా రూ. 3000/-, రూ. 2000/-, రూ. 1000/-లతో పాటు ఎనిమిది కవితలకు ఒక్కింటికి రూ. 500/- చొప్పున ప్రత్యేక బహుమతులు అందివ్వనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఏప్రిల్ 30 లోగా ఎడిటర్, పాలపిట్ట, ఫ్లాట్ నెం:2, బ్లాక్-6, ఎం.ఐ.జి-2, ఏపిహెచ్‌బి, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500044 చిరునామాకు పంపంచ్చు. లేదా palapittamag@gmail.com మెయిల్‌కు పంపవచ్చు. వివరాలకు 9490099327 నంబరు నందు సంప్రదించవచ్చు.

డాక్టర్ వి.చంద్రశేఖరరావు సాహిత్య పురస్కారం-2023

డాక్టర్ వి.చంద్రశేఖర రావు సాహిత్య పురస్కారాన్ని యువ కథకుడు వి.మల్లికార్జున్‌కు అందివ్వనున్నారు. ఈ నెల 16న ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్‌లో వాసిరెడ్డి నవీన్ అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కె.శివారెడ్డి, వి.ప్రసూన, కాత్రగడ్డ దయానంద్, ఎ.కె.ప్రభాకర్, అపర్ణ తోట పాల్గొననున్నారు.

ఈ.రాఘవేంద్రకు కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కారం

నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కందికొండ రామస్వామి స్మారక జాతీయ స్థాయి పురస్కారానికి అనంతపూర్ జిల్లాకు చెందిన కవి ఈ.రాఘవేంద్ర రచించిన "కల్లంచుల బువ్వ" దీర్ఘ కవిత ఎంపికయినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ నెల 16న ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే సభలో పురస్కారాన్ని అందివ్వనున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. వివరాలకు 9492765358 నంబరు నందు సంప్రదించవచ్చు.

వృత్తి కథల జాతశ్రీ 'కథా స్రవంతి'

- కపిల రాం కుమార్, 9849505033

గ్రామీణ ప్రజల సంస్కృతిని ఆచార వ్యవహారాలను కళ్ళకు కట్టినట్టుండే కథల సృజనకారుడు జాతశ్రీ (జంగం చార్లెస్) తెలంగాణ నివాసియైనా తన కథల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో కవిగా, రచయితగా, నవలాకారుడుగా సుపరిచితుడు. బడుగు బలహీన వర్గాల జీవితాలను దగ్గరగా పరిశీలించి, పరామర్శించి, పరిశోధించి వారితో మమేకమై వాస్తవ గాథలందించడంలో కృతకృత్యుడైనాడు. ప్రజా కథకుడుగా ముందువరస ఆయనదనటంలో సందేహం లేదు. సహస్ర వృత్తుల సమస్త చిహ్నాల వ్యధలను మనకు అందించ్నా కవి. ఆయా ప్రాంత ప్రజల భాషను ప్రతిబింబ చేయయడంలో ఆయనకు ఆయనే సాటి. అసలు సిసలు గ్రామీణ భాషనే ఉపయోగించాడు.

1943 ఆగస్టు నాలుగున నల్గొండ జిల్లా మట్టపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో పుట్టాడు. ఉపాధ్యాయుడుగా ఖమ్మం జిల్లా ఇల్లెందులో చేరి, కొత్తగూడెంలో స్థిరపడినాడు. కవిత్వం, కథ, నవల ప్రక్రియలలో సాహిత్య కృషి సలిపాడు. స్త్రీ - కవితా సంపుటి, ఆర్తారావమ్, కుట్ర, ప్రభంజనం, చలివేంద్రం కథల సంపుటులు. ఇవేకాక సింగరేణి కార్మికుల వ్యధాభరిత జీవిత చిత్రణగా సింగరేణి మండుతోంది అనే నవల ప్రఖ్యాతమైంది. వెదురుపొదలు నినదిణ్చాయి, బలిపశువు తన నవలలే.

వామపక్షవాది, మానవతావాది, ఖమ్మం జిల్లా అభ్యుదయ రచయితల సంఘంలో డా. దిలావర్‌తో కలసి విశేష కృషి జరిపాడు. మహాసభలను నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. ఖమ్మం జిల్లా సాహితీ స్రవంతి తోను, దర్మిలా తెలంగాణా సాహితీతోనూ తన వంతు సహకారం చివరి రోజుల వరకు కొనసాగించారు. ఎన్నో అవార్డులు, సత్కారాలు ఆయన చెంతకు చేరాయ్. 2018 నవంబరు 4 న కన్నుమూశాడు. వారి కథలలో పది కథలను ఎంపిక చేసి కథాస్రవంతి పేర గుంటూర్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం వారు 2023 ఫిబ్రవరిలో ప్రచురించారు. ఆ కథలను సూత్రప్రాయంగా పరిచయం కావిస్తాను.

విధ్వసమ్ కథలో వూరూరా తిరిగి బతుకులు వెళ్ళదీసే దొమ్మరి వారి జీవన కడగండ్లు కంట తడిపెట్టేలా కరుణ రసం మనలను చకితులను చేస్తుంది. ఆ కథలో ఓ కుర్రాడు వయసు పది దాటి రెండేళ్ళయినా ఎనిమిదేళ్ళ కుర్రాడిలా, పిర్రలు పూరా బయటకు పడిన చినుగుల లాగులో వాడిని దూరాన్నుంచి చూస్తే బొగ్గు రంగేసిన దిష్టిబొమ్మలా దగ్గరనుండి చూస్తే దారిద్రానికి దిష్టి తీసిపారేసిన పంగల కర్రలా కబడతాడు. నే నడ్వా గా..గాడిదనెక్కుతా... అంటూ ఆరంభమౌతుంది. చివరిలో దొమ్మరి పాశం పరిస్థితి గమనించిన కొండాలు ఒక్కదుటన లేచాడు. వాని ముకం కండగడ్డలాగుంది. నిలబెట్టిన గడలని తన్నిపడేస్తూ. "తూ నీతల్లి దొమ్మలాటంట దొమ్మలాటలు. బత్కటానికి దొమ్మలాటలే ఆడాల్నా?..." అనే నిరాశావాదపు మాటలతో సామాన్లు సర్దుకుని మరో వూరు పయనమవడంతో ముగుస్తుంది. కడుపు నింపని వృత్తిపై విసుగు కనబడుతుంది.

చలివేంద్రం కథలో కుండలు తయారుచేసే కుమ్మరి జీవితంలోని ఆటుపోట్లు, రోజు గడవని దైన్య స్థితి, పైపెచ్చు పోలీసుల జులుం లాఠీ దెబ్బలు, బొక్క బోర్లా పడ్డ బతుకులు రోడ్డునేలా పడ్డాయో కళ్ళకు కట్టిస్తాడు జాతశ్రీ.

అంతర్ముఖం కథలో దినదిన గండం నూరేళ్ళాయుశుగా రోజూ చస్తూ బతికే గీత కార్మికుల లోట్టిలెలా ఒట్టిపోయిన తాడివనం గౌడుల బతుకు అటు రైతుగా కానీ, యిటూ వృత్తిలో సజావుగా కాలం గడపలేని త్రిశంకు స్వర్గపు కన్నీటి కథ మనకు సాక్షాత్కరిస్తుంది. వృత్తులు గ్లోబలీకి బలి అయ్యే తీరు కనబడుతుంది.

విధ్వంసం అనే కథ 2003 సాహిత్య ప్రస్థానంలో, అనివార్యం అనే కథ 2005 జూలై నవ్య పత్రికలో, వ్యక్తిగతం అనే కథ 2004 సాహిత్య ప్రస్థానంలో, కూట అనే కథ 2004 వట్టికోట ఆళ్వారుస్వామి పురస్కారమందుకుంది. వడ్రంగి జీవితగమనమే ఇందులో కనబడుతుంది. యాంత్రికత వ్యవసాయంలోకి చేరి, ముఖ్యమైన పనిముట్లు నాగలి, పళ్ళగొర్రు, ఎడ్లబండి మరుగున పడి, అల్లకల్లోలమైనదని తెలియజేసే కథే కుట్ర. అటు వృత్తిని ఇటి భృతిని దెబ్బతీసిన తీరు ఇందులో వివరించబడింది.

శిల్పం, రూపం, సారం అంటూ సిద్ధాంతాలు వెతకవద్దు. కానీ ఈ కథలలో పాత్రోచిత భాష, ఆయా వృత్తుల ఆచారాలు, కట్టుబాటులు, సుఖ దుఖాలు కావలసినంత దొరుకుతాయి. మరింత పరిశోధించ వలసిన కథలు జాతశ్రీ మనకు ఇచ్చి వెళ్ళాడు.



చిరునామా అనే కథ జూలై 2005 సాహిత్య ప్రస్థానంలో. ఒంటరి అనే కథ 2007 నవ్య వీక్లీలో చోటు చేసుకున్నాయి.

సబ్ ఠీక్ నహీ హై... అనే కథ పట్టణ ప్రాంత కాలనీలో నేపాల్ నుంచి పొట్టపోషణకూ కాపలాకాసే గూరా? జీవనాన్ని ఈతిబాధలను అద్దం పట్టేలా మనముందు వుంచడంలో జాతశ్రీ సఫలీకృతుడయ్యాడు

మరీ హృదయం ద్రవించేలా చేసిన కథ అనివార్యం. మానవ మలాన్ని చేతులతో గంపకు యెత్తి మరుగుదొడ్లను శుభ్రంచేసే పాకీ/ సఫాయిల జీవితం. వారి బిడ్డలు చదువుకోసం పడే ఆరాటం కొడుకు అక్షరాస్యుడైతే తండ్రి పొందే ఆనందం, కొలువు దొరకక పడే కష్టాలూ, ఇలాంటి కడజాతి వారిపై అప్పుడప్పుడు పోలీసులు చేసే లాఠీ క్రౌర్యం మన మసును కలచి వేస్తుంది.

చివరిగా వలస అనే కథ (కుట్ర అనే కథల సంపుటిలోది) 2020లో కొనసాగిన వలసల బతుకు కంటే ముందుగా 2007లో వచ్చిన వలస కూలీల బతుకులెలా ఛిద్రమైనాయో తెలుసుకోవచ్చు.

"కూలోళ్ళ వలసల గురించి అసెంబ్లీ హోరెత్తిపోతూనే వుంటుంది
కూలీలు దూరాభారాలు చూడకుండా వలసలు పోతూనే వుంటారు."

నాడూ అంతే... నేడు అంతే.... బతుకు కోసం, మెతుకు కోసం

శిల్పం, రూపం, సారం అంటూ సిద్ధాంతాలు వెతకవద్దు. కానీ ఈ కథలలో పాత్రోచిత భాష, ఆయా వృత్తుల ఆచారాలు, కట్టుబాటులు, సుఖ దుఖాలు కావలసినంత దొరుకుతాయి. మరింత పరిశోధించ వలసిన కథలు జాతశ్రీ మనకు ఇచ్చి వెళ్ళాడు.

ఆ కథలలో జనజీవన సరిగమలను, అప స్వరాలను, కొట్టవచ్చినట్టు మనకు ఎత్తి చూపుతాయి. వాటిని తీవ్రంగా గమనంలోకి తీసుకుని పరిశోధించవలసివుంది.

పున్నమి పోటు!

కోడలు దగ్గర అగ్గువకు కొని
వాడు!
అత్తకు ప్రియంగా కట్టబెట్టగలడు!

అక్కకు అనుమానం రాకుండా
చెల్లెలితో!
చెల్లెకు ఆనవాలు తెలువనీయకుండా
అక్కతో!
జమిలిగా జట్టు కట్టగలడు!

గాలానికి ఎర గుచ్చకుండానే
మీనాల మీసాలను
అవలీలగా పట్టేయగలడు!

వ్యాపార అనుభవాన్ని గడించి
చలువ గదుల్లో సేదతీరుతూ
వాణిజ్య సూత్రాల చాణక్య వినియోగంతో
అపార సంపదలను
ఆసాంతం కొల్లగొట్టగలడు!

వేలజనాల్ని వెర్రివారిగా తలుస్తూ
వేడుకగా! వ్యాపార సునామీల్ని
వేలంవెర్రిగా సృజించగలడు!
పేదలను ఉద్ధరించడానికే తను జన్మనెత్తానని
అమాయకజీవులను
అసాధ్యంగా బుట్టలోవేయగలడు!

వీడు!
సముద్రంలోకి దిగితే

తిమింగలమైనా వీని తీరుచూసి
తోక ముడువాల్సిందే!

అలవోకగా వలలు అల్లితే!
మత్స్య జాతి జాతంతా
మురిసిపోయి వచ్చీ
అమాంతం వలలో పడిపోవాల్సిందే!

అవి కట్టుదు నావలైనా
కుట్టుదు పడవలైనా

సముద్రుడు సైతం సాహో అనాల్సిందే!

తెప్పతోటి తెల్లవారే బతుకులు
మరపడవలతో పోటీపడతాయా?
నీటిమట్టాన్ని చూసి
లోతును చెప్పగలిగే వీని ప్రతిభతో
పోర్టు నిర్మాణ నిర్వహణల్లో నిబద్ధతను
పరిణామ పరిమాణాన్నీ పసిగట్టలేడా?

పెద్దోడి మీద పేట్రేగలేక

చిన్నోడి మీదా చిరుబురులాడకపోతే
బతుకు!
కుక్కలు చింపిన విస్తరి కాదా?

ఆగ్రహ జ్వాలలతో ఎగసిన అలలు
పున్నమిపోటై
పునాదుల్నే పెకలించగలేవా?

- కరిపె రాజ్‌కుమార్
8125144729

అవును... ఆమె ఆలోచనలోనే ఉంది...

- సిహెచ్. ఉషారాణి, 9441228142


కొన్ని తరాల నుంచీ,
కొన్ని యుగాల నుంచీ
ఆమె ఆలోచనలోనే ఉంది.
పుట్టకముందే మృత్యువు ఒడిలో పడుకోబెట్టినప్పుడు అమ్మగా ఆలోచిస్తూనే ఉంది. మొదటి అడుగు జీవితంలోకి ప్రవేశిస్తున్నాను అనుకున్నప్పుడు భార్యగా ఆచించింది. ఉద్యోగంలో ఎదుగుతూ గొప్ప భవిష్యత్తును కలగంటున్నప్పుడూ, భయంకరమైన మృత్యుకుహరంలోకి నెట్టేసే అఘాయిత్యాలకు బలి అవుతూ, పరిష్కారం లేని సమస్యలుగా మారిన చావులను గురించి ఆలోచిస్తూనే ఉంది. ఆమె దశలవారిగా జీవనపోరాటం చేస్తూనే ఉంది. ఏ వర్గానికి సంబంధించిన జీవితమైనా స్త్రీ అంటేనే పోరాటం.

వి. శాంతి ప్రబోధ "ఆలోచనలో... ఆమె" అనే కథల పుస్తకం. స్త్రీని ఒకే అద్దంలో అమ్మమ్మ, అమ్మ, అక్క, నేను, చెల్లి... ఇలా ప్రతి పాత్ర ఒక అద్దంలో చూసుకుంటే ఎలా ఉంటుందో, అలాంటి బతుకు చిత్రాన్ని చూపిన కథలు "ఆలోచనలో...ఆమె" .

ఆమె ఉనికి ఎక్కడి నుంచి ఎక్కడివరకూ విస్తరించింది? ఆమె లేకుండా ఒక్కఅడుగు కూడా వేయలేనితనం ఎలా ఉంటుందో చూపిన కథలు ఉన్నాయి. శీలం అంటే కేవలం శరీరానికి సంబంధించినదేనా, మనస్సుకు సంబంధించినదా? ఈ ప్రశ్నకు సమా ధానం "తొలగిన మేఘం" కథ. "తేలియాడే మేఘాల్లో తనూజ" ఈ కథలో తనూజ పాత్రలోకి ప్రతి అమ్మాయి మనసు ప్రవేశించక మానదు. అందరి అమ్మాయిలకూ ఉండే కోరికలు కొన్ని కోరికలుగానే ఉంటాయి. అవి చాలా చిన్నవి, లేదా పెద్దవిగా భావించే చిన్నవి. కాని ఒక అమ్మాయి ఒంటరిగా అడుగుకూడా వేయలేని తనాన్ని చిన్నప్పటి నుంచి అలవాటు చేసిన సమాజంలో ఉన్నాం మనం. షాపుకో ఎక్కడికో వెళ్లాలంటే తనకన్నా చిన్నవాడైన తమ్ముని తోడిచ్చి పంపించే భద్రత అనే అభద్రత భావాలను పెంచే సమాజంలో ఉన్నాం మరి. ఒక అమ్మాయి సినిమాకో, కాలేజికో ఏ పక్క ఊరికో కాదు, తనకు ఇష్టమయిన, కలల్లో మాత్రమే దగ్గరగా చూడ గలిగే హిమాలయాలకు ఒంటరిగా ప్రయాణం. ఈ ప్రయాణంలో మనకు కొద్దిసేపు రచయిత్రి కనుపిస్తుంది. అక్కడి నుంచీ మనమే ఆ తనూజలోకి ప్రవేశంచేసామేమో అనిపిస్తుంది. అనుభూతిని పొందడమే కాదు "మహిళ జ్ఞానం, తెలివితేటలు, ధైర్యసాహసాలు, ఆత్మవిశ్వాసం పువ్వునే అతుక్కున్న పరాగ ధూళిలా ఇంటికే కాదు. నాలుగు గోడల నుంచి విశాల ప్రపంచంలోకి సాహసంతో ప్రవహించాలి. అద్భుతమైన జగత్తులో తనదైన అజెండాతో ముందుకు సాగాలి. ఈ విశాల ప్రపంచంలో తనకో చిరునామా సృష్టించుకోవాలి" అంటున్నప్పుడు రచయిత్రి స్వరంలోని ఆలోచనా విధానం వినబడుతుంది.

శాంతి ప్రబోధ కథల్లో ఎక్కువగా మధ్య తరగతి స్త్రీ తన స్వగతాన్ని దశలవారీగా కనులముందు దృశ్య రూపంలో చూపిస్తున్న అనుభవాన్ని ఇస్తుంది. 90 లలో రాసిన కథలే అయినప్పటికీ కొన్ని విషయాలలో ఇప్పుడు మార్పు వచ్చి ఉండవచ్చు, కాని ఆ మార్పు ఆమె విద్యా, ఉద్యోగాలలో మాత్రమే. సమస్యలు కొన్ని రూపాంతరం చెందాయి. ఒకప్పుడు చిన్నపిల్లలపై అఘాయి త్యాలు ఉండేవికావు. ఇప్పుడు చట్టాలు కఠినమైనా సమస్యలు, నేరాలు వికృత రూపంలోకి మారాయి. దీనికి కారణం సమాజంలో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానమా, మార్పు చెందిన మనిషి మనస్తత్వమా?

సమాజంలో పేరుకుపోయిన అనేక రకాల సమస్యలకు సునిశితమైన పరిశీలన తో ప్రతిసున్నితమైన సమస్యను, స్పృశించారు శాంతిప్రబోధ. వ్యక్తీకరణలో ప్రతి కథను ఆసాంతం చదివించగలిగే శైలి ఈ రచయిత్రి ప్రత్యేకత, కథను ఆవిష్కరించేప్పుడు కూడా కొన్ని కవితాత్మకమైన పదాలతో ఆకట్టు కొంటారు. తెలంగాణ భాషలో రాసిన కథలు ఉన్నాయి.



ప్రశ్నించేతత్వం అనేది చిన్ననాటి నుంచి అలవాటు చేయాల్సిన బాధ్యత తల్లితండ్రులదే. చిన్న విషయమే కావచ్చు దేనిని అయినా ప్రశ్నించడం, ఆలోచించడం నేర్పించాలని, తమ హక్కులను కాపాడుకోవడం అనేది ప్రతి ఆడపిల్ల బాధ్యత. "రేపటి రాగిణి" కథలో మనం గమనిస్తే, రోజూ అనేక సంఘటనలను చూసి చూడనట్లుగా పోవడం, తప్పించుకోవడం, మనకు కాదులే అనే తత్వం కలిగి ఉండడం చాలా సహజమైపోయిన రోజులివి. ఒంటరిగా ఉన్నప్పుడు మన అంతరాత్మలో ప్రశ్నావలయాలై చుట్టుముట్టినా, వాటిని మరుగున పెట్టి మనలో మనం, మనతో మనం నడిచిపోతున్న రోజులు ఇవి. ఈ ధోరణి మారినప్పుడు ఆడవాళ్ళ మీద జరిగే అనేక అఘాయిత్యాలను అరికట్టవచ్చు.

మధ్యపాన నిషేధం మొదలైంది స్త్రీల నుండే. స్త్రీ నుంచి మొదయిన ఉద్యమాలనేకం. ఎలాంటి సమస్యల పట్ల అయినా ఆమె ఆలోచించే విధానం, ఎదుర్కొనే విధానంలో ఆమె ధోరణే వేరు. కాని అవకాశం కల్పించుకోలేని స్థితి. వీటికి కారణం తిరిగి సమాజమే.

సమాజంలో పేరుకుపోయిన అనేక రకాల సమస్యలకు సునిశితమైన పరిశీలనతో ప్రతిసున్నితమైన సమస్యను, స్పృశించారు శాంతిప్రబోధ.

వ్యక్తీకరణలో ప్రతి కథను ఆసాంతం చదివించగలిగే శైలి ఈ రచయిత్రి ప్రత్యేకత, కథను ఆవిష్కరించేప్పుడు కూడా కొన్ని కవితాత్మకమైన పదాలతో ఆకట్టు కొంటారు. తెలంగాణ భాషలో రాసిన కథలు ఉన్నాయి.

స్త్రీ చుట్టూ ఎప్పటినుండో అల్లుకు పోయిన వివక్షత ఇది. మార్పు అనివార్యమైన సందర్భం ఇది. ఇలాంటి సమయంలో ఈ కథలు రావడం అవసరం.

"ఆలోచనలో... ఆమె" కథల సంపుటే కాదు అంతకు ముందు వెలువరించిన శాంతి ప్రబోధ "జోగిని" నవల మంచి గుర్తింపును ఇచ్చింది. ఆమె సామిజకమైన దృక్పథాన్ని చాటి చెప్పే నవలగా నిలిచింది. రచయిత్రికి అభినందనలు. ఆమె నుంచి మరిన్ని సామాజిక చైతన్యం ప్రధానమైన రచనలను స్వాగతిస్తున్నాను.

తలాపుకు వెట్టుకొని...

మాకు "సెంటు" కొట్టుకునుడు ఎర్కలే.....
పల్లంల "అంటు" లేకుండ ఊడ్సుకొని
తినుడే తెల్సు...
శిన్న రోగానికే మీ పానం సిత్తుబొత్తయ్యతే...
"పేదరికం" అనే రోగాన్ని మేము
ఇంటి పేరు మోసినట్లే మోత్తన్నం....
కడుపే మా గల్లగురిగి...
నాలుగు మెతుకులు లోపల వడ్తనే ...
కట్టంజేస్కొని కంటి నిండా నిద్రవోతం....
మా ఇండ్లు ఇర్కుంటయేమో కానీ..
మా గుణానికి మర్కలేదు...
మాటవడం, మందిని ముంచం..
ఎండకాలమచ్చిందని నీడకుండం....
ఆనకాలనచ్చిందని ఇంట్లవండం....
అల్మరాల దాస్కొన్ని నోట్లుంకపోవచ్చని...
ఎదురుగున్న దిగుట్ల సిల్లర పైసలైతే
ఎప్పుడు నవ్వుతనే ఉంటవ్...
మా లోతు బతుకుల్ని తోడిన కొద్ది
సెమట సుక్కలే పడ్తన్నయని ....
మా కలల కుప్ప కాలికి తాకే రోజత్తలేదు....
అట్లని మాయి సెల్లని బతుకులనుకునేరు....
పేదరికాన్ని దున్నే రైతులం
పచ్చవడే దాన్క కట్టపడ్తనే ఉంటం...
సుఖం మా తలాపుకు పెట్టుకొని పండే రోజు
దుఃఖాన్ని నెమరేసుకుంట నిద్రవోతం....
మేము పేదరికపు పందిరి కింద
నిత్య విద్యార్థులమే కావచ్చు...
కానీ పాఠాలు కొత్తయే...

- తుమ్మల కల్పన రెడ్డి, 9640462142

నీకేమనిపిస్తుంది?

పెరిగిన దూరానికి
రోజురోజుకూ నీ ప్రేమ
ధృవంలా కరిగిపోతే..
ఒకప్పటి జ్ఞాపకాల సముద్రం
ఉప్పెనై మీద పడ్డట్టుంది
నీకేమనిపిస్తుంది?
ఆ చెక్కిళ్ళ చెమ్మని చెరిపిన చేతులు
ఇప్పుడు ఎడారులైతే..
ఆ స్పర్శలనే నువ్ చెరిపేస్తే..
నిర్జీవమే నరాల్లో ప్రవహిస్తుంది.
మరి నీకేమనిపిస్తుంది?
నా నుదుట నీ తడిని
ఉత్త లవణగీతమని
నువ్ కొట్టిపడేస్తే
తనువణువణువునూ
బాణాలు తాకిన బాధ.
నీకేమనిపిస్తుంది?
ఇరువురి నడుమ
ఇంకిపోని మాటల బావిని
ఏకపక్షంగా మూసేస్తే..
ఉల్కాపాతంలా నేలబడ్డాను.
మరి నీకేమనిపిస్తుంది?
దూరాన్ని లెక్కచెయ్యని పాదాలు.
రెండు రెళ్ళు ఒకటనుకున్నాను.
గణితాన్ని
తప్పుగా అర్థం చేసుకున్నాను.
నీ లెక్కలేవీ అర్థంకాక
అనంతమైన అంకెలు
మీద పడ్డట్టుంది.
నీకేమనిపిస్తుంది?

- పట్లూరి నర్సింహారెడ్డి
9849150476

పోరు యాత్ర

పల్లె పల్లెన పాదయాత్ర ప్రజల పోరుయాత్ర-
ఇది ప్రజాస్వామ్య యాత్ర
సర్కారు తీరుపైన సాగే దండయాత్ర-
ఇది సమరశీల యాత్ర ? పల్లె పల్లెన?

సమస్యల బురుజు మీద సైరన్ మోత
అది సాగిపొమ్మంది
కోకిలమ్మ కొత్తగొంతు పాట పాడింది
అది పోరు చూపింది
పోరుతప్ప బతుకు దారి లేనే లేదయ్యో
నువు పోరు నడువయ్యో? పల్లె పల్లెన?

ప్రజాస్వామ్య పాదుల మీద పేలుతున్న గుండ్లు-
కేంద్రం నియంతృత్వ గుండ్లు
ఐటీ ఈడీ సీబీఐల అక్రమ కడగండ్లు-
అవి పక్షపాత గుండ్లు
ప్రశ్నించే గొంతులమీద భయపెట్టే గుండ్లు-
అవి ప్రతీకార గుండ్లు
ఆ గుండ్లకెదురు నిలబడి కదందొక్కయ్యో-
నువు పదంపాడయ్యో? పల్లె పల్లెన?

మతోన్మాద విద్వేషం మనుషుల మధ్య-
అది మారణకాండ
కట్టుబొట్టు తిండిపైన ఆంక్షల బేడి-
అది అణచివేసె దాడి
బహుళత్వం బతుకుల మీద ఆధిపత్య దాడి-
అది ఆగిపోని దాడి
ఆ దాడికెదురు భయం వీడి బయలుదేరయ్యో-
నువు భవిత చూడయ్యో? పల్లె పల్లెన?

భారతమ్మా గుండెమీద బందిపోట్ల మూఠా-
అది బరితెగించే వేట



అదాని అంబానీల అక్రమాల కోట-
దేశం దోచుకునే మూఠా
ప్రభుత్వరంగం ప్రజల ఆస్తుల పైన వారి కన్ను-
ఇక జనం నోట్లో మన్ను
అధికారానికి వాళ్లే దోస్తులు ఆలోచించయ్యో-
నువు ఆగంకాకయ్యో ?పల్లె పల్లెన?

పెరిగే ధరలు నిరుద్యోగం అవి పెరిగే గుట్ట-
అది అదుపులేని గుట్ట
అవినీతి అక్రమాలు అవి చెదలు పుట్ట-
అది చెరపలేని పుట్ట
కార్మిక చట్టాలన్నీ రద్దు అది కక్షల పిడిగుద్దు-
ఇక హక్కులు అడుగొద్దు
రైతుపంటకు ధరలే లేక గుండె చెరువయ్యో-
నువు రాటుదేలి లేవయ్యో ?పల్లె పల్లెన?

ధరణి పేర భూములన్ని తప్పుల తడక-
అవి దారితప్పె నడక
ఆటవి భూముల పోడురైతులకు అందని పట్టాలు-
అవి తీరిపోని ఎతలు
డబుల్ బెడ్రూం దళితబంధులు దండిగా దుఃఖాలు-
అన్నీ తీరని కడగండ్లు
ఆ కడగండ్లన్నీ తీరే దారి పోరే లేవయ్యో-
నువు పోరాడ రావయ్యో ? పల్లె పల్లెన?

- వేల్పుల నారాయణ, 9440433475

బంకమట్టి బొమ్మలు

బంకమట్టి తెచ్చి బొమ్మలు చేసి ఆడుకోవడం ఒకనాటి పిల్లల ఆటపాటలు. ఆనాడు భూమి, ప్రకృతి, జంతువులతో కలిసిపోయి ఉండేవారు, జీవించేవారు. ఇప్పుడు నేల విడిచి సాము చేస్తున్నట్టే ఉంది. నేను బంకమట్టితో ఎన్నో బొమ్మలు చేసి ఆడుకున్నాను. బంక మన్ను లాంటి మట్టితో చేసిన వస్తువులను మృణ్మయ పాత్రలు అంటారు. దీనినే ఇంగ్లీషులో 'సెరామిక్స్' అంటున్నారు. ఈ సెరామిక్స్ అనే పదం గ్రీకు భాష నుండి ఉద్భవించింది. గ్రీకు భాషలో 'కేరామోస్' అంటే కండలు అనే అర్థం ఉన్నది. ఆ 'కేరామోస్' నుంచే ఈ సెరామిక్స్ అనే పదం పుట్టింది. ఒకప్పుడు వంటసామాగ్రి మొత్తం మట్టి వస్తువులనే వాడేవారు. కుండలలో పోసిన మంచినీటినే తాగడానికి వినియోగించేవారు. కుండలో పోసిన నీరు చల్లగా ఉండేది. ఇళ్ళకు సైతం మట్టి గోడలుండేవి. వేసవి కాలాలు సైతం ఇంట్లో చల్ల దనాన్ని ఇచ్చేవి. మట్టి పొయ్యిలు ఎక్కడ కావాలంటే అక్కడ ఏర్పాటు చేసుకునేవారు. లోహ, రసాయన పరిశ్రమలలో పింగాణీ సామాగ్రిగా మట్టినే వినియోగిస్తారు. ఇళ్ళు కట్టుకునే ఇటుకలు సైతం మట్టి నుంచే తయారు చేస్తారు.

బొమ్మరిల్లు





"చిట్టి చిట్టి మిరియాలు తెచ్చి చెట్టు కింద పోసి, పుట్టమన్ను తెచ్చి బొమ్మరిల్లు కట్టి" అనే పాట మన చిన్నతనంలో అందరూ పాడుకున్న పాటే. అంటే పిల్లలు ఆడు కునే బొమ్మరిళ్ళను మట్టితో నిర్మించుకుని ఆడుకునే వారని తెలుస్తున్నది. నేను చిన్నప్పుడు బొమ్మరిల్లు కట్టలేదు. కానీ ఇప్పుడెందుకు కట్టకూడదు అని ఇల్లు నిర్మాణం మొదలు పెట్టాను. మా ఇంట్లో అవసరం పుట్టమన్ను తెచ్చుకున్నాం. తర్వాత దీన్ని పార బోస్తామంటే వద్దని నేనే దాచుకున్నాను. ఆ పుట్ట మన్నుతోనే ఇప్పుడు బొమ్మలన్నీ తయారు చేశాను. ఇప్పుడు నేను కట్టిన బొమ్మరిల్లును మీకు చూపిస్తాను. ఎండిపోయిన మట్టితో కొద్దిగా నీళ్ళు కలిపి తడిపి ఉంచుకోవాలి. తర్వాత మెత్త బడ్డ మట్టి ముద్దతో కావాల్సిన ఆకారాన్ని చేసుకోవచ్చు. మొదటగా గుడిసె కట్టుకుందామా డాబా కట్టుకుందామా నిర్ణయించుకోవాలి. నేను నాలుగు వైపులా నాలుగు పిల్లర్లను పెట్టి దాని మీద ఒక అట్టను పెట్టి దానికి మట్టిని అలికాను. దానిపైన ఇల్లులా నాలుగు గోడలు పెట్టి పై కప్పు వేశాను. గోడలకు కిటికీలు, తలుపులు పెట్టాను. కిటికీ చువ్వల కోసం చీపురు పుల్లల్ని వినియోగించాను. మట్టి ఇల్లు బంగారంలా ఎలా మిలమిల లాడుతుందో చూడండి.

లక్కచిట్లు



గతంలో పిల్లలందరూ కలిసి ఎక్కువగా లక్క చిట్లతో ఆడుకునే వారు. చెక్కతో చేసిన లక్క చిట్లు కొందరిళ్ళలో ఉంటే మిగతా వాళ్ళు మట్టితో చేసుకునేవారు. బహుశా వంట పాత్రల పట్ల అవగాహన కల్గించటానికి ఇలాంటి లక్కచిట్లు తయారు చేసే వాళ్ళేమో. వంట చేయడాన్ని చాలా తక్కువ రకపు పనిగా చూస్తున్నారు. ప్రతి మనిషికి మొదట కావాల్సింది తిండి మాత్రమే. దాని కోసమే ఇన్ని ఉద్యోగాలు, డబ్బు సంపాదనలు. బజార్లో తిని అనారోగ్యం పాలయ్యే కన్నా శుచిగా వండుకుంటే తప్పేమిటో అర్థం కాదు. సరే మనమయితే ఇప్పుడు వంట పాత్రలు చేద్దాం. అట్లు పోసే పెనం, చపాతీ చేసే పీట, దాని కర్ర, వేయించడానికి బాండీ, మంచినీళ్ళ బిందె, గ్లాసులు, చెంబు, గిన్నెలు వంటి సామాగ్రి చేసుకుంటే బాగుంటుంది. పెనానికి తోడుగా అట్లకాడ, మజ్జిగ చిలికే కవ్వం, ఆవకాయలు పెట్టుకునే జాడీలు, పాలు కాచే గిన్నె, పెరుగు తోడు పెట్టుకునే గిన్నె ఇలా పేర్లు చెప్పి గిన్నెలు తయారు చేస్తే పిల్లలకు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఆయా వస్తువుల పట్ల అవగాహన కలుగుతుంది. ఇంకా రోళ్ళు, రోకళ్ళు, తిరగలి, పిండి దంచే పెద్ద రోలు, వెన్న చిలికే పెద్ద కవ్వం వంటి వస్తువులను మట్టితో చేసి పిల్లలకు చూపించి ఆడించాలి. కేవలం ఆడుకోవడానికే కాదు ఆ వస్తువులు దేనికి పనికొస్తాయో వివరిస్తే తెలుస్తుంది.

ఎద్దుల బండి

నేను చిన్నప్పుడు బంక మట్టితో ఎక్కువగా ఎద్దుల బండిని, ఎద్దుల్నీ తయారు చేసేదాన్ని. చెరువు కట్టకు ఆనుకునే మా ఇల్లు ఉంటుంది. అందుకే చెరువులోని మట్టి తెచ్చుకుని బొమ్మలు చేసే వాళ్ళం. అందులోనూ మా ఊరు బంకమన్ను నేలలు కలిగిన ఊరు ఆటలన్నీ బంక మన్నుతోనే. మా తమ్ముడు ఎద్దులబండి కావాలని ఏడుస్తుండే వారు. వాడి ఏడుపు మాన్పటానికి మా అమ్మ ఎద్దుల్నీ, ఎద్దుల బండినీ చేసివ్వమని చెప్పేది. దాని కోసం ఎప్పుడూ నేను ఎద్దుల్నీ, బండినీ చేస్తుండేదాన్ని. ముందుగా మట్టిని బాగా మర్దన చేసి ఎద్దు ఆకారంలో వచ్చేలా మలుచుకోవాలి. రెండు చక్రాలు చీపురు పుల్లలతో చేసుకుని జాతుల్ని బట్టి రకరకాలుగా చేసుకోవచ్చు. చక్కగా మట్టితో చేసిన తర్వాత ఎండి బాగుంటాయి. ఒక్కోసారి పగుళ్ళు వచ్చినా కూడా మళ్ళీ కొద్దిగా మట్టితో దాన్ని సరి చేస్తే సరిపోతుంది. ఈ రోజు ఎద్దుల బండిని మీ షోకేస్‌లో చేర్చండి.



తల్లీబిడ్డలు

సృష్టిలో తల్లీ బిడ్డల అనుబంధం కన్నా గొప్పది ఏదీ లేదు కదా! మరి మట్టితో తల్లీ బిడ్డల బొమ్మల్ని చేద్దామా! మనమే చేయవచ్చు లేదా పిల్లల చేత కూడా చేయించవచ్చు. ముందు తల్లికి ఇలాంటి కళల పట్ల అవగాహన ఉంటే పిల్లలకు నేర్పించడగలుగుతుంది. ఈ మధ్య పెద్ద పెద్ద స్కూళ్ళలో బంకమట్టితో బొమ్మలు చేయించడం ఒక పనిగా పెట్టుకున్నారు. లేదంటే సమ్మర్ క్యాంప్‌లలో 'పాటరీ' అని దీన్ని ఒక కళగా నేర్పిస్తున్నారు. మా చిన్నతనాన సరదాగా చేసినవన్నీ ఒక కళగా మారి దానికో పీరియడ్ కేటాయిస్తున్నారు. ఏది ఏమైనా ఎప్పుడూ కంప్యూటర్ల ముందు కూర్చుని ఆన్ ఆఫ్ బటన్లు నొక్కుతూ బుర్ర వేడెక్కుతుంటే స్వాంతన పరి చేసి ఇలాంటి కళలే. తల్లీ బిడ్డల బొమ్మల్ని లోగో మాదిరిగా తయారు చేద్దాం. నేను మా హాస్పిటల్‌కు పనికొస్తుందని ఇలా చేసుకున్నాను. మీరు ఇంకోలా కూడా ప్రయత్నించవచ్చు.





'ఏనుగమ్మ ఏనుగు, మా ఊరొచ్చిందేనుగూ' అంటూ పాటలు పాడు కున్న పిల్లలకు ఏనుగు బొమ్మను బహుమతిగా ఇద్దాం. సాధారణంగా గ్రామాలలో వినాయక చవితి పండుగకు మట్టి వినాయకుళ్ళను బాగా తయారు చేస్తారు. నేనూ చేసేదాన్ని. అంబారీ కట్టిన ఏనుగును అందంగా చేద్దాం. ఇప్పుడు మట్టి దొరకకపోయినా పరవాలేదు. ప్లాస్టిక్ మట్టి దొరుకుతున్నది కదా! రంగుల మట్టితో రంగుల ఏనుగును సృష్టించవచ్చు. మట్టితో ఏనుగును సృష్టించాక దాని కాలి గోళ్ళు, కళ్ళు, తోక వంటివన్నీ టూత్‌పిక్‌తో గానీ చిన్న కత్తితో గానీ గీసుకోవచ్చు. అంబారీని పెట్టి దాని మీద రాముడ్ని కూర్చోబెట్టవచ్చు. నేను మా పిల్లలతో పాటరీకి వెళ్ళినపుడు ఎన్నో బొమ్మలు అక్కడి పిల్లలకు నేర్పించాను. అవి చాలా రోజులు వాళ్ళ షోకేసుల్లో ఉన్నాయి.

- కందేపి రాణీప్రసాద్

మర్చిపోతున్నారా..?



మర్చిపోవడం అనేది చాలా మందికి సహజమైన విషయం. అయితే పదే పదే మర్చిపోతున్నారా? ఆఖరి నిమిషంలో హడావుడి పడొద్దని ఇక్కడే పెట్టానే! నిన్న కూడా గుర్తు చేసుకున్నా.. ఇప్పుడే ఎంత ప్రయత్నించినా జ్ఞప్తికి రావట్లేదు. ఇంతలోనే ఎలా మర్చిపోయానబ్బా.. ఇలా తరచూ అనుకుంటున్నారా? నిర్లక్ష్యం చేయొద్దంటున్నారు నిపుణులు.

- పుట్టగొడుగుల్లో ఉండే కొన్ని రకాల యాంటీ ఆక్సిడెంట్లు జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంతోపాటు అల్జీమర్స్ రాకుండానూ కాపాడతాయి. వీటితోపాటు డార్క్ చాక్లెట్, దాల్చిన చెక్క, తాజా కూరగాయలకు రోజువారీ ఆహారంలో ప్రాధాన్యమివ్వండి. మతి మరుపును దూరంగా ఉంచొచ్చు.
- ఇంట్లో, ఆఫీసులో సంబంధ బాంధవ్యాలు బాగానే ఉన్నాయా? మరచి పోవడానికీ, దీనికీ ఏంటి సంబంధం అనుకుంటున్నారా? ఇతరులతో సత్సంబంధాలు నెరపకపోవడం, గొడవలు, చిరాకులు వంటివీ మెదడుపై ప్రభావం చూపుతాయట. ఫలితమే మరచిపోవడం లాంటివి. కాబట్టి, స్నేహాలు, బాంధవ్యాలపై దృష్టిపెట్టేయండి.
- ఇంట్లో ఉంటే వంట గది, ఆఫీసుకెళితే సిస్టమ్! ఇవీ మెదడుపై ప్రతికూల ప్రభావం చూపేవే! బాల్కనీలో కూర్చోవడం, మొక్కల మధ్య నడవడం.. ఆఫీసులో అయితే కొద్దిసేపు కారిడార్లో నడక వంటివి చేయండి. గుర్తుపెట్టుకోవల్సిన ముఖ్యమైన విషయం సరైన నిద్ర ఉండేలా చూసుకోవడమూ తప్పనిసరి.
- ఫోనుతో ఎక్కువగా గడుపుతున్నారా? అయితే వీలైనంత పక్కన పెట్టేయండి. దీన్నుంచి వచ్చే నీలికాంతి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపి మతిమరుపునకు దారి తీస్తుంది. దీనికి బదులు పుస్తకాలు చదవడం, గత విషయాలను గుర్తుతెచ్చుకొని రాయడం, పజిల్స్ వంటివాటిపై దృష్టిపెట్టండి. ఏమాత్రం సమయం దొరికినా వెనక్కి నడవడం సాధన చేయండి. ఇవన్నీ సమస్యను తగ్గించేస్తాయి.

ఎన్ని రోజులు పెడుతున్నారు..?

ఫ్రిజ్‌లో పెడితే పదార్థాలు పాడైపోవు అనుకుంటారు చాలామంది. కానీ వాటికీ ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది. అంతేకాదు.. అవి చూడ్డానికి, రుచికి బాగానే ఉంటాయి.. కానీ మన ఆరోగ్యాన్ని పాడు చేసే బ్యాక్టీరియా వాటిలో అభివృద్ధి చెందుతుంది అంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ పదార్థం ఎప్పుడు ఫ్రిజ్‌లో పెట్టాలి? ఎన్ని రోజులు ఉంచాలి? తెలుసుకుందాం...



- ఏ కాలంలోనైనా ఫ్రిజ్‌లో ఉష్ణోగ్రత 40 డిగ్రీల ఫారన్‌హీట్ (4.4 డిగ్రీల సెల్సియస్)కు మించకుండా చూసుకోవాలి.
- పాలు, పాల పదార్థాలు, మాంసం, కోడిగుడ్లు, చేపలు.. వంటి త్వరగా పాడైపోయే పదార్థాలు బయటి నుంచి తెచ్చిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ఒకవేళ బయట ఉష్ణోగ్రత 90 డిగ్రీల ఫారన్‌హీట్ (32.2 డిగ్రీల సెల్సియస్) కంటే ఎక్కువగా ఉన్నట్లయితే తెచ్చిన గంటలోపే ఈ పదార్థాల్ని ఫ్రిజ్‌లో పెట్టాలి.
- గడ్డకట్టిన పదార్థాలను కిచెన్ ప్లాట్‌ఫామ్, టేబుల్‌పై పెట్టి వాటంతటవే కరిగిపోతాయి అని వదిలేయడం మంచిది కాదు. ఎందుకంటే గది ఉష్ణోగ్రత వద్దకు చేరేసరికి ఆయా పదార్థాల్లోని బ్యాక్టీరియా రెండింతలవుతుంది. కాబట్టి కౌంటర్ టాప్స్‌పై పెట్టి ఘనీభవించిన పదార్థాల్ని అస్సలు కరిగించకూడదు. నీటిలో/మైక్రోవేవ్ ఒవెన్‌లో పెట్టి కరిగించడం సురక్షితం.
- సూప్స్, ఇతర కూరల్ని (కాయగూరలు లేదా ఇతర మాంసాహారం కలిపి తయారుచేసినా) మూడు నాలుగు రోజుల వరకు ఫ్రిజ్‌లో నిల్వ చేయచ్చు.
- మిగిలిపోయిన ఆహార పదార్థాలు (మాంసం, పౌల్ట్రీ, చికెన్ నగెట్స్/ప్యాటీస్, పిజ్జా.. వంటివి) ఫ్రిజ్‌లో మూడునాలుగు రోజులు ఉంచచ్చు. అలాగని అన్ని పదార్థాలను రోజుల తరబడి ఫ్రీజర్లో పెట్టి ఎప్పుడో వినియోగించడం కరెక్ట్ కాదు.
- సాధ్యమైనంతవరకు మనం తీసుకునే ఆహార పదార్థాల్ని తాజాగా, పరిశుభ్రంగా, అప్పటికప్పుడు వండుకొని, వేడివేడిగా తీసుకోవడమే మంచిదని చెబుతున్నారు నిపుణులు. కాబట్టి వీలైనంతవరకు మిగిలిపోయిన అన్ని పదార్థాలనీ ఫ్రిజ్‌లో తోసేయకుండా జాగ్రత్త పడడం మంచిది.

ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతమే దేశానికి ప్రమాదకరం : డి రాజా

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పడితే దేశ సమైక్యతకు గొడ్డలిపెట్టు అని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. మనుధర్మ శాస్త్రాన్ని భారత దేశ రాజ్యాంగంగా మార్చాలని కుట్ర జరుగుతున్నదని చెప్పారు. కుల నిర్మూలన కోసం అంబేద్కర్ పనిచేస్తే అందుకు భిన్నంగా బీజేపీ వ్యవహరిస్తున్నదని అన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థను, కుల వ్యవస్థ ఉండాలంటున్నదని వివరించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేస్తే అదానీ, మోడీ మధ్య ఉన్న సంబంధం బయటకొస్తుందనే అందుకు కేంద్రం సిద్ధంగా లేదన్నారు. మోడీ ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నదని చెప్పారు. గవర్నర్లను అడ్డంపెట్టుకుని తెలంగాణ, తమిళనాడు, కేరళ, ఢిల్లీలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. ఒకే దేశం, ఒకే భాష తరహాలో ఒకే పార్టీ, ఒకే నాయకుడు, అది మోడీ అంటూ బీజేపీ తన ఏకస్వామ్యానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. 2024లో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దేశం కోసం, ప్రజల కోసం బీజేపీని ఓడించడమే లక్ష్యంగా వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులన్నీ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 1980లో కలకత్తాలో సీపీఐ మహాసభలో చంద్ర రాజేశ్వర్‌రావు కమ్యూనిస్టుల పునరేకీకరణ గురించి ప్రస్తావించారని గుర్తు చేశారు. 1992లో హైదరాబాద్‌లో జరిగిన మహాసభలో సీపీఐ, సీపీఐ(ఎం)ల మధ్య సమన్వయ కమిటీలు ఉండాలంటూ తమ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రజిత్ గుప్తా సూచించారని చెప్పారు. కొంత ప్రయత్నం జరిగినా అది కొనసాగలేదన్నారు. గతేడాది విజయవాడలో తమ పార్టీ జాతీయ మహాసభలో కమ్యూనిస్టు ఉద్యమ ఏకీకరణ అవసరమంటూ తీర్మానం చేశామని చెప్పారు. కమ్యూనిస్టులే భారతదేశానికి దిక్సూచి అని అన్నారు. భిన్నమైన వైఖరులు, పరస్పర వైరుధ్యాలు పక్కనపెట్టి ఎర్రజెండా ఒక్కటిగా ఉండాలన్నారు.

ఆ ఓడరేవుపై దాడి చేసే దమ్ముందా?

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. ఎన్నికల కమిషన్, జ్యుడిషియల్, దర్యాప్తు వ్యవస్థలను మోడీ తమ గుప్పిట్లో పెట్టుకున్నారని చెప్పారు. ఆయన క్యాబినెట్‌లోని 24 మంది మంత్రులపై కేసులు ఉన్నాయనీ, వారిపై చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు. దేశానికి టెర్రరిస్టుల ప్రమాదం కంటే మోడీతో రాజ్యాంగానికి ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. ఆయన హయాంలో లక్షల కోట్లు నల్లధనం వైట్ మనీగా మారిందని విమర్శించారు. దేశంలో బీజేపీ వ్యతిరేక ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరముందని చెప్పారు. అందు కోసం ముందుగా రాజకీయ పరమైన ఐక్యత రావాలని కోరారు. బీజేపీకి వ్యతిరేకంగా లౌకిక పార్టీల మధ్య రాజకీయ సంబంధాలు మెరుగుపడాలని ఆకాంక్షించారు. పదోతరగతి పరీక్ష పత్రాల లీకులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కమ్యునిస్టు పార్టీలు ప్రజా సమస్యలపై ఐక్యంగా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఒక తల్లికి పుట్టిన బిడ్డల మాదిరిగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోరాటం చేయాలని సూచించారు.

జెండాలు ఒక్కటి చేసి కొట్లాడదాం

(మొదటిపేజీ తరువాయి)

జెండా కప్పుకుందాం అన్నారు. ఎవరికి అవసరమొస్తే.. వాళ్లే మన దగ్గరకి వస్తున్నారన్నారు. బీజేపీ జెండా మోసిన వాళ్లకి మనం దూరంగా ఉన్నామని చెప్పారు. సీపీఐ, సీపీఐ(ఎం) ఒక తల్లి పిల్లలేనని కూనంనేని గుర్తుచేశారు. కమ్యూనిస్టులు ఎవ్వరికీ లొంగరని.. లొంగితే ముఖ్యమంత్రులు అయ్యేవారన్నారు. తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనివ్వకుండా రెండు పార్టీలు కలిసి పోరాడుతాయని స్పష్టంచేశారు. ఈనెల 12వ తేదీన పూలే జయంతిని ఎస్వీకేలో రెండు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, చుక్క రాములు, డిజి నరసింహారావు, టి జ్యోతి, జాన్‌వెస్లీ, పాలడుగు భాస్కర్, టి సాగర్, మల్లు లక్ష్మి, ఎండీ అబ్బాస్, పి ప్రభాకర్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, టి శ్రీనివాసరావు, ఎన్ బాలమల్లేష్, బి హేమంత్‌రావు, కలవేణి శంకర్, ఎం బాలనర్సింహ్మా, వీఎస్ బోస్, ఈటీ నర్సింహ్మా జాతీయ సమితి సభ్యులు కె శ్రీనివాస్‌రెడ్డి, ఏపీ కార్యదర్శి కె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో ఆర్థిక అసమానతలు : ఏచూరి

(మొదటిపేజీ తరువాయి)

సంపద మాత్రమే ఉందని వివరించారు. ఈ ఆర్థిక అసమానతలతో పేదలు పేదలుగానే ఉంటున్నారని, ధనికులు మరింత ధనికులుగా మారిపోతున్నారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక నిరుద్యోగం ఈ స్థాయిలో ఎప్పుడూ లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్యుల జీవితాలను సర్వనాశనం చేశారని చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధర రూ.400 నుంచి రూ.1,200కు పెరిగిందన్నారు. దేశంలో 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం లేదా గోధుమలు ఇస్తున్నామంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్తున్నారని అన్నారు. ఐదు కిలోల బియ్యం లేదా గోధుమలు ఇవ్వకపోతే 80 కోట్ల మంది బతకలేరని, ఇది మోడీ ప్రభుత్వం సాధించిన ఘనకార్యమా? అని ప్రశ్నించారు. ఈ ఏడేండ్ల కాలంలో కార్పొరేట్లకు రూ.11 లక్షల కోట్ల రుణాలను కేంద్రం మాఫీ చేసిందన్నారు. ఈనెల ఐదో తేదీన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు లక్షలాది మంది చలో ఢిల్లీకి వచ్చారని, వారి రుణాలను మాఫీ చేయమంటే మాత్రం మోడీ ప్రభుత్వం దానికి సిద్ధంగా లేదన్నారు. ఈ దేశాన్ని లూటీ చేసే కార్పొరేట్ల రుణాలను మాత్రం మాఫీ చేసిందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. దేశంలో బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు సీబీఐ, ఈడీలను కేంద్రం దుర్వినియోగం చేస్తున్నదని వివరించారు. ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని దారిమళ్లించేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదని చెప్పారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి నాడు మత ఘర్షణలు జరిగిన సందర్భాలు దేశ చరిత్రలో గతంలో ఎప్పుడూ లేవని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అవి మొదలయ్యాయని చెప్పారు. కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో హిందూత్వ ఓట్ల కోసమే టిప్పు సుల్తాన్‌పై బీజేపీ విమర్శలు చేస్తున్నదని విమర్శించారు.

హిందుత్వ రాజ్యం కోసమే ఆర్ఎస్ఎస్-బీజేపీ కుట్ర పూరితంగా మత ఘర్షణలను రెచ్చగొడుతున్నాయని అన్నారు. బీజేపీ ప్రమాదాన్ని ప్రజలకు వివరించాల్సిన ఆవశ్యకత కమ్యూనిస్టులపైనే ఉందన్నారు. ఎన్నికల్లో ఎవరు గెలిచినా అధికారం బీజేపీదే అంటూ ఆపార్టీ నాయకులు బాహాటంగా ప్రకటిస్తున్నారని వివరించారు. అదానీ అక్రమాలు, కుంభకోణంపై సమాధానం ఇవ్వకుండా అధికార బీజేపీ పార్లమెంట్ సమావేశాలను అడ్డుకుందని చెప్పారు. అదానీ వ్యవహారంపై ప్రతిపక్ష సభ్యులడిగిన ప్రశ్నలు కనిపించకుండా రాజ్యసభలో రికార్డుల నుంచి వాటిని తొలగించారని అన్నారు. కమ్యూనిస్టులు ఏకమై, బీజేపీ ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ప్రజాప్రతినిధికి నిలువెత్తు రూపం రాఘవరెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటితరం నర్రారాఘవరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. నర్రాతో తనకు ప్రత్యక్ష అనుబంధం ఉందని, ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా ఉన్నప్పుడు జిల్లా పరిషత్‌లో ఒక ఉపాధ్యాయుడి బదిలీ విషయంలో జెడ్పీ సీఈఓతో మాట్లాడి పరిష్కరించారని గుర్తు చేశారు. తన జీవితమంతా పోరాటాలు, సమస్యలతో కూడుకున్నప్పటికీ నమ్ముకున్న ఆశయం కోసం కడదాకా నిలబడ్డారని తెలిపారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో, ఎస్ఎల్బీసీ సొరంగం కోసం సాగిన పోరాటంలో నర్రా ప్రముఖులని కొనియాడారు. చట్టసభల్లో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజుల్లో లేవని, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాఘవరెడ్డి కోరారని తెలిపారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు. ఏ విషయాన్నైనా కులంకుషంగా చర్చించి పరిష్కరించే వారిని, ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కరించిన మహనీయుడని కొనియాడారు. అమరజీవి పేరుతో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు మందులు ఇస్తున్నామని చెప్పారు. తమ సంస్థ చేపట్టే కార్యకలాపాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఎంవీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్‌హాషం, ఎండీ.సలీం, పి.నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ సైదులు, సత్యనారాయణ, రవి, కంప్యూటర్ ఫ్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చేద్దామంటే కొలువే లేదు !

(మొదటిపేజీ తరువాయి)

తక్కువ. దేశంలో పనిచేసే వారిలో ఉద్యోగులే కాదు... వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు కూడా ఉంటారు. గడిచిన నాలుగేండ్ల కాలంలో కార్మికుల భాగస్వామ్య రేటు పడిపోతూ వస్తున్నది. 2019 మార్చిలో ఈ రేటు 42.7 శాతం ఉంటే 2023 మార్చి నాటికి 39.8 శాతానికి తగ్గింది. గతేడాది నుంచి మాత్రం కొంత పెరుగుదల కన్పించింది. ఉద్యోగ సంక్షోభంలోని వాస్తవిక పరిస్థితిని కార్మిక భాగస్వామ్య రేటు ప్రతిబింబిస్తుంది. నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుంటే ఉపాధి కల్పనలో వృద్ధి నెమ్మదించింది. ఇది వారిని తీవ్రమైన నిరాశానిస్పృహలకు లోనుచేస్తోంది. ఉపాధి కోసం వెతకడం కూడా మానుకుంటున్నారు. మహిళల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కన్పిస్తోంది. ఎందుకంటే వారికి వేతనాలు తక్కువగా లభిస్తున్నాయి. ఉద్యోగ భద్రత లేకుండా పోతోంది.

చేసే సామర్థ్యమున్నా...చేతిలో పనేదీ ?

పనిచేయగల వయసున్న వారి సంఖ్య దేశంలో గణనీయంగా పెరుగుతున్నది. వారికి ఉపాధి చూపాల్సిన బాధ్యత పాలకులదే. అధికారిక గణాంకాల ప్రకారం 15 ఏండ్లు వయస్సు దాటిన వారు పనిచేయగలరు. దీని ప్రకారం ఈ వయస్సుకు చేరే వారి సంఖ్య ప్రతి ఏటా 1.2 కోట్ల మేర పెరుగుతుందని అంచనా. వీరిలో 50 లక్షల మంది పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అంటే ఏటా 50 లక్షల అదనపు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కానీ, గడచిన నాలుగేండ్ల కాలంలోనూ కొత్తగా వచ్చిన ఉద్యోగాలు కేవలం 50 లక్షలు మాత్రమే ! 'దేశంలో ఉపాధి కల్పన అస్థిరంగా ఉంది' అని సీఎంఐఈ అధిపతి మహేష్ వ్యాస్ అంటున్నారు. నిర్మాణ రంగంలో మార్చిలో 95.8 లక్షల మంది ఉపాధి కోల్పోయారు (7.23 కోట్ల నుండి 6.28 కోట్లకు). రిటైల్ వ్యాపార రంగంలోనూ ఇదే పరిస్థితి. ఫిబ్రవరిలో ఈ రంగంలో 7.58 కోట్ల మంది పనిచేయగా మార్చి నాటికి ఆ సంఖ్య 6.78 కోట్లకు తగ్గిపోయింది. అంటే ఒక్క నెలలో 80 లక్షల మంది వీధినపడ్డారు.

ఆశాజనకంగా వ్యవసాయరంగం

వ్యవసాయ రంగంలో మాత్రం పరిస్థితి ఆశాజనకంగానే ఉంది. అనుబంధ పౌల్ట్రీ, ప్లాంటేషన్ రంగాల నుంచి వ్యవసాయ పనులకు మళ్లుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ఆయా రంగాల నుంచి 60 లక్షల మంది పొలం పనులకు దిగుతున్నారు. మార్చిలో ఇతర రంగాల నుంచి 2.3 కోట్ల మంది వ్యవసాయం వైపు మళ్లారు. దీనివల్ల పంటల దిగుబడులు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

అదే సమయంలో కార్మికులకు మెరుగైన వేతనాలు లభించవచ్చు. ఆదాయం సరిగా లేకపోవడం, అభద్రత కారణంగా కార్మికులు పెద్ద సంఖ్యలో వ్యవసాయం వైపు చూస్తున్నారని మహేష్ వ్యాస్ చెప్పారు. వ్యవసాయం వాతావరణం, తదితర అంశాలపై ఆధారపడి ఉన్నప్పటికీ కొంత భద్రత ఉంటుందని వారు నమ్ముతున్నారు.

మొత్తంగా చూస్తే... ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. కొత్త ఉద్యోగాల కల్పన అంతంతమాత్రంగానే ఉంటోంది. అరకొర వేతనాలు, అభద్రత కారణంగా యువత అనేక ఇబ్బందులు పడుతున్నారు. మెరుగైన వేతనాల కోసం తరచూ ఉద్యోగాలు మారుతున్న వారి సంఖ్య కూడా తక్కువగా ఏమీ లేదు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తున్న అమృత్‌కాల్, అచ్ఛేదిన్ నినాదాలకు ఇది పూర్తిగా వాస్తవ దూరం.

మోడీ మళ్లీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తారు

(మొదటిపేజీ తరువాయి)

పరిణమిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీకి మళ్లీ అధికారమిస్తే భవిష్యత్తు లేకుండా చేస్తున్నదని చెప్పారు. అందువల్ల తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ఉన్న ఆ నాలుగు ఎంపీ స్థానాలను కూడా రాకుండా అడ్డుకోవాలని చెప్పారు. దేశాభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయంటూ మోడీ వ్యాఖ్యానించడాన్ని రాఘవులు ఈసందర్భంగా తప్పుపట్టారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడమే అభివృద్ధా? అని ప్రశ్నించారు. సికింద్రాబాద్, విజయవాడ రైల్వేస్టేషన్లను అమ్మేందుకే వాటిని సుందరంగా తీర్చిదిద్దుతారని ఎద్దేవా చేశారు. బ్యాంకులు, పోర్టులు, విమానాశ్రయాలను, ప్రభుత్వ రంగ సంస్థల భూములను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 2014లో అదానీ ఆస్తి రూ 7వేల కోట్లు... 2023లో అది రూ.16 లక్షల కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. ఏం కష్టం చేసి అంత సంపాదించారో చెప్పాలన్నారు. దేశాన్ని కొల్లగొట్టి సంపాదించారని చెప్పారు. భాగ్యలక్ష్మి దేవాలయ నగరం నుంచి వెంకటేశ్వర నగర్‌కు వందేభారత్ రైల్ పోతుందంటూ మోడీ చెప్పడం ద్వారా ఒక హిందూ గుడి నుంచి మరో హిందూ గుడికి ఆ రైలు పోతుందని చెప్పదలిచారని విమర్శించారు. వందే భారత్ రైలుకు హిందూ,ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా ఉండదనీ, కానీ మోడీ మాత్రం రైల్ ప్రారంభోత్సవాన్ని కూడా మతోన్మాదానికి ఉపయోగించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్ల కులాలు, మతాలకు అతీతంగా ప్రజలను ఐక్యం చేయాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. ఉభయ కమ్యూనిస్టులు క్షేత్రస్థాయిలో కలిసి ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విష సంస్కృతిని సోషల్ మీడియా వేదికగా నిలువరించాలని పిలుపునిచ్చారు. శాసనసభలో స్థానం సంపాదించాలనీ, ప్రజా సమస్యల కోసం దాన్ని ఉపయోగించాలని సూచించారు. కమ్యూనిస్టులు లేని శాసనసభ విగ్రహంలేని గుడి లాంటిదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సంఘ పరివార్ శక్తులను ఎదుర్కొనేందుకు ఐక్యతను ప్రదర్శించాలని సీపీఐ, సీపీఐ(ఎం) శ్రేణులకు రాఘవులు పిలుపునిచ్చారు.

కమ్యూనిస్టుల గడ్డ ఇది

(మొదటిపేజీ తరువాయి)

గద్దెదిం చిన చరిత్ర ఈ గడ్డదని గుర్తుచేశారు. అభ్యుదయ, ప్రగతిశీల భావజాలం ఉన్న ఇలాంటి గడ్డపై కాషాయ భావజాలానికి అవకాశమివ్వకూడదని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాల్సిన అవసరముందన్నారు. కమ్యూనిస్టులకు సీట్లు ఉన్నాయా లేవా.. వారికి భవిష్యత్ ఉందా లేదా అనేది ముఖ్యం కాదని, వారు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ ఉందా..? అనేది ఆలోచించాలని సూచించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రతిపాదించిన చరిత్ర కాంగ్రెస్‌ది కాదు.. కమ్యూనిస్టులదేనన్నారు. సమస్త సంపదకు మూలమైన అన్నింటినీ కేంద్రప్రభుత్వం కార్పొరేట్ పరం చేస్తున్నదన్నారు. ఒకే దేశం, ఒకే టాక్స్, ఒకే భాష, ఒకే మతం అని చెప్పే మోడీ.. ఒకే కులం అని ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఈ దేశంలో చాతుర్వర్ణ వ్యవస్థ మళ్లీ రావాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కోరుకుంటున్నాయని తెలిపారు. ఏ కులం వాళ్లు ఆ కులవృత్తి చేసుకోవాలని చెప్పడమే బీజేపీ సిద్ధాంతం అన్నారు. బీసీ ప్రధాని అంటున్నారు.. కానీ బీసీలకు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో అన్ని పార్టీలు కుల గణన జరగాలని చెబుతున్నా బీజేపీ ఎందుకు చేయడం లేదన్నారు. కేంద్రీకరణ కాదు.. వికేంద్రీకరణ జరగాలని ప్రతిపాదించింది కమ్యూనిస్టు పార్టీలేనన్నారు. కేసీఆర్, ఇతర ప్రాంతీయ పార్టీలు కలిసి వస్తున్నారు అంటే వారి అవసరాల కోసం, రాష్ట్రాల హక్కుల కోసమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల పోడు భూములకు పట్టాలిచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని.. 11లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ప్రజలను కష్టాల పాలు చేసి.. కన్నీళ్లు తెప్పిస్తే బీఆర్ఎస్‌పై కూడా రానున్న రోజుల్లో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కమ్యూనిస్టులు భావజాలపరంగానే కాకుండా.. భౌతిక శక్తిగా ఎదగాలన్నారు. అందుకోసం కమ్యూనిస్టుల ఐక్యత కీలకమని, అప్పుడు ఎర్రజెండాకు ఎదురే ఉండదని స్పష్టం చేశారు.

ఏఎల్ మల్లయ్య సంస్మరణ సభ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



వెనుకబడిన తరగతుల సాధికారత సంస్థ ఆధ్వర్యంలో హనుమాన్ టెక్డిలోని బీసీ సాధికారత భవన్ లో ఆదివారం ఏఎల్ మల్లయ్య సంసర్మణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎల్ మల్లయ్య చిత్రపటానికి బీసీసీఇ చైర్మెన్ ,మాజీ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్, వైస్ చైర్మెన్ ఆచార్య వినుకొండ తిరుమలి, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య భాగయ్యలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంబీసీ డెవలప్మెంట్ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, బీసీసీఇ ఇన్‌చార్జ్ ఇంద్రవెల్లి రమేష్, సంగీత గడప శ్రీహరి నారు, బీ లక్ష్మణ్, పీ గంగాధర్, రేణుక పెద్ద ఎత్తున వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఏ ఎల్ మల్లయ్య సేవలను కొనియాడారు.

లూథరన్ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

నవతెలంగాణ- బంజారాహిల్స్





లక్డికపుల్‌లోని లూథరన్ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. లూథరన్ చర్చ్ ప్యారిష్ పాస్టర్ రెవరెండ్ జీవన్ కుమార్, సహకాపరుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఏఈఎల్ సీ సెక్రటరీ చిన్నం కిషోర్ హాజరై మాట్లాడారు. రెఫరెండ్ జీవన్ కుమార్ తన సహకాపరులు చర్చికి వచ్చిన అనేక భక్తుల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ వేడుకలకు సంఘస్తులు వందలాదిగా హాజరయ్యారు

అభివృద్ధిపై బీజేపీ, కాంగ్రెస్ నేతలు చర్చకు సిద్ధమా..?

- కేసీఆర్‌ను తిట్టడానికే మోడీ వచ్చారా..?
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- గోల్నాక డివిజన్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న అభివృద్ధిపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు చర్చకు సిద్ధమా ? అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సవాల్ విసిరారు. ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలోని గోల్నాక డివిజన్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివద్ధి పనులు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరించడం లేదని ప్రధానమంత్రి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీరు ఏం అభివృద్ధి చేస్తామంటే అడ్డుపడ్డామో చెప్పాలని అన్నారు. ప్రస్తుత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంబర్ పేట ఎమ్మెల్యేగా 15 సంవత్సరాలు ఉండి అంబర్ పేటకు ఏం చేశారని.. ఇప్పుడు 4 సంవత్సరాల నుంచి కేంద్ర మంత్రిగా ఉండి ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అంబర్‌పేట లో ఎమ్మెల్యేగా ఒడినందునే కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యారని.. బీఆర్ఎస్ పార్టీకికి కృతజ్ఞతలు చెప్పాలని అన్నారు. కేవలం తెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడానికే మోడీ ఢిల్లీ నుంచి వచ్చారా? అని ప్రశ్నించారు. దేశంలో కేసీఆర్‌ను ఢీ కొట్టే నాయకుడు లేరని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు చేయడం మాని ఢిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి అభివద్ధి పనులు చేపట్టాలని బీజేపీ నాయకులకు హితవు పలికారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తు అన్ని పండుగలను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ మాత్రం మతాలు, కులాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పులిజాల గెలవయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్, బీసీ కమిషన్ సభ్యులు కిషోర్ కుమార్ గౌడ్, లింగం గౌడ్,టీ పల్లవి, కొమ్ము శ్రీను, భూపతి లక్ష్మణ్, ఆర్కే బాబు, రేడపాక రాము, నల్లగొండ నరేందర్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిని జయించిన వారితో 5కే రన్



నవతెలంగాణ- బంజారాహిల్స్

స్టార్ హాస్పిటల్స్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ వారు 5కే వాకథాన్ రన్ నిర్వహించారు. ఈ రన్‌లో కిడ్నీ వ్యాధిని జయించిన వాకితో సహా వెయ్యి మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. కిడ్నీ సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో 40 మందికి పైగా క్రానిక్ కిడ్నీ వ్యాధి నుంచి బయటపడిన వారు పాల్గొన్నారు. స్టార్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ మన్నం మాట్లాడుతూ సమయం వెచ్చించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శేషగిరిరావుకి తన హదయపూర్వక కతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఆయన భావితరానికి నిజమైన స్ఫూర్తిదాయకమన్నారు. కిడ్నీ సంరక్షణను ప్రోత్సహించే కారణానికి కమ్యూనిటీ వారి విపరీతమైన మద్దతు అవసరమన్నారు. అవయవ దానం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం కూడా చాలా ముఖ్యం అని చెప్పారు. ఇది మన కమ్యూనిటీలలో సానుభూతి, కరుణ దాతత్వం ప్రాముఖ్యతను శక్తివంతమైన రిమైండర్‌గా కూడా పనిచేస్తుందని తెలిపారు. వాకథాన్ ఈవెంట్ తర్వాత, స్టార్ హాస్పిటల్స్ ఉచిత ఆరోగ్య పరీక్షలు అందించడం అభినందనీయమన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించుకుని రోగ నిర్ధారణ జరిగిన తర్వాత వారికి 50 శాతం రాయితీతో వైద్యాన్ని అందిస్తామని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్స్ ఎండీ, డాక్టర్ గోపీచంద్ మన్నం, జాయింట్ ఎండీ డాక్టర్ రమేష్ గూడపాటి,రిటైర్డ్ డీసీపీ బద్రీనాథ్ ఆర్ఎస్‌వి, తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈశ్వరగిరి, డాక్టర్ గందె శ్రీధర్, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ ఇతర వైద్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శతాధిక వద్ధుడు అప్పసాని శేషగిరిరావును స్టార్ హాస్పిటల్స్ ఘనంగా సన్మానించింది.

ముషీరాబాద్ అభివృద్ధి ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది



- ఎమ్మెల్యే ముఠా గోపాల్
- పార్సిగుట్టలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ ముషీరాబాద్

ముషీరాబాద్‌లోగతంలో ఏ ఎమ్మెల్యే చేయనంత అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఆ ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందని స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్‌లోని పార్సిగుట్ట వద్ద గల ఎస్ఎస్ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు కె.నర్సింగ్ ప్రసాద్, మాజీ అధ్యక్షుడు అజయ్ ముదిరాజు సభాధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ముషీరాబాద్ లోని ఆదర్శకాలనీలో గత 35 ఏండ్ల కచ్చానాలా సమస్యను ఆ ప్రాంతానికి 44 సార్లు వెళ్లి శాశ్వత పరిష్కారం చేశామన్నారు. నాగమయ్యకుంట, పద్మాకాలనీలో వరదనీటి సమస్యను పరిష్కరించేందుకు సుమారు కోట్ల వ్యయంతో కొత్తగా నాలాల పునర్ నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు. రోడ్లు ఆధునీకరించి ప్రజల రాకపోకలకు సులభతరం చేశామన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల బలం, ప్రజల అండతో బలమైనశక్తిగా మారిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తాను రాంనగర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, కానీ కొంతమంది స్వార్థపరులు తనను ఓడించేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు. వారికి రాంనగర్ నుంచే తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఐక్యంగా పనిచేస్తూ బీఆర్ఎస్‌ను తిరుగు లేని శక్తిగా తీర్చిదిద్దాలని సూచించారు. అంతకు ముందు పార్టీ జెండాను పార్శీగుట్ట చౌరస్తాలో ఆవిష్కరించారు. అనంతరం బ్యాండు మేళాలు, డీజే పాటలతో కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమ్మేళనానికి ర్యాలీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నగర నాయకుడు ముఠా జైసింహ, గ్రేటర్ సీనియర్ నాయకుడు టి. సోమన్, ముషీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముఠా పద్మనరేష్, టి.రవీందర్, డివిజన్ సీనియర్ నాయకులు డి.శివముదిరాజ్, ధీన్దయాల్ రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు బిక్షపతియాదవ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, ఎం.డి.మోహన్, జి.రాజు, బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు, నాయకులు గోవింద్, ముచ్చకూర్తి. ప్రభాకర్, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) - సీపీఐ సమావేశ స్వాగత ఫ్లెక్సీ..

నవతెలంగాణ-హైదరాబాద్

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన సీపీఐ(ఎం) - సీపీఐ ఉమ్మడి సమావేశానికి నాయకులు మోజంజాహి మార్కెట్ చౌరస్తాలో స్వాగత ఫ్లెక్సీలు దారిపొడువునా ఏర్పాటు చేశారు. లాల్ జెండాలతో ఉమ్మడి కార్యకర్తలు నాగేశ్వర్, స్టాలిన్, శ్రీనివాస్, కళ్యాణ్, నాగరాజ్, కృష్ణ తదితరులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో స్వాగతం పలికారు. సమావేశానికి సీపీఐ(ఎం) సౌత్ కమిటీ ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట, సంతోష్ నగర్, చార్మినార్, ఫలక్‌నుమా, బహదూర్‌పుర, మలక్‌పేట్, జియాగూడ, కార్వాన్, గోషామహల్ జోన్ ప్రాంతాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.





ఉత్సాహంగా సైక్లోథాన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అమీర్‌పేట్‌లోని యోద డయాగ్నస్టిక్ ఆధ్వర్యంలో ఆదివారం సైక్లోథాన్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగిం ది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బైస్కిల్ క్లబ్ సభ్యులతో పాటు సంస్థ ఉద్యోగు లు, సిబ్బంది పాల్గొన్నారు. 22 కిలోమీటర్ల మేర సాగిన ఈ సైక్లోథాన్‌ను డయాగ్నస్టిక్ సంస్థ చైర్మెన్ కంచర్ల సుధాకర్ జెండా ఊపి ప్రారంభించారు. అమీర్‌పేట్ నుంచి బేగంపేట, సోమాజిగూడ, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు మీదుగా సైక్లోథాన్ కొనసాగింది. బైస్కిల్ క్లబ్ మెంబర్లతో పాటు సంస్థ ఉద్యోగులు 200 మందికి పైగా పాల్గొన్నారు. సంస్థ చైర్మెన్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలని, శరీరానికి అవసరమైన ఆహార పదార్థాలను తీసుకోవడంతో పాటు శారీరక వ్యాయామం,యోగ తప్పని సరిగా చేయాలన్నారు. ఆరోగ్యంపై అందరికీ అవగాహన కల్పించేందుకు తాము ఈ సైక్లోథాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బైస్కిల్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, సంస్థ ఎండీలు రఘు, వెంకట్, గౌతం, సీవోవో డాక్టర్ కిరణ్‌కుమార్, ల్యాబ్ డైరెక్టర్ మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగా, స్పీచ్ థెరపీతో పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులకు ఉపశమనం

- డాక్టర్ రుక్మిణి

నవతెలంగాణ-బంజారాహిల్స్



పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారికి సాధారణ వైద్యంతో పాటు యోగా థెరపి, స్పీచ్ థెరపీలతో మంచి ఫలితాలు వస్తున్నాయని డాక్టర్ రుక్మిణి తెలిపారు. ప్రపంచ పార్కిన్సన్ డేను పురస్కరించుకొని పార్కిన్సన్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్, సిటీ న్యూరో సెంటర్ సంయుక్తంగా బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని సిటీ న్యూరో ఆస్పత్రిలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ప్రతి వెయ్యి మందిలో ఒకరికి పార్కిన్సన్ వ్యాధి తీవ్రం అవుతుందని, వారికి సరైన వైద్యం అందిస్తే నయమవుతున్నదని చెప్పారు. ఈ వ్యాధి వచ్చిన వారిలో కొంత మందికి మందులతో తగ్గితే, మరి కొందరికి సర్జికల్ శస్త్ర చికిత్సల వల్ల వైద్యం చేయాల్సి వస్తున్నదని తెలిపారు. వీటికి తోడు యోగా థెరపి, స్పీచ్ థెరపిల వల్ల కూడా మంచి ప్రయోజనాలున్నాయన్నారు. పార్కిన్సన్ వ్యాధికి గురైన వారు ఒంటరిగా ఉండటం వల్ల మానసిక స్థితి కూడా దెబ్బతింటున్నదని అలాంటి వారి కోసం పార్కిన్సన్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ సంస్థ తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ సంస్థ ద్వారా ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో ఉచితంగా యోగా థెరపీ, స్పీచ్ థెరపి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వ్యాధికి గురైన వారు ఈ సంస్థ సేవలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా రోగులతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజేష్, రూపం, సాయి దీపక్, శశి, సందీప్, ప్రసాద్, యోగా మాస్టర్ రమేష్, శ్రీదేవి, స్పీచ్ థెరపిస్ట్ పుష్పవల్లి తదితరులు పాల్గొన్నారు.

సైకాలజిస్టుల కౌన్సిల్ ఏర్పాటు చేయాలి



- తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సైకాలజిస్టులకు ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హిమాయత్ నగర్ లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ లో అసోసియేషన్ రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా సైకాలజిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ నాయకులు నాయకత్వ లక్షణాలను మరింత మెరుగుపరుచుకుని సమాజానికి చేరువ కావాల్సిన అవసరముందన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి సైకాలజిస్టులు ముందుండి తమ సత్తా చాటాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలోని సైకాలజిస్టులందరూ సంఘటితంగా పోరాటం చేస్తే సైకాలజిస్టుల కౌన్సిల్ ఏర్పాటు సాధ్యమవుతుందన్నారు. ప్రతీ సైకాలజిస్ట్ నాయకత్వ లక్షణాలతో ఒక శక్తిగా ఎదగాలని ఇందుకు సంఘానికి దిన చర్యలో కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు. ఇది తమ ఎదుగుదలకు తోడ్పడుతుందని సైకాలజిస్టులకు సూచించారు. సమజాంలో పెట్రేగిపోతున్న విపరీత ధోరణులపై వెంటనే ప్రతిఒక్క సైకాలజిస్ట్ స్పందించాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ వై.శివరామప్రసాద్, కార్యదర్శిగా దేదీప్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా అలియా పర్వీన్, కార్యదర్శిగా రాజు ఆచార్యలను ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జె.బాలసుబ్రహ్మణ్యం, మోహన్ దేశ్ పాండే, వైదేహి, వనజా, సంతోష్ కుమార్, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

మానికేశ్వరినగర్‌లో ఆస్పత్రి నిర్మించాలి

నవతెలంగాణ-ఓయూ



మానికేశ్వరి నగర్‌లో భవిష్యత్ తరానికి హాస్పిటల్ నిర్మిద్దామని మనికేశ్వరి నగర్ అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 5వ రోజుకు చేరుకున్నాయి. నిరాహార దీక్షలో మాణికేశ్వరి నగర్ మ్యారేజ్ సొసైటీ కె. వెంకటేశ్వర రావు, బోదాసు యాదగిరి, గుర్రం వెంకటేష్, జి. నర్సింహ , ఓర్సు కృష్ణ,జి. యాదయ్యా, ఈ. తిరుపతి , ఓ.కృష్ణ , ఎస్.సత్యనారాయణ, ఓర్సు ప్రసాద్,బి. నాగరాజు ,జి. మల్లేష్ , యు.శ్రీను, ఎస్.శ్రీనివాస్ , పి.మల్లేష్ ,కాసిం , ఉపేందర్ ,లు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న వారికి మాణికేశ్వరి నగర్ అఖిలపక్షం తరపున బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగ అధ్యక్షులు హరి పూలమాలలు వేసి దీక్షలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దమనిషి వేముల మల్లేషు, ఏసీ నరసింహ, ఆలకుంట లింగయ్య , వేముల శ్రీనివాసు, టీడీపీ తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్ కుమార్ , ఓర్సు శేకర్, బీజేపీ నర్సింహ , అయ్యప్ప రెడ్డి, బీజేపీ, కాంగ్రెస్ బొదాసు నర్సింహ, బస్తి వాసులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-సిటీబ్యూరో



స్వరూప్ సేవ సంస్థాన్ నేతృత్వంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం గాంధీజ్ఞాన మందిర్ యోగా కేంద్రం, శ్రీ అజిత్ పార్శ్వ యువ అండ్ జూనియర్ సంఘటన్ సంయుక్తంగా స్వరూప్ సేవ సంస్థాన్ నేతృత్వంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో దాదాపు 300లకుపైగా హాజరై వైద్యప రీక్షలు చేయించుకున్నారు. తన తల్లి శాంతాబాయ్ బాఫ్నా రెండో వర్ధంతి నేపథ్యంలో కోఠీలోని గాంధీ జ్ఞాన మందిర్‌లో మెగా వైద్యం శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆ సంస్థ వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త పదమ్ చంద్ బఫ్నా తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వైద్య శిబిరం కొనసాగిందన్నారు.న మహావీర్ ఆస్పత్రి, సాధురామ్ ఐ ఆస్పత్రి(లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్) డాక్టర్లు పాల్గొన్నారని తెలిపారు. ఐ, డెంటల్‌తోపాటు ఫిజియోథెరిఫీ, పీడియాట్రిసియన్, జనరల్ ఫిజీషియన్లు, గైనాకాలజిస్ట్, ఆర్థోపెడిక్, కార్డియాకు సంబంధించిన వైద్య పరీక్షలు చేశారన్నారు. అవసరమైన వారికి ఈసీజీ, 2డీ ఎకో, బీఎండీ, ఆర్‌బీఎస్, బీపీ చెకప్ చేశామన్నారు. ఉచితంగా మందులను అందజేశామని తెలి పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశీష్ జైన్‌తోపాటు కస్వీ నర్సు షిల్‌కుమార్ జైన్, రితేష్ ముత్త, నిషాంత్ సమ్దారియా, ప్రణయ్‌తోపాటు కాలనీవాసులు, అపార్టుమెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కోఠిలోని సుల్తాన్ బజార్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయనకు ప్రేమ్ కుమార్ దుత్, నాగరాజు గుప్తా, శివ, అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. **నవతెలంగాణ -సుల్తాన్ బజార్**

గ్రూపు రాజకీయాలు లేకుండా అధిష్టానం దృష్టి సారించాలి

- కార్పొరేటర్ దూసరి లావణ్య

నవతెలంగాణ-అంబర్‌పేట



ఆత్మీయ సమ్మేళనాలంటే ఒకే వర్గాన్ని పిలిచి సమావేశం ఏర్పాటు చేసుకోవడమా అని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. డివిజన్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరిగిన విష యం తెలిసిందే. అయితే ఈ సమ్మేళనానికి తనకు ఆహ్వానం అందలేదనిగోల్నాక డివిజన్ కార్పొరేటర్ మండిపడ్డారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. స్థానిక కార్పొరేటర్ సమావేశానికి రాకపోతే మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఆత్మీయ సమ్మేళన ఇన్‌చార్జ్ దాసోజు శ్రవణ్ కార్పొరేటర్ లేకుండానే సభను నిర్వహించారని.. బీసీ కార్పొరేటర్ కి ఇంతటి అవమానమా? అని ప్రశ్నించారు. కార్పొరేటర్‌ను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతీ సమావేశంలో, కార్యక్రమాలలో ఎమ్మెల్యే నోటికొచ్చినట్టు మాట్లాడారని.. కార్యకర్తల ముందు కాలనీవాసుల ముందు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. డివిజన్లో ఏ సమావేశం జరిగినా తెలుపకపోవడం, ఎమ్మెల్యే ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో రానున్న రోజుల్లో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఒంటెద్దు పోకడలు వద్దని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసినా ఇక్కడి ఎమ్మెల్యే మాట కాదని కార్యకర్తలు నాయకులు పార్టీకి దూరంగా ఉంటు న్నారన్నారు. ఇప్పటికైనా అధిష్టానం అంబర్ పేట నియోజకవర్గంలోని నాయకులను అందర్నీ ఏకతాటిపైకి తీసుకురా వాలని కోరారు. లేకపోతే రానున్న ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పార్టీ, ప్రజల కోసమే పని చేస్తున్నామని, పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా దాన్ని దిగ్విజయంగా విజయవంతం చేస్తున్నామని తెలి పారు. కొంతమంది కావాలని పార్టీలో సమస్యలు సృష్టిం చాలని చూస్తున్నారని.. ఇప్పటికైనా అందరము కలిసిక ట్టుగా ఉంటే రాబోయే ఎన్నికల్లో అంబర్ పేట నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు సునాయస మవుతుం దన్నారు. ఇలానే గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. అంబర్ పేట నియోజకవర్గం లో గ్రూపు రాజకీయాలు లేకుండా మంత్రి కేటీఆర్, అధిష్టానం దృష్టి సారించాలని కోరారు.

ఫూలే జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మెన్‌గా మోదీ రాందేవ్

నవతెలంగాణ - అడిక్‌మెట్



రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న నిర్వహించే మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మెన్ గా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మోదీ రాందేవ్‌ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఎంపిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు.




ఓయూలో రాంజీ గోండ్ వర్ధంతి

నవతెలంగాణ-ఓయూ

చరిత్ర పుటలో లిఖించని, స్వయంపాలనాకు జల్, జంగల్, జమిన్ నినాదంతో మొదటి స్వాతంత్ర్య పోరాటానికి సమకాలినంగా తెలంగాణ ప్రాంతంలో పోరాటం చేసి మర్రి చెట్టు ఊడలకు వేలాడదీయబడిన సమర యోధుడు రాంజీ గోండ్ అని ఆదివాసీ విద్యార్థులు పేర్కొన్నారు. ఆదివారం రాంజీ గోండ్ 163వ వర్ధంతిని పురస్కరించుకొని ఓయూలో ఆయనకు ఆదివాసీ స్టూడెంట్ ఫోరమ్ నాయకులు, ఆదివాసీ పరిశోధన విద్యార్థులు, వివిధ సంఘాల విద్యార్థి నాయకులు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ స్టూడెంట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు భట్ట వెంకటేశ్వర్లు మాట్లాడుతు రాంజీ గోండ్ ఆశయాలను, పోరాట స్ఫూర్తి, ప్రాణత్యాగం ఈ సమాజానికి ప్రేరణనిస్తుందన్నారు. అదే విధంగా ఇటువంటి చరిత్ర లిఖించని వీరుల జీవిత చరిత్రలను ప్రస్తుత సమాజానికి తెలపవలసిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆదివాసీ పర్ధన్, సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్రా గంగారాం, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్, ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి, ఉస్మానియా పీహెచ్‌డీ స్కాలర్స్, ఏఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మీసాల శంకర్

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలంగాణ భవన్ లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో పోల నిరంజన్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుకుగా పనిచేస్తూ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై పూర్తి పట్టు సాధించినప్పటికీ ఉద్యమ సంస్థ అనుభవాన్ని రాజకీయ పార్టీతో జోడించాలని భావించి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు తెలిపారు.

కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన స్కేలర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్


దేశంలో అత్యంత వేగంగా వద్ధి చెందుతున్న స్టార్టప్స్‌లో ఒకట్మైన స్కేలర్ (ఇంటర్వ్యూ బిట్ సంస్థ) నాలుగు సంవత్సరాల రెసిడెన్షియల్ అండర్ గ్రాడ్యుయేట్ కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రామ్‌ను తమ స్కేలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కింద ప్రారంభించినట్టు ఆ సంస్థ కో-ఫౌండర్ అభిమన్యు సక్సేనా ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.మెషీన్ లెర్నింగ్, డాటా సైన్స్, ఏఐ, స్వల్ప కాలపు అప్‌స్కిల్లింగ్ కోర్సులను గత నాలుగు సంవత్సరా లుగా స్కేలర్ అందిస్తున్నదన్నారు.వీటి ద్వారా వేలాది మంది యువ ప్రొఫెషనల్స్ తమ కెరీర్‌లను మెరుగుపరు చుకున్నారన్నారు. దేశంలో ప్రస్తుతం నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ సీఎస్ ప్రోగ్రామ్‌లు అందిస్తున్న ఫలితాల కంటే మెరుగైన ఫలితాలను తాము అందిస్తున్నామన్నారు. స్కేలర్, వరల్డ్‌లో ప్రతీ విద్యార్థి వ్యక్తికరించిన మెంటార్‌ను పొందు తారన్నారు. వీరు ప్రతినెలా విద్యార్థులతో గడపడంతో పాటుగా వారి కెరీర్ తీర్చిదిద్దుతారన్నారు.అలాగే విద్యార్థుల ఆలోచనా ధోరణి సైతం మెరుగుపరుస్తారన్నారు. వీరికి బ్యాచ్ సక్సెస్ మేనేజర్లు మద్దతు అందించడం వల్ల ఏ ఒక్క విద్యార్థి వెనుకబడలేదనే భరోసా కలిగి ఉంటారని ఆయన పేర్కొన్నారు.



షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ తరుపున రంజాన్ మాసం సందర్భంగా దావత్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సయ్యద్ శాజాది (నేషనల్ మైనార్టీ కమీషన్ మెంబర్), బీజేపీ తెలంగాణ మైనారిటీ మోర్చా ప్రెసిడెంట్ అఫ్సర్ పాషా, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, జనరల్ సెక్రెటరీ (ఏఐఎంఐఎం) బదురుద్దీన్, సమీర్ వలీ అల్లాహ్ (హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ ప్రెసిడెంట్,) తదితరులు విచ్చేశారు. షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ నేషనల్ ప్రెసిడెంట్ షబ్బీర్ అలీ మీర్జా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అబిద్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ హిదయత్ అలి మీర్జా సెక్రటరీ సయ్యద్ షకీల్ హైదర్, సయ్యద్ హైదర్ హుస్సేన్ నాక్వీల ఆధర్యంలో కార్యక్రమం జరిగింది. **నవతెలంగాణ-సిటీబ్యూరో**

'వంజరీలు రాజకీయంగా ఎదగాలి'

నవతెలంగాణ-అంబర్ పేట



వంజరీ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రకాలుగా ఎదగాలని, నామినేటెడ్ పోస్టులలో వారికి ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని అంబర్ పేట వంజరి సంఘం అధ్యక్షులు లవంగు ఆంజనేయులు అన్నా రు. ఆదివారం అంబర్‌పేట వంజరి సంఘ సభ్యుల సమావేశము న్యూ పటేల్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో కుల సభ్యులు అందరూ ఏకగ్రీవంగా అధ్యక్షులుగా లవంగు ఆంజనేయులును, ప్రధాన కార్యదర్శిగా డోరే గంగారాజును, కోశాధికారిగా వారే బాలకష్ణను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వంజరి నాగరాజును ఎన్నుకున్నారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని నిర్ణయం తీసుకున్నారు. లవంగు ఆంజనేయులు మాట్లా డుతూ వంజరి కులాస్తులకి వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వాలని, కేంద్రంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టు లను ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఆనంతుల అనిల్ కుమార్, కరిపే మల్లేశం, బానుక ప్రకాష్, కరిపే చందు, వీరేశం, జొన్నక్ మోహన్ రాజు, కల్య నర్సింగా రావు, ఎంకే రాజు,వారే రఘువెంద్ర, ప్రభాకర్, వై.అశోక్, మధు, మనంతుల వెంకటేష్,సటికే రాజు తదితరులు పాల్గొన్నారు.

జామియా మసీద్‌లో ఎమ్మెల్యే రంజాన్ తోఫా పంపిణీ

నవతెలంగాణ-కాప్రా



కాప్రా డివిజన్‌లోని జామియా మసీద్‌లో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై తోఫాను ముస్లిం సోదరులకు అందజేశారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు, బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం. కే. బద్రుద్దీన్, బీఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు సుడుగు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, నాయకులు మల్లేష్ వంశరాజ్, శ్రీనివాస్, వస్త్రాల వెంకటేష్, ముస్లిం సోదరులు, కాజా పట్వారి, సలీం బాయ్, బబ్బులు బాయ్, రఫిక్ బాయ్, గౌస్ బాయ్, చాంద్ భాయ్, ముస్లిం సోదరులు ,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సమస్య లేకుండా కృషి చేస్తా

- కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



విద్యుత్ సమస్య లేకుండా కృషి చేస్తానని కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో ప్రగతి ఎంక్లేవ్ లో 63 కెవి ట్రాన్స్ఫార్మర్స్‌ను వారు ప్రారంభించారు.

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- జిట్ట క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడా కారులకు అధిక ప్రాధాన్యతనిస్తోందని, రాష్ట్రం క్రీడలకు నిలయంగా మారిందని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు సహకారం అందిస్తామని అన్నారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 27వ డివిజన్ కార్పొరేటర్ జిట్ట శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రీన్ వ్యూ క్రికెట్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన జిట్ట క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం కాసేపు క్రికెట్ ఆడి అక్కడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య క్రీడా నిర్వాహకులు కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి, శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు. బీఆర్ఎస్ జేఎమ్‌సీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతికి రావాలని మంత్రికి ఆహ్వానం

అంబేద్కర్ జయంతికి రావాలని కోరుతూ జవహర్‌నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు. ఆదివారం మంత్రిని వారి నివాసంలో మహనీయుల కమిటీ సభ్యులు కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరు స్వేచ్ఛాజీవులుగా బతుకున్నామని అన్నారు. మహార్యాలీ, బహిరంగ సభకు, జయంతి ఉత్సవాలకు వస్తా



నని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కొండల్ ముదిరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు పరుశురాం, బూడిద వెంకటేష్, శ్రీనివాస్, ఉపేందర్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జిగా మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్



బీఆర్ఎస్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మర్రి రాజశేఖర్ రెడ్డిని పార్టీ అదిష్టానం నియమించింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అకాల మరణంతో నియోజకవర్గానికి ఇన్‌చార్జి లేకపోవడంతో నెలరోజులుగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా పనిచేశారు. అయితే ఆదివారం సీఎం కేసీఆర్.. మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జిగా ఉన్న మరి రాజశేఖర్ రెడ్డికి కంటోన్మెంట్ నియోజకవర్గ బాధ్యతల కూడా అదనంగా అప్పజె ప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో సక్రమంగా అమలుకావడం లేదనే దృష్ట్యా ఆత్మీయ సమ్మేళనాలతో పాటు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణ, నియోజకవర్గాలకు బాధ్యులుగా వారు కొనసాగుతారని సమాచారం.

ఎన్టీఆర్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా



మీర్‌పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో తాగునీరు, డ్రయినేజీ, ఇతర స్థానిక సమస్యల నిమిత్తం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆదివారం పర్యటించారు. కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ.. కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి , జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ ముందు ముందు కూడా తన నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ సెక్రటరీ మధు, స్థానిక నాయకులు వాసు, భీష్మ, లైన్ మెన్ నవీన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్ని పండుగలను గొప్పగా నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లు అందజేత

నవతెలంగాణ-కంటోన్మెంట్



అన్ని పండుగలను గొప్పగా నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ముస్లీం లకు ప్రభుత్వం ప్రతి ఏటా అందించే రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే రంజాన్ సందర్భంగా పేద ముస్లీంలకు నూతన దుస్తులను పంపిణీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగకు పేద క్రిస్టియన్‌లకు, బతుకమ్మ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. రంజాన్ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ నెల 12 వ తేదీన ఎల్‌బీ స్టేడియంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందుకు సీఎం కేసీఆర్ హాజరవుతారని చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని 6 డివిజన్‌లలో కూడా ఇఫ్తార్ విందు లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు ఉండేవి కాదని పేర్కొన్నారు. అంతేకాకుండా మసీదులు, గ్రేవ్ యార్డ్ (కబరస్తాన్) ల అభివద్ధి కి కూడా పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్, ముస్లీం నాయకులు ఖలీల్, యాసిన్, ఫహీం, నోమాద్దిన్, అష్రఫ్, అఖిల్, అబ్బాస్ పాల్గొన్నారు.

గాంధీ కాలనీలో మన్నె క్రిశాంక్ బస్తీ నిద్ర



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత మూడు వారాలుగా తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్ చేపడుతున్న బస్తీ నిద్ర కార్యక్రమాన్ని శనివారం రాత్రి కంటోన్మెంట్ బోర్డు 4వ వార్డు గాంధీ కాలనీలో చేశారు. ఇది 3వ బస్తీ నిద్ర కార్యక్రమం. అందులో భాగంగా స్థానికల నుంచి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది స్థానికులు పాల్గొని సమస్యలను క్రిశాంక్‌కు చెప్పారు. ప్రధానంగా - ఆలయ ప్రాంగణం దగ్గర భక్తులు పూజ, ఉత్సవాలు జరుపుకోవడానికి అనుమతించడం లేదని, జేఎస్ఎస్ యూఆర్ఎం హౌసింగ్ సొసైటీ ద్వారా నిర్మాణమైన ఈ ప్రాంతంలో 160 మంది స్థానికులకు విద్యుత్ శాఖ వారి పేరు మీద విద్యుత్ మీటర్లను ఇవ్వలేదని స్థానికులు తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు నుంచి ఐదు రోజులకు ఒకసారి తాగునీరు వస్తుందని కూడా గాంధీనగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. క్రిశాంక్ స్పందించి సమస్యలను సత్వరమే పరిష్కారం కోసం అధికారుల దష్టికి తీసుకుపోతామని తెలిపారు. అలాగే బస్తీలో శ్రీ శ్రీ కట్ట మైసమ్మ ఆలయ కమాన్ నిర్మాణం జరుగుతున్న దష్ట్యా తన వంతుగా సొంత నిధులు నుంచి లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించి అక్కడే చెక్కు రాసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.రాజేందర్, ఎండి ఇస్మాయిల్, బీ ప్రభాకర్, సాయి, డీ విజయ్, ఏ హరిబాబు, నర్సింగ్ రావు, మోని, రఘు తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాల సమ్మేళనం తెలంగాణ

- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

సర్వ మతాల సమ్మేళనంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్ మజీద్ వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అంటే భిన్న మతాల, కులాల, వర్గాల కలయిక అని, భిన్నత్వంలో ఏకత్వం గా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో సర్వ మతాలను గౌరవిస్తూ వారి అభివృద్ధికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. ముస్లిం సోదరి, సోదరులకు నూతన వస్త్రాలను రంజాన్ తోఫా అందజేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గం పరిధి లోని అందరూ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. పండుగలు మానవ జీవన స్రవంతిలో భాగమైన సాంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేందుకు దోహదపడతాయని అన్నారు. రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోదాస్ లక్ష్మీనా రాయణ, రఘు, పీఆర్ ప్రవీణ్, శ్రావణ్, రమణ, రాములు, మైనార్టీ నాయకులు బాసిత్ ఖాన్, జాకీర్ అలీ, చాంద్ పాషా, ఉమర్, ఆఫీస్, షరీఫ్, నోమాన్, జహంగీర్, అహ్మద్ ఫయాజ్, అనాజ్, మస్తాన్, బురాన్, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా : కాప్రా డివిజన్ లోని వంపుగుడ ప్రభుత్వ పాఠశాల సమీపంలో జెమ్ కేర్ పౌలోమి హాస్పిటల్ వారి సౌజన్యంతో పడమటి మల్లారెడ్డి, సంతోష్ కుమార్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి



ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు, బీఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు సుడుగు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, పార్టీ ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం. కే. బద్రుద్దీన్, నాయకులు మల్లేష్ వంశరాజ్, శ్రీనివాస్, వస్త్రాల వెంకటేష్, మల్లారెడ్డి, బాబు రావు, గణేష్ , శివకుమార్, సాయిరాం ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా కనకరాజ్ గౌడ్



నవతెలంగాణ-కాప్రా

మహాత్మా జ్యోతిరావు పూలే 179వ జయంతి ఉత్సవాలను ఏప్రిల్ 11న రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో పూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి, కాళోజీ అవార్డ్ గ్రహీత కనకరాజ్ గౌడ్‌ను నియ మించారు. అనంతరం మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్,కార్పొరేటర్ బొం తు శ్రీదేవి కనకరాజ్ గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. బీఆర్ ఎస్ నాయకులు నాగిళ్ళ బాలరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ప్రభు గౌడ్, రాజు వంశరాజ్, సంపత్, రాజు గౌడ్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కుషాయిగూడ, సజన తెలంగాణ తల సేమియా బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కుషాయిగూడ లైన్స్ హాస్పిటల్ చైర్మెన్ కొత్త రామారావు, కే.మధుసూదన్ రెడ్డి, కే.రవిశంకర్ రాజు, డి, రామచందర్, పురుషోత్తం రావు, గోపి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా



మానవాళికి శాంతి సందేశం అందించేందుకు, సత్యం గొప్పతనాన్ని వివరించేందుకు క్రీస్తు తిరిగివచ్చిన పర్వదినం ఈస్టర్ అని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజీ కాలనీలోనీ సన్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ చర్చి, ఐజీ కాలనీ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జెండాలు ఊపినట్టు కాదు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం ముఖ్యం అన్నారు. రాజకీయ నాయకులు త్యాగం చేస్తేనే ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకొని పొగలమన్నారు. ఇతర రాష్ట్రాల్లోని కొన్ని చోట్ల ప్రజలు ఊచకోతకు గురవుతున్నారని అందుకే మనల్ని మనం రక్షించుకోవాలన్నారు. సన్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ గోళ్లరి చక్రిపాల్, వెంకటేష్, బీఎల్ఆర్ చారిటబుట్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే విగ్రహాలు ఏర్పాటు చేస్తాం

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని సీబీఎస్ కాలనిలోని వాంబే గహాలలో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే విగ్రహాలు ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. ఆదివారం ఆయన ఆ కాలనీలో పర్యటించి విగ్రహాలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇందుకుగాను అంబేద్కర్, బాబు జగ్గివన్ రామ్, జ్యోతి రావు పులే విగ్రహ ఏర్పాటుకి ఎంఎస్ఎస్ఓ చైర్మెన్ మైనంపల్లి రోహిత్ బాబు రూ.2.20 లక్షల చెక్కును కమిటీ సభ్యులు రాంచందర్ మాదిగకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, సతిష్ కుమార్, గోకుల్ కుమార్, చెన్నరెడ్డి, గోపినాథ్, బాలకృష్ణ గుప్త, గంగాధరి కృష్ణ, పీఎస్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శిఖారా టీ బార్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాదరణతోనే వ్యాపారాభివృద్ధి జరుగుతుందని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. 135 డివిజన్ వెంకటాపురం గొల్లగూడ కమాన్ దగ్గర శిఖారా టీ బార్‌ను శాసనసభ్యుడు హనుమంతరావు, స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, నిర్వాహకులుమల్లేష్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. వినియోగదారుల నమ్మకం, సంతృప్తి పొందినప్పుడే ఏ వ్యాపారమైనా ఆదరణ పొంది సజావుగా సాగుతుందని ఎమ్మెల్యే అన్నారు. డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ సీనియర్ నాయకులు కిషోర్ గౌడ్, మల్లెల శివ, రఘునాథ్ సంతోష్, శ్రీధర్



ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమంలో ముందుంటా

- నెమలి అనిల్



నవతెలంగాణ-నాచారం

ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమంలో ముందుంటానని నెమలి సురేష్ ఫౌండేషన్ చైర్మెన్ నెమలి అనిల్ అన్నారు. ఆదివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ టౌన్‌షిప్‌లో చిల్డ్రన్స్ పార్క్ ఓపెన్ జిమ్ నిర్మాణాన్ని ఆయన తన సొంత నిధులు రూ. ఐదు లక్షలతో చేపట్టారు. దివంగత నాచారం మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ తల్లి మల్లమ్మ, నెమలి అనిల్ తల్లి మణెమ్మ, అన్న నెమలి శ్రావణ్, తమ్ముడు నెమలి సందీప్‌తో కలిసి చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్‌ను వారు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దివంగత తండ్రి నెమలి సురేష్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునేందుకు తన వంతు సహాయాన్ని అందించేందుకు ఎప్పుడు ముందుంటానని అన్నారు. జనప్రియ టౌన్‌షిప్ అభివద్ధిలో కార్పొరేటర్‌గా నెమలి సురేష్ చేపట్టిన అభివృద్ధి ఆనవాళ్లు నేటికీ ప్రజల కండ్ల ముందు కనిపిస్తుంన్నాయని గుర్తు చేశారు. తండ్రి ఆశయాన్ని ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు తనయుడిగా తన వంతు బాధ్యత చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్‌ను సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పిల్లలకు అందుబాటులోకి తీసుకువచ్చి పెద్దలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం పట్ల చిన్నారులు, జనప్రియ టౌన్‌షిప్ ప్రజానీకం సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిన్న వయసులో తండ్రి ఆశయం సాధన కోసం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజల ఆశీస్సులు స్వీకరిస్తున్న నెమలి అనిల్ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచి పేద ప్రజల అభ్యున్నతకు కృషి చేయాలని జనప్రియ టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమన్నారాయణ కొనియాడారు. అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులు ఆంతోనీ చిన్నప్ప, సహాయ కార్యదర్శి సురేష్ కుమార్, కోశాధికారి మురళీకృష్ణ, టెంపుల్ చైర్మెన్ ఉమామహేశ్వరరావు, సూర్యచంద్ర యూత్ క్లబ్, నెమలి సురేష్ ఫౌండేషన్ ప్రతినిధులు మోహన్, నవీన్, మల్లికార్జున్, హరి, మహేష్, పవన్, రఘు, సాయి, టౌన్‌షిప్ వాసులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-కంటోన్మెంట్



టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ చేసి రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటం అడుతుందని వైఎస్ఆర్టీపీ కంటోన్మెంట్ కన్వీనర్ ఎం రవికుమార్ ఆరోపించారు. వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వై ఎస్ ఆర్ షర్మిల ఆదేశాల మేరకు మర్డ్ ఫోర్ట్ హాల్‌లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణలోని నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టీసేవ్ పేరుతో ఆందోళన కార్యక్రమాలు వారం రోజులపాటు నియోజకవర్గంలో చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Guvvala Lavanya D/o Guvvala Siva Raj, aged about 20 years, Occ: Student, R/o H.No. 12-1-616/66, Ravinder Nagar, Asif Nagar, Hyd, T.S.

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
IA No. of 2023
IN
IA No. 1098 of 2019
IN
O.S. No. 474 of 2018

Guvvala Lavanya ...Petitioner/Plaintiff
AND
Guvvala Shiv Raj ...Respondent/Defendant

To
Guvvala Shiv Raj S/o Late G. Shiva Lingam, aged about 52 years, Occ: Business, R/o H.No. 11-1-888/A, Afzal Sagar, Mallepally, Hyderabad, T.S..

The above named Petitioner/Plaintiff has filed suit for Partition separate position U/S 26 & O-7, R-1 of C.P.C, the above case is posted on 14-04-2023 for your appearance. Hence are hereby required to you appear in person or through your Counsel on the above said date by 10:30 am before the above said Hon'ble Court filing which the above matter will be heard and deciding accordingly.

(By orders of the Hon'ble Court)
MOHAMMED SHAKEEL
ADVOCATE
PHONE No. 8106171696

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Guvvala Lavanya D/o Guvvala Siva Raj, aged about 20 years, Occ: Student, R/o H.No. 12-1-616/66, Ravinder Nagar, Asif Nagar, Hyd, T.S.

IN THE COURT OF THE HON'BLE X ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
IA No. of 2023
IN
IA No. 1100 of 2019
IN
O.S. No. 474 of 2018

Guvvala Lavanya ...Petitioner/Plaintiff
AND
Guvvala Shiv Raj ...Respondent/Defendant

To
Guvvala Shiv Raj S/o Late G. Shiva Lingam, aged about 52 years, Occ: Business, R/o H.No. 11-1-888/A, Afzal Sagar, Mallepally, Hyderabad, T.S..

The above named Petitioner/Plaintiff has filed suit for Partition separate position U/S 26 & O-7, R-1 of C.P.C, the above case is posted on 14-04-2023 for your appearance. Hence are hereby required to you appear in person or through your Counsel on the above said date by 10:30 am before the above said Hon'ble Court filing which the above matter will be heard and deciding accordingly.

(By orders of the Hon'ble Court)
MOHAMMED SHAKEEL
ADVOCATE
PHONE No. 8106171696

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM XII ADDL. METROPOLITAN MAGISTRATE : AT : RAJENDRANAGAR
E.P.No. 03 of 2021
in
O.S.No. 46 of 2018

Between:
Kongala Anand Kumar & another ..D.Hrs/Plaintiffs
And
G.V.Noha Sunil Kumar ..J.Dr./Defendant
To, G.V.Noha Sunil Kumar S/o.
G.V.Vincent Aged about 49 years, Occ: Pvt. Service, R/o. H.No.19-30/1, V.V>Nagar, Saroornagar, R.R.District

Take notice that the Decree Holders/plaintiffs herein have filed the above E.P. for execution of the sale deed in respect of the schedule property. The said E.P. stands posted on 21 - 04 - 2023 for your appearance. You may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits. **SCHEDULE OF PROPERTY**

All that part and parcel of land admeasuring Ac.0-02 gts., out of Ac.0-15 gts., in Sy.No.747 Part, situated at Shamshabad Village and Mandal, Ranga Reddy District and bounded by:East : HUDA Park Land
West : Land of GV Noha Sunil Kumar in Sy.No.747 Part, North : Land of GV Noha Sunil Kumar in Sy.No.747 Part
South : Land of GV Noha Sunil Kumar in Sy.No.747 Part

// By order of the Hon'ble Court//
K.Mahendar, B.Srinivasulu,
B.RAGHAVENDER,
Advocates, plot no.23, Siri Vijaya Enclave,Fathullaguda, Nagole, Gsi post,

IN THE COURT OF THE HON'BLE ADL SENIOR CIVIL JUDGE,RANGA REDDY AT: IBRAHIMPATNAM
I.A. No. 118 OF 2023
IN
O.S. NO. 1069 OF 2005

BETWEEN:
Smt. P.Manjula, ...Petitioner/Plaintiff
AND
Smt. Alugati Padma & others ...Respondents/Defendants

To,
1.Kamidi Ravinder Reddy S/o Late Srinivas Reddy of Balapur Village of Saroornagar Mandal, Ranga Reddy Dist. ....Proposed Defendant No. 20
2. G. Pramod Reddy S/o Venkat Reddy, R/o. H. No. 1-7-139/25 SRK Nagar, Golconda X Roads, Hyderabad. ...Proposed Defendant No. 22

NOTICE

That the above IA. No. 118 of 2023 is filed by the Petitioner/ Plaintiff against the proposed Respondents/Defendants to Implead them as parties to the suit as they sold the part of the suit Property. The Hon'ble court was pleased to order substitute of service of notice by way of this Publication. The IA. No. 118 of 2023 is coming up for your appearance and the matter is posted on 20-04-2023. You are hereby directed to appear before the above mentioned court at 10:30 AM either in person or through any advocate without fail, otherwise the matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
M. LINGA MURTHY,
Advocate, B. COM, L.L.B,
H. NO. 11-8-170/1, PLOT.NO.8, ROAD. NO. 11, KRANTINAGAR COLONY, BEHIND BACHPAN SCHOOL, SAROORNAGAR, HYDERABAD-35.
Mobile No.9849082311

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 1784 OF 2023

BETWEEN:
A. Sravani ...PLAINTIFFS
AND
The Tahsildar MRO Khairathbad Mandal & others ... DEFENDANTS

To,
1) The Tahsildar Mandal Revenue Officer, Khairathabad Mandal, Hyd, TS-500004
2) All Concerned

Please take notice that the Plaintiff filed Suit in O.S.No.1784/2023 against the Defendants, to declare Plaintiff as the Legal heir/status of Late. Sri. A.C. Rajaiah @ A. Rajaiah and Smt. A. Rajamani from this Hon'ble Court and the said case is posted on 05-05-2023 time at 10.30.A.M. for your appearance in person or through Counsel before this Hon'ble Court failing which the case will be heard and determined as per the law.

(BY THE ORDER OF HON'BLE COURT)
Sd/
M/s. V.Venkata Kumar,
B.Ramesh,B.Bupesh Vardhan
B.Kumar,G.Eshwar
S. Shiva Kumar
-Advocates
Office at: B9/F1 & F2, M.I.G.Qtrs., Sanjeeva Reddy Nagar, Hyderabad-38
Cell: 9347204395.
vvkoffice1968@gmail.com

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No. 4203 of 2022

Between :
Smt. Sirugumalla Rama Devi .... Plaintiff
AND
The Tahasildar, Asif Nagar Mandal, Hyderabad Dist. & others .... Defendants

To,
All concerned (Defendant No.3)

Please take notice that the above O.S.No. 4203 of 2022 is filed the above suit for declaration to declare the Sirugumalla Mahender as dead person and to declare the plaintiff as the legal heir of deceased person against the defendants herein and the said suit is posted on 13.04.2023, if any person having any objection, you are hereby called upon to appear either in person .or through an advocate in the above suit before the above said court on **13.04.2023 at 10.30 AM** failing which the case will be decided on merits in your absence.

//By order of the Hon'ble court//
Sd/-
K.NAGESHWAR RAO
LAKSHMI KONNEPALLI
Advocates
Off: Bar Association, Kukatpally Courts,
IDA Prsanthnagar, Kukatpally, Hyderabad-500072
Ph : 9966834308

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT :HYDERABAD:
OS.NO.855/2022

Between:
State Bank of India
Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad,
Rep.by its Manager ....Plaintiff
And
Mr. Rajesh Kumar .....Defendant
To
Mr. Rajesh Kumar S/o Sri Debender Singh R/o Ahmedgarh, Teh- Shikarpur Bulndsahar District, Uttarpradesh state-202392
O/o Qtr No. 168/1 Sports Battery, JB Lines, Artillery Centre, Hyderabad-500 031

Take notice that the above named plaintiff instituted the suit against you for recovery of Rs.1,46,676 -00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 18-04-2023at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
Ms. D.K Lakshmi Kumari,
Flat No.304, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apartment, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad, Pin Code-500 039.
Counsel For Plaintiff

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD
O.S. No. 1689 of 2023

BETWEEN-
Sri Harish Amar Khathuria & another ....Plaintiffs
AND
1. The Tahsildar, Khairtabad Mandal
2 All Concerned ...Defendants

To,
All Concerned,

Whereas the plaintiffs above named have instituted the above suit for declaration to declare them as legal heirs of the deceased Sri Amar Prabhudas Khathuria and deceased Smt. Rekha Amar Khathuria. The person/s who are interested in the above matter hereby summoned to appear before the Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all the material questions on 03-05-2023 at 10:30 am to answer, support or object the claim of the plaintiffs. Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.

-By the order of the Court-
M/s. PURUSHOTAMLAAL,
Advocates & Associates
Office: #104, L.B.K. Nivas, H. No. 3-4-758, Barkatpura, Hyderabad.
(M) 92463 49717

ముస్లిం సోదరులకు కార్పొరేటర్ రంజాన్ కానుక



నవతెలంగాణ-వనస్థలిపురం

రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ మజీద్ -ఈ- క్యూబా మసీదులో బి.ఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆదివారం రంజాన్ పండుగ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు గోపి, కిషోర్, మసీద్ అధ్యక్షులు అదిల్ పషా, వైస్ ప్రెసిడెంట్ సత్తార్, జనరల్ సెక్రటరీ మిర్జా అలీ, ట్రెజరీ అబ్దుల్ అలీం, యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ల్యాంప్ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని లిటిల్ ల్యాంప్ చర్చిలో వందలాది క్రిస్టియన్ భక్తుల సమక్షంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ కోన శౌరిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈస్టర్ ప్రాముఖ్యతను క్రిస్టియన్ సోదరులకు తెలియజేశారు. అనంతరం లిటిల్ ల్యాంప్ చర్చి క్రిస్టియన్ సోదరుల ప్రార్థనలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ కే సుదర్శన్‌రావు, అధ్యక్షుడు టీఎస్.బాబురావు, వైస్ ప్రెసిడెంట్ జాన్ పుల్లర్, కోశాధికారి సురేష్‌బాబు, కార్యదర్శి భానుకిరణ్, జాన్ సెక్రెటరీ ఎస్.జోన్, రఘురాం రమేష్, విజయలక్ష్మి, లాడ్జిరస్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోన శౌరి బాబు చర్చి కమిటీకి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.



చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాసగుప్త

నవతెలంగాణ-నాగోల్

చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలనుకున్న వారికి పేదరికం అడ్డు కాకూడదని, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ మరియు ఐవీఎఫ్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వరంగల్‌కు చెందిన ప్రణీత్ కుమార్‌కు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ముషీరాబాద్‌లోని వైశ్య బాలుర హాస్టల్లో ఉప్పల శ్రీనివాసగుప్త మరియు ఐవీఎఫ్ కార్యనిర్వహణ జాతీయ ఉపాధ్యక్షులు గంజి రాజమౌళి గుప్తలు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందు ఉండాలని ఆర్య వైశ్యులు వ్యాపారం చేయడంలో మాత్రమే కాదు, సామాజిక సేవలోను ముందుంటారని, ఇక ముందు కూడా అలాగే ఉండాలని అన్నారు. 33 జిల్లాల్లో ఐవిఎఫ్‌ని బలోపేతం చేసేందుకు యువత సన్నద్ధం కావాలని, ఆర్యవైశ్యులు కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రిలిమినరీ పాస్ అయి, ఐఎఎస్ చదువుతున్న 25మందికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పరిధిలోని 33 జిల్లాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అన్ని ప్రాంతాలలో, అభివృద్ధి పనులు జరుగుతున్నాయి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు. పేద ఆర్యవైశ్యులకు కూడా అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయా నంద్, ఐవిఎఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరి పబ్బ చంద్రశేఖర్, గౌర శ్రీనివాస్, గెల్లు రమేష్, ఐవిఎఫ్ అడ్వైజర్ సత్తయ్య, గౌరి శెట్టి చంద్రయ్య, కక్కిరాల రమేష్,-ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లాల అధ్యక్షులు, కార్య దర్శులు, కోశాధి కారులు, ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.





అన్ని వర్గాల అభివృద్ధికి తగిన కృషి

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఘట్కేసర్

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర గ్రామ గ్రామానికి తెలియపరిచే విధంగా గౌడన్న కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణం యంనంపేట చౌరస్తాలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆదివారం కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌లతో మాజీ హోం శాఖ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ కలసి ముఖ్య అతిథిగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం దిశగా 350 ఏళ్ళ క్రితం నాడే సర్దార్ పాపన్న గౌడ్ పునాదులు వేశాడని, చరిత్ర దాచిపెడితే దాగదని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గౌడన్నలకు రాష్ట్రంలో 400 వైన్స్ షాపులలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రభుత్వం గౌడన్నలకు 500 కోట్ల విలువగల స్థలం కేటాయించడంతో పాటు 5కోట్లు నిధులు కేటాయించారని గుర్తుచేశారు. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ మంత్రి జోగు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలను విలీన రాజుగా సర్వాయిపాపన్న అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని, అందరికీ ఆదర్శప్రాయుడు పాపన్న అని గుర్తుచేశారు. ఆయన ఆశయాల సాధనకు గౌడ సంఘాలు కృషి చేయాలని సూచించారు. కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం వరకు పాపన్న చరిత్ర ఎవరికి తెలియదని, 2003 సంత్సరంలో భువనగిరి కొండపై పాపన్న విగ్రహం పెట్టిన తర్వాత చరిత్ర బయటకు వస్తుందని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కులవృత్తులను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని అన్నారు.



తెలంగాణ ప్రభుత్వం గౌడన్నల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, స్థానిక మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం చైర్మెన్ సింగిరెడ్డి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గుదయాకర్ రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బాలగోని బాలరాజ్‌గౌడ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, మాజీ ఎంపీపీ బండారి దాసుగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్, గౌడ బండారి ఆంజనేయులుగౌడ్ సంఘం సీనియర్ నాయకులు ఇరత ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ కానుకలు పంపిణీ

జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ అక్బర్-ఏ-సిద్దిక్ పెద్ద మసీదు నందు రంజాన్ పండుగ సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వస్త్రాల కానుకలను మైనారిటీలకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో క్రమశిక్షణగా ఉపవాస దీక్షలతో ఆత్యాధ్మిక సందేశాలతో ప్రార్థనలు, ఐదు పర్యాయాలు నమాజ్ చేస్తారని, అదే విధంగా స్నేహపూర్వకంగా రంజాన్ పండుగ వైభవంగా జరుపుకోవాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, రామేశ్వర్, జగదీష్ యాదవ్, శ్రీధర్, మసీదు పెద్దలు ఇబ్రహీం, హఫీజ్, ఫకీర్, ఈసూబ్, మోయిన్, ఫెరోజ్, ముజాఫర్, అమీర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ కానుకలను పంపిణీ చేసిన కార్పొరేటర్ కళ్లెం

హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా పంపిణీ చేస్తున్న కానుకలను హయత్‌నగర్‌లోని హయత్‌బక్షి బేగం మజీద్ (పెద్ద మసీదు), చిన్న మజీద్‌లో కానుకలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండగల పేరిట పంపిణీ చేస్తున్న కానుకల్లో వేల కోట్ల రూపాయలు వెనకేసుకుంటుందని, ప్రతి సంవత్సరం దసరా, రంజాన్ క్రిస్టమస్ పండగల సందర్భంగా పంపిణీ చేస్తున్న కానుకలు కేవలం పేద ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమేనని, నాణ్యతలేని దుస్తులను పంపిణీ చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పండుగల సందర్భంలో ఇచ్చే కానుకలు వస్తురూపేణ కాకుండా కానుకలకు వెచ్చించే డబ్బులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని విన్నవించారు.



ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, పాండల శ్రీధర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, మైనారిటీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు మీర్జా సలీం బేగ్, ముస్లిం సోదరులు చాంద్ పాషా, జహంగీర్, షరీఫ్, రఫిక్, భాజపా నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, గంగాని శ్రీను జనార్ధన్, సురేష్, ఎర్ర ప్రేమ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు

సీఐటీయూ నాయకులు దాసరిబాబు, పెంటయ్య



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదని సీఐటీయూ నాయకులు దాసరి బాబు, పెంటయ్యలు అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ నాయకులు దాసరి బాబు,పెంటయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో కార్మికుల వివిధ సమస్యల గురించి చర్చించారు. అందులో ముఖ్యంగా కార్మికులకు ఒకపూట పని విధానం అమలు చేయాలని, ఆదివారం సెలవు ఇవ్వాలని, అందరు సంతకాలు చేసి తీర్మానం చేయటం జరిగిందన్నారు. ఈ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, జంగమ్మ, జ్యోతి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి హెచ్చరించారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్‌గుల్ గ్రామంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారి బాబు ఆధ్వర్యంలోని తోట జంగారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన ముఖ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఎల్మెట్టి అమరేందర్ రెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, జంగారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే పేద, బడుగు బహీనవర్గాల ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగినట్లు తెలిపారు. పార్టీకి పునాది కార్యకర్తలేనని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పి.సుదర్శన్ రెడ్డి, ఆర్.సంతోషి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరాం రెడ్డి, సీనియర్ నాయకులు పుట్టగల్ల జగన్, వెంకటేష్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, నాయకులు ధనరాజ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, గ్రామస్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పండగలు ప్రజల మధ్య సోదర భావాన్ని నింపుతాయి



ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్

నవతెలంగాణ - సరూర్‌నగర్

పండగలు ప్రజల మధ్య సోదర భావాన్ని నింపుతాయి అని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బేరబాలకిషన్ అన్నారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని భగత్ సింగ్ నగర్ ఫేస్-2లో మస్జీద్-ఈ-గౌస్-ఈ-ఆజాం దస్తగిర్ మస్జీద్ లో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ మైనారిటీ లీడర్ మహమ్మద్ సలీం ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో బేర బాలకిషన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు పండుగలు కలిసిమెలిసి జరుపుకోవడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఎస్ఐ మాధవరావు, మహమ్మద్ రహీమ్, మహమ్మద్ ఖరీమ్, సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ మహేందర్, మజీద్ కమిటీ ప్రెసిడెంట్ పాషా, మల్లేష్, యశ్వంత్‌రెడ్డి, మహమ్మద్ కరీం, ముస్తఫా, సుభాన్, ఆమీర్, అఫ్జల్, ఇమ్రాన్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించిన యువతి తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదని... యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-వనస్థలిపురం

మూడు సంవత్సరాలుగా ప్రేమిస్తున్న ప్రియురాలు ఇంట్లో వాళ్ళు వివాహానికి ఒప్పుకోలేదని మనస్థాపానికి గురై ప్రేమికుడు తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం స్వామి నారాయణ కాలనీ హౌస్ నెంబర్13లో జంగ్రం నాయక్ తన ఇద్దరు కుమారులతో నివసిస్తున్నాడు. ఈ మధ్యనే పెద్ద కుమారుడు ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలు వెళ్ళాడు. చిన్న కుమారుడు కె.గోపి నాయక్(21) డిగ్రీ పూర్తి చేసి తండ్రి వద్దనే ఉంటున్నాడు. మూడు సంవత్సరాలుగా హస్తినాపురం కాలనీకి చెందిన ఓ యువతి ప్రేమలో పడ్డాడు. ఇద్దరూ ఇష్టపడ్డారు. కానీ యువతి ఇంట్లో పెద్దలు అంగీకరించకపోవడంతో మనస్థాపానికి గురైన గోపి నాయక్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది

- కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్‌నాథ్ యాదవ్



నవతెలంగాణ-నాగోల్

పండగ మానవాళికి హితాన్ని బోధిస్తుందని ముస్లిం అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం మానవాళికి హితాన్ని అందిస్తుందని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవులు అన్నారు. ఆదివారం నాగోలు డివిజన్లోని జై కాలనీలో గల మజీదులో జరిగిన రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని డివిజన్లోని ముస్లిం సోదరులకు తోఫా కిట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు చాంద్రమాన క్యాలెండర్ అనుసరిస్తారని ఇస్లామీయ క్యాలెండర్ లో 9వ నెల రంజాన్ అని ఈ రంజాన్ నెలలో పవిత్ర దైవ గ్రంథం అవతరించిందని వారు తెలిపారు. దీంతో రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు, దానధర్మాలు చేస్తారని పేర్కొన్నారు.

పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సాంస్కృతికి, వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. పండగ అనేది ఏ మతం సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్లో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిత్రం రమేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సంతోష్‌నగర్


యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చిత్రం రమేష్ జన్మదిన వేడుకలను కిషన్ నాయక్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు శుభ సందర్భంగా రమేష్‌తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఆపద్బాంధవుడు టీపీసీసీ సభ్యులు, అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ శ్రీధర్ నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నేనావత్ కుమార్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్ నాయక్, జైపాల్ నాయక్, సంతోష్, అంకూరి మల్లేష్, మనోహర్ గౌడ్, మహేష్, సైదులు గౌడ్, మున్నా, శివ, శివ ఎన్ఎస్‌యు ఐనాయకులు నేనావత్ రాజా నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మహాత్మ జ్యోతిరావు ఫూలే ఉత్సవాల కమిటీ వైస్ చైర్మెన్‌గా దేవరకొండ నరేష్ చారి

నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 11 ఏప్రిల్ 2023నాడు రవీంద్ర భారతిలో నిర్వహించే మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవాల కమిటీ వైస్ చైర్మెన్‌గా తెలంగాణ బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నరేష్‌చారి నియమితులయ్యారు. తనను నియమించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



చలివేంద్రాలు పాదచారుల దాహార్తిని తీరుస్తాయి

- సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరీశెట్టి చంద్ర శేఖర్

నవతెలంగాణ- సరూర్‌నగర్

చలివేంద్రాలు పాదాచారుల దాహార్తిని తీరుస్తాయి అని ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్త అన్నారు. ఆదివారం వాసవి కాలనీలోని బస్టాప్ వద్ద వాసవి కాలనీ ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో చలివేంద్రానికి ముఖ్య అతిథిలుగా హాజరై ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి పాదచారుల, వాహనాలపై వెళ్లే వారి దాహార్తిని తీర్చడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మెన్ కె.ఎస్.ఎల్. శ్రీనివాస్, అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి శ్రీహరిరావు, కాలనీ సెక్రటరీ అయిత అంజయ్య, అష్టలక్ష్మీ దేవాలయం అక్షయ ట్రస్ట్ కార్యదర్శి సుధాకర్, దామోదర్, కాలనీ ప్రతినిధులు చిలుక ఉపేందర్ రెడ్డి, శుభకర్, కృష్ణ మూర్తి, భరత్వాజ్, రాంకిషన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గౌరీ శంకర్, శ్రీకాంత్, లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

హోంమంత్రి మహమ్మద్ అలీ

నవతెలంగాణ - సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్‌గా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో పనిచేస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి మహమ్మద్ అలీ అన్నారు. ఆదివారం మలక్‌పేట, చంద్రాయణగుట్ట, చార్మినార్, యాకత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్‌రెడ్డి, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్సీ ప్రభాకర్, అజాంపుర డివిజన్ పరిధిలోని ఆజాం ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులచే మరియు వీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. నియోజకవర్గం అంతా గులాబీ మయంగా మారింది. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. స్విస్ బ్యాంక్‌లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రజల అకౌంట్లలో వేస్తామని చెప్పి ఇంత వరకు ఎందుకు వేయలేదో ప్రధాని చెప్పాలని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అలాగే ప్రతి ఇంటికీ తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గతంలో నీటి కోసం యుద్ధాలు చేసిన సందర్భాలు కోకొల్లలుగా చూశామని తెలిపారు. బిందెలతో రోడ్లపై క్యూలు కట్టిన రోజులు చూశామని, మహిళల నీటి కష్టాలు చూసిన సీఎం కేసీఆర్ ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం ప్రతి ఇంటికి తాగునీళ్లు అందిస్తున్నది వాస్తవం కాదా అని చారు ప్రశ్నించారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా నీటి సమస్యను పరిష్కరించామన్నారు. నగరంలో ఎలా అయితే నీళ్ల ఇస్తున్నామో గ్రామీణ ప్రాంతాల్లోనూ మిషన్ భగీరథ నీళ్ల ఇస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటికీ మంచినీళ్ల అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, పలు విభాగాల అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, పలు కాలనీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్
మేడ్చల్ కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్‌లో బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 'సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్' పోటీలను ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి ఈ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ఎమ్మెల్యే ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ నిమ్మల పూజ, కొండపల్లి మనికాంత్, దేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆవోపా' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కూకట్‌పల్లి
బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయమని వందనపు శిల్ప, పెండ్యాల నాగరాజు అన్నారు. కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ ఫేస్ 01 బస్టాప్‌లో ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. రాష్ట్ర మహిళ కోశాధికారి వందనపు శిల్ప, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల నాగరాజు ముఖ్య అతిధులుగా హాజరై, చలివేంద్రం ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, సభ్యులు



గురుప్రసాద్, వెంకటేశ్వర్లు, సంతోష్, ఏ.రాఘవేంద్ర, ఏ.సతీష్, శ్రీనివాస్ గుప్త, పవన్, ఎల్లకొండ జయకుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన కాలువ కంచె



నవతెలంగాణ - కూకట్‌పల్లి
కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎస్ఎస్‌డి గ్రామర్ హైస్కూల్ సమీపంలోని నాలా వంతెనపై రక్షిత ప్రహరీ కంచె కాలువలోకి ఒరిగిపోయి కూలిపోయే స్థితికి చేరి ప్రమాదకరంగా మారింది. జగద్గిరి గుట్ట నుంచి కేపీహెచ్‌బీ వైపు వెళ్ళే పైప్‌లైన్ రోడ్డులోని నాలా వంతెనపై ప్రతిరోజూ వేల సంఖ్యలో ప్రయాణించే వాహనాలు ఈ వంతెనపై నుండే రాకపోకలు సాగించాలి. నాలా ఉండటంవల్ల వాహన దారుల రక్షణ కోసం ఇనుపరాడ్లు పాతి వాటికి కంచె ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కంచెలోని కొంత భాగం లో కంచె వేసిన దిమ్మలు ధ్వంసమై కాలువలోకి ఒరిగి పోయి ప్రమాదకరంగా ఉండటంతో పాటు రోడ్డుకి అనుకుని నిర్మించిన గోడ సైతం కాలువ వైపు ఒరిగి ఉంది కాబట్టి, సంబంధిత జీహెచ్ఎంసి అధికారులు, వెంటనే కంచె మరమ్మతులు చేపట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పైప్‌లైన్ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు కోరుతున్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో "బీజేపీ హటావో దేశ్‌కి బచావో"

నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సీపీఐ మండల సమితి సమావేశం శనివారం అశీ యాదయ్య అధ్యక్షతన ఇంద్రన్న కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ హాజరై రాబోయే నెల రోజులు జరగబోయే కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు బీజేపీ హటావో, దేశకు బచావోలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో ఇంటింటికీ సీపీఐ అనే నినాదంతో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుండి మే 14వ తేదీ వరకు నెల రోజులు ఇంటింటికీ సీపీఐ అనే నినాదంతో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మే 14వ తేదీ ముగింపు సభ కొత్తగూడెంలో లక్ష మందితో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా బాచుపల్లి మండలంలో వివిధ ప్రాంతాలలో కార్యక్రమాలు చూసుకొని ఈనెల 24 తరువాత బాచుపల్లి మండలంలో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం నిర్వహిస్తాం అని అన్నారు. అలాగే 9వ తేదీ ఉదయం 11.00గంటలకు జరగబోయే ఉమ్మడి సీపీఐ, సీపీఐ(ఎం) వామపక్ష పార్టీల సమ్మేళన సభ హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరగనున్న సభకు మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ సమితి నాయకులు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్.కరుణాకర్ రెడ్డి, కె.మల్లయ్య, డిల్లేశ్వర్‌రావు, పాలబిందెల సింధురి, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కె.శివ కుమార్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



డబిల్‌పూర్ గ్రామంలో యువతి దారుణ హత్య

నవతెలంగాణ - మేడ్చల్
మండల పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలో యువతి దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రంలోని కెన్‌ఫూలియ, బడ్‌బిల్లా, మయూర్ భాంజ్‌కు చెందిన యువతి ఎల్లంపేట్ బనియన్ ట్రీలో మేనేజర్‌గా పనిచేస్తున్న చాన్ అనే వ్యక్తి వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. దాంతో ఆమె గర్భం దాల్చింది. అయితే అప్పటికే చాన్‌కు వివాహమై భార్యాపిల్లలు ఉన్నారు. అయినప్పటికీ యువతి తనను వివాహం చేసుకోవాల్సిందిగా అతనిపై ఒత్తిడిని తీసుకువచ్చింది. ఇదే విషయం ఇంట్లో తెలిసి భార్యాభర్తలు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగాయి. చాన్, వారి కుటుంబ సభ్యులు గ్రామ పరిధిలోని ఒక ఇంట్లో చేతులు వెనుకకు కట్టేసి మెడపై కొట్టి దారుణంగా హత్య చేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్సైలు రఘురాం, నర్సింహగౌడ్ పోలీస్ సిబ్బంది కలసి సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా 53వ ఎన్ఎస్‌యూఐ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- మేడ్చల్
మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 53వ ఎన్ఎస్‌యూఐ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల రాహుల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జెండాను రాహుల్ యాదవ్ ఆవిష్కరించి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనగం నాగరాజు గౌడ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు శ్రీధర్,సత్య, సాయినాథ్, భారత్, గౌస్, సాయి, నవతేజ, గౌతమ్, కౌశిక్, ఆశిష్, యువ నాయకులు రంజిత్ పాల్గొన్నారు.



దీక్ష కిడ్స్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
దీక్ష కిడ్స్ పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. యూకేజీ విద్యార్థిని విద్యార్థులు ప్రీ ప్రైమరీ కోర్సు పూర్తయిన సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యూఎమ్ ఆర్ఎస్ఎంఎ చైర్మెన్ పి. శివయ్య హాజరై పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ మోహన్ తో కలిసి విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సంస్కృతిగా కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చైర్మెన్ పి.శివయ్య మాట్లాడుతూ... విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. చివరగా ప్రిన్సిపల్ మోహన్ మాట్లాడుతూ...ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ పి. శివయ్య, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుల బృందానికి మరియు సిబ్బందికి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ అభిమానుల సందడి



కమ్యూనిస్టుల ఏకీకరణతోనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
సీపీఐ, సీపీఎం మండల, జిల్లా సమితి సభ్యుల సమావేశం ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగిన సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీతారాం ఏచూరిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు విడిపోయిన తర్వాత ఎలాంటి సమావేశం జరగటం చరిత్రకమని ఇలాంటి సమావేశాల వల్ల ప్రజలలో ఆశలు పెరుగుతాయని దానిని మనం నిజం చేయాలని అన్నారు. బీజేపీ బలపడిందని చేస్తున్న ప్రచారం ముట్టిదే అని అది సొంతంగా కేవలం 9 రాష్ట్రాలలోనే అధికారంలో ఉందని, గత నెలలో నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలలో మొత్తంగా 160 సీట్లలో కేవలం 47 సీట్లు గెలుచుకుందని గతం కంటే ఓట్ల శాతం కూడా తగ్గిందని కావున బిజెపి ఏమి బలపడ్డేదని ఇంకా బలహీనపడుతుందని అన్నారు. వారి చేతిలో మీడియా ఉంది కాబట్టి నిజం కాకుండా అబద్ధం ప్రచారం చేస్తున్నాయని, మతం, ప్రాంతం లాంటి అంశాలను ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కమ్యూనిస్టులు ఏకీకరణ జరిగితే బూర్జువా పార్టీలకు పుట్టగతులు ఉండవని ప్రజలకు కావలసిన విద్య ,వైద్యం, ఉపాధి అవకాశాలు కలుగుతుందని ఆ రకమైన భావన ప్రజల్లో ఉందని దాన్ని నిజం చేసేందుకు కార్యకర్తలు నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, మండల కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్ సహాయ కార్యదర్శులు దుర్గయ్య, రాము, మండల కార్యవర్గ సభ్యులు సదానందం, నర్సియ్య, కృష్ణ రాములు, సహదేవ్ రెడ్డి, శ్రీనివాస్ ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, వెంకటేష్ కౌన్సిల్ సభ్యులు శేఖర్, సాయిలు అశోక రెడ్డి, చంద్రయ్య, ఇమామ్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, మహబూబ్, రాజు, ముసలయ్య ,యాదగిరి, మల్లేష్ లు పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలి

రక్త దాన శిబిరం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్‌పల్లి
కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం కూకట్‌పల్లి శాంతినగర్‌లోని చింతపట్ల వెంకయ్య పార్కులోని, సంకల్ప ప్రింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు 10 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకల్ప ప్రింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, మంచి పౌష్టికాహారం, సరైన వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ



అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, రఘుకుమార్, నవీన్ కుమార్, రమేష్ బాబు, ఈశ్వర్, వెంకట్రావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన, దళిత సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈనెల 14వ తేదీన ప్రారంభించబోతున్న అతిపెద్ద అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా సూచించారు. అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దళితులని అన్ని విధాల ఆదుకుంటూ వారికి సమాజంలో మంచి గుర్తింపు తీసుకొచ్చేవిధంగా నిర్ణయాలు తీసుకోవడం సంతోషంగా ఉందని, దేశంలో ఎక్కడా లేనటువంటి దళిత బంధు పథకం ద్వారా వారి ఉన్నతిలో ముఖ్యమంత్రి కేసీఆర్ భాగమవుతున్నారని, ఇందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దళిత సంఘం సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని దళితులందరినీ ఆదుకుంటూ, వారికి గౌరవం ఇస్తూ మెట్రో స్టేషన్‌కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెట్రో స్టేషన్ నామకరణం చేయడం .అలాగే బాలనగర్ ఫ్లైఓవర్ కు.బాబు జగజీవన్ రామ్ పేరు పెట్టడం ఇవన్నీ కేవలం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవు వల్లే అయ్యాయని, అందుకనే దళిత సంఘం పూర్తి మద్దతు ఎప్పుడు కూడా మాధవరం కృష్ణారావుకి ఉంటుందని ఏకపక్ష నిర్ణయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం సభ్యులు కర్క పెంటయ్య, బొట్టు విష్ణు రఘునందన్ బాబు, బోడ నర్సింగరావు, బండి సుధారాణి, నపారి చంద్రశేఖర్,నాగేష్, ప్రభాకర్, శశికళ, రత్నం, సల్మాన్ రాజు తదితరులు ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు.



IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : SECUNDERABAD
O.S.No. 158 OF 2022

Between:
Canara Bank, Lalapet Branch, Tarnaka, Secunderabad ...... Plaintiff
And
G.Sudhakar,S/o.G.Sammaiah ...Defendant

NOTICE

To,
G.Sudhakar,S/o.G.Sammaiah(Sole Defendant) H.No.4-7-10/3/C, Raghavendra Nagar, Nacharam, Hyderabad-500 076.

Please take notice that the above suit is filed for recovery of sum of Rs.6,51,820/- and the same is posted to 18-04-2023 for your appearance at 10-30 a.m. before the Hon'ble court either in person or through advocate failing which the case will be decided in your absence.

D.PREM KUMAR
Advocate,
For Plaintiff H.No.12-11-226, Warasiguda, Secunderabad-61
Cell: 9848294276.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయస్థానం, నల్గొండ
IA No. 174 OF 2022
IN
O.P. NO. 6 OF 2020

Between:-
Karnati Uma @ Rudra Chandana .....Petitioner
And
Rudra Gopi .....Respondents

To,
Rudra Gopi S/o Sudharshan, Age: 35 years, Occ: Private Job, R/o: H. Ho. 4-8-272/1, Subramanyam Nagar, Hayathnagar, Hyderabad, R.R District

ఇందుమూలంగా కోర్ట్ ఆదేశానుసారం పైన తెలిపిన Respondent రుద్ర గోపి కి తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన పిటీషనరు అగు కర్నాటి ఉమ @ రుద్ర చందన గారు, తేది. 3-2-2022 న తమరు ఏక పక్షముగా పొందిన విడాకుల డిక్రీ (x party decree) ని set a side చేయమని తిరిగి కోర్టులో పిటీషన్ దాఖలు చేయనైనది. దాని నిమిత్తం మీకు పైన తెలిపిన చిరునామాకు నోటీస్ లు పంపడం జరిగింది. కానీ అట్టి నోటీస్ లను తమరు తీసుకొననందున కోర్టు వారి ఆదేశానుసారము ఈ బహిరంగా ప్రకటన విడుదల చేయనైనది. కావున అట్టి పిటీషన్‌లో తమరి హాజరు నిమిత్తము తేది. 19-04-2023 బుధవారము రోజున దావా కలదు. కావున తమరికి ఎటువంటి అక్షేపణలు ఉన్న యెడల తేది 19-04-2023 ఉదయం 10.30. గంటలకు పై సదరు కోర్ట్ వారి యెదుట ప్రత్యక్షముగా గాని, తమరి న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి తమ అక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేని యెడల తమరి పరోక్షమున కోర్టు వారు న్యాయపర చర్యలు తీసుకొనగలరు.

పిటిషన్/దావా తేది: 19-04-2023, సమయం: 10.30. A.M., సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, నల్గొండ.
(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
నారబోయిన ప్రసన్న కుమార్,Advocate,
M/s PRASANNA LEAGAL ASSOCIATS,
Shop No. F-3, LPT Market, Near Tirumala Theatre, Nalgonda.
Dt. 08-04-2023, Nalgonda. Cell No. 9440107882

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI, AT: MEDCHAL.
O.S No. 206 OF 2023

BETWEEN:
Smt. Byrey Latha and others .....Plaintiffs
And
The Tahasildar/M R O and others ....Defendants

To,
All concerned .... Defendant No.2

Please take notice that, the plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs of late Sri Byrey Rajaih S/o Late Byrey Sayaiah and the same is posted for appearance. That, the Hon'ble Court was pleased to order summons, through publication inviting General Public those who have any objections on the same. That, If any one as any objection/s, they may appear before the Hon'ble Court on 25.04.2023 at 10.30 AM, if fails to attend/appear in person or there upon their advocate before the above Hon'ble Court on that day the matter will be heard and decided in absence.

//BY ORDER OF THE COURT

Sd/-
M/S. K. PUNYARAJU, G. Satish Kumar,E.Swetha D.Rambabu.
Advocates
Flat.No.15/3, JNNURM Colony, Balajinagar, Jawaharnagar, Kapra, Medchel-Malkajgiri.
Cell. 9849879265.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT :HYDERABAD:
OS NO. 3137/ 2020

Between:
State Bank of India
Retail Assets Central Processing Centre-I, SARC Wing, Patny Centre, Secunderabad,Rep. by its Manager .... Plaintiff
And
Ms Sarvadevabhatla Pravalika and another .... Defendants

To
1. Ms Sarvadevabhatla Pravalika D/o Sarvadevabhatla Rupa Aged about 27 years R/o 1-9-319, Flat No.202, Saroj Apartments, Vidyanagar, Hyderabad 500 044.
Permanent address: 9-8-41, Brahmin Street, Khammam.
2. Ms. Sarvadevabhatla Rupa R/o 1-9-319, Flat No.202, Aged about 51 years Saroj Apartments, Vidyanagar, Hyderabad 500 044.
O/o 1-9-639/1, Vidyanagar, Hyderabad-500 044,
Permanent address: 9-8-41, Brahmin Street, Khammam.

Take notice that the above named plaintiff instituted the suit against both of you for recovery of Rs 4,04,708-00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 21-04-2023at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//

Ms. D.K Lakshmi Kumari,
Flat No.304, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apartment, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad, Pin Code-500 039.
Counsel For Plaintiff

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
S.O.P.No. 06 of 2022

Between:
1. Yalavarthy.Dhanalakshmi W/o Late Yelavarthy.Rajendra Prasad,
2.Nayan Teja.Yalavarthy S/o Late Yelavarthy. Rajendra Prasad,
3.Gamana.Yalavarthy D/o Late Yelavarthy. Rajendra Prasad,All are R/o. H.No.6-3-1090/C/101,Lovely Homes,Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana. .... Petitioners
And
1. HDFC Bank, Lakdikapul Branch,
2. M/s Franklin Templeton Asset Management (India) Pvt. Ltd,
3. All Concerned. ....Respondents

GENERAL NOTICE TO ALL CONCERN

The above named petitioners filed the above S.O.P for issuance of succession certificate in their names for the amount towards fixed deposit A/c No.50300343278804 and balance in Current A/c.No. 00212 000008546 in HDFC Bank, Lakdikapul Branch, Hyderabad and M/s.Franklin Templeton shares vide folio ISIN No.INF090101221 of 18318.063 units of Franklin India Flexi Cap Fund-IDCW(erstwhile Franklin India Equity Fund) O/o M/s. Franklin Templeton Asset Management(India) Pvt.Ltd, Kandanchavadi, Chennai in the name of their deceased husband of petitioner No.1 and father of petitioner No.2 & 3 Yelavarthi.Rajendra Prasad died on 13.05.2021. All the people hereby called upon if anybody has got any objection please appear before the above referred court on 13.04.2023 at 10.30.A.M either personally or through an advocate. As otherwise the matter will be heard and determined in favor of the petitioner.

BY ORDER OF THE COURT

Rajasekhar.Jeelaga
Advocate
H.No.3C-105, Divya Sakthi Apartment, Ameetpet,Hyderabad.500016.
Cell.9866753023.8985883023.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT :HYDERABAD:
OS.NO.1645/ 2021

Between:
State Bank of India
Retail Assets Central Processing Centre -I,SARC Wing, Patny Centre, Secunderabad,Rep.by its Manager .....Plaintiff
And
Ravipati Rama Rao and another .....DefendantS

To
1. Ravipati Rama Rao S/o Ravipati Mohan Rao, Aged about 35 years, R/o F.No. G3 , Sri Sai Keerthy, Residency, KTR Colony IT Road, Nizampet, Quithbulapur, Hyderabad
O/o LANTIC Soft Solution P.Ltd., Plot No.20, Rohini Layout, Madhapur, Hyderabad-81
2. Mr. Syed Sajja Hussain, S/o not known Age: Major, R/o 22-3-431/5, NK Bazar, Hyderabad -500076.

Take notice that the above named plaintiff instituted the suit against both of you for recovery of Rs.5,20,383-00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 25-04-2023at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//

Ms. D.K Lakshmi Kumari,
Flat No.304, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apartment, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad, Pin Code-500 039.
Counsel For Plaintiff

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE; R.R. DISTRICT; AT : L.B. NAGAR.
O.S. No. 252 of 2023

BETWEEN :
1) Sri. Bangari Sathaiah, S/o. Late B. Narsimha, Aged about 72 Years, Occ : Household,
2) Sri. Bangari Balakrishna, S/o. B. Sathaiah, Aged about 44 Years, Occ : Business,
3) Sri. Bangari Srinivas, S/o. B. Sathaiah, Aged about 43 Years, Occ : Business, Petitioner Nos. 1 to 3 are R/o. H.No. 7-3-19/18/1, Mallikarjuna Nagar, Sagar Ring road, Saroornagar, Ranga Reddy District - 500 079.
4) Smt. Revally Kavitha @ Bangari Kavitha, W/o. Revally Venkatesh, D/o. B. Sathaiah, Aged about 35 Years, Occ : Housewife, R/o. H.No. 5-7-345, Plot No. 141, Sriram Nagar Colony, B.N. Reddy Nagar, Hayathnagar, Ranga Reddy District - 500 070. .....Plaintiffs
AND
1. The M.R.O., Saroorangar Mandal, R.R. District.
2. ALL CONCERNED .....Defendants

To,
ALL CONCERNED
Whereas the above plaintiffs, has instituted a suit against the MRO and All Concerned for Declaration of Legal Heirs of Deceased **Late B. Bhagyamma**, you are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer. all such questions on **28-04-2023** at 10.30 a.m. to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this Summons a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence.
Please take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence on the day of the suit will be heard exparty.

\\BY ORDER OF THE COURT//

Sd/-
K. SRINIVASA RAO,
Advocate,
H.No. 17-2-429, Kurmaguda, Saidabad, Hyderabad - 500 059.
Cell No. 98490 42298

IN THE COURT OF THE IIND ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
E.P.NO.1151/2019

Between:
M. Srikanth Goud., ...Decree Holder
And
Late K. Prakash Goud (Per L.R.S) and ors., ...Judgment Debtors

Notice of Execution Petition to 2nd & 3rd J.Drs

1. K. Shivarani W/o. Late K. Prakash Goud, Aged.55yrs, Occ: Household.
2. K. Yogesh Goud S/o. Late K. Prakash Goud, Aged.38 Yrs, Occ: Business
(Both R/o. H.No.1-8-519/10/1 to 7, Chikkadapally, Hyderabad)
...Judgment Debtors 2&3

Whereas the decree holder has filed E.P.No.1151/2019 on the file of the Hon'ble IInd Additional Chief Judge, city civil Courts, Hyderabad for execution of the Judgement and Decree in O.S.No. 349/2012 dated 09.10.2018 for recovery of Rs. 35,00,000/- along with pendente lite and post decretal interest.
The 2nd and 3rd J.Drs may kindly take notice that E.P.No.1151/2019 stands posted to 27.04.2023 at 10.30 A.M. on the file of the Hon'ble IInd Additional Chief Judge, City Civil Courts, Hyderabad for your appearance failing which the matter shall proceed ex-parte for execution of the decree as aforesaid.

//BY ORDER//

B.AVINASH
Advocate,
H.No.7-1-211, Ameerpet
Hyderabad -500016









ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇకపై మరో లెక్క...



విడివిడిగా కాదు.. కలివిడిగా...

- బీజేపీపై సమరానికి సీపీఐ, సీపీఐ (ఎం) సన్నద్ధం
- ఆ దిశగా ఉభయ పార్టీల శ్రేణులకు నేతల నిర్దేశం
- భావజాల పరంగానే కాదు.. భౌతిక శక్తిగానూ బలోపేతం కావాలంటూ పిలుపు
- దేశానికి, తెలంగాణకు అదే కీలకమంటూ ఉద్బోధ
- కార్యకర్తలు, నాయకుల్లో సమరోత్సాహాన్ని నింపిన నాంపల్లి సభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఏయ్ బిడ్డా.. ఇది తెలంగాణ సాయుధ పోరాట గడ్డ... ఎర్రజెండా అడ్డా...' అన్నట్టుగా సీపీఐ, సీపీఐ (ఎం) శ్రేణులు భారీ సంఖ్యలో అక్కడికి కదిలొచ్చాయి. 'ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క...' అనే రీతిలో కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలపై కలిసికట్టుగా సమరశంఖం పూరించాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానం వేదికగా ఆదివారం నిర్వహించిన సీపీఐ, సీపీఐ (ఎం) క్రియాశీల కార్యకర్తల సమావేశం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారిగా నిర్వహించిన ఈ సభ యావత్ భారత కమ్యూనిస్టు ఉద్యమానికే 'మొదటి అడుగు'గా అగ్రనేతలు సీతారాం ఏచూరి, డి.రాజా అభివర్ణించారంటే ఆ సభ ఎంతటి ప్రాధాన్యతను సంతరించుకున్నదనే విషయం విదితమవుతున్నది.

దేశంలో మొదటి నుంచి లౌకికవాదం, ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం నికరంగా పోరాడుతున్న సీపీఐ, సీపీఐ (ఎం)... సంయుక్తంగా ఇప్పుడు ఒక బృహత్తర కర్తవ్యాన్ని భుజాన వేసుకోవాలంటూ ఈ సభ పిలుపునిచ్చింది. బీజేపీ నుంచి దేశాన్ని రక్షించటమే ఆ బాధ్యతంటూ నొక్కి చెప్పింది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పూనుకోకపోతే ఆ బాధ్యతను నెరవేర్చే వారే ఉండబోరంటూ సమావేశం హెచ్చరించింది. ఇతర బూర్జువా పార్టీలు తమ అవసరార్థం, రాజకీయ ప్రయోజనాలరీత్యా, సందర్భానుసారంగా దేశం గురించి, రాజ్యాంగం గురించి చెప్పినా.. ఆ సమున్నత లక్ష్యాల కోసం రాజీలేని పోరు సల్పేది మాత్రం ఎర్రజెండాలేనని స్పష్టం చేసింది. ఆరెస్సెస్ అజెండాను, దాని మూల సూత్రమైన మనువాదాన్ని తూ.చా. తప్పకుండా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ భావజాలాన్ని సైద్ధాంతికంగా తిప్పికొట్టగలిగేది కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టం చేసింది. ఇదే సమయంలో కేవలం భావజాలపరంగానే కాకుండా తెలంగాణలో భౌతికంగానూ ఎదిగేందుకు కృషి చేయాలంటూ జిల్లా, మండల స్థాయి నాయకులకు సమావేశం ఉద్బోధించింది.

ఈ నేపథ్యంలో అగ్రనేతల పిలుపునందుకుని ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు కదనరంగంలోకి దూకారు. తమకిచ్చిన కర్తవ్యాలను భుజాన వేసుకుని సొంతూళ్లకు పయనమయ్యారు. ఆద్యంతం అత్యంత ఉత్సాహ, ఉద్వేగపూరిత వాతావరణంలో కొనసాగిన ఈ సభలో 'సుత్తీ, కంకి కొడవళ్ల ' ఒక్కటిగా మెరిశాయి. ఎర్రజెండాలు రెపరెపలాడాయి.









నవచిత్రం

మూడు భాషల్లో రుద్రుడు



రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో రాబోతున్న యాక్షన్ థ్రిల్లర్ 'రుద్రుడు'. ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. లారెన్స్ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈ సినిమా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ థియేట్రికల్ హక్కులను పొందారు. ఈ సినిమా ఆడియో ఆల్బమ్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. లేటెస్ట్‌గా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

రాఘవ లారెన్స్ కుటుంబంతో సంతోషకరమైన జీవితాన్ని గడుపుతుంటాడు. తనకి ఇష్టమైన అమ్మాయి ప్రియా భవానీ శంకర్‌ని పెళ్లి చేసుకుంటాడు. అయితే, శరత్ కుమార్ తన జీవితంలోకి ఎంట్రీ ఇవ్వడంతో కష్టాలు మొదలౌతాయి. అయినప్పటికీ దృఢంగా నిలబడి, క్రిమినల్‌ని పట్టుకోవాలని నిర్ణయించుకుంటాడు. సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్, రొమాన్స్, యాక్షన్, డ్రామా ఉండేలా చూసుకున్నాడు దర్శకుడు కతిరేసన్. అన్ని వర్గాలకు సంబంధించిన అంశాలతో కూడిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఇది. రాఘవ లారెన్స్ నటన, డ్యాన్స్ ఎప్పటిలాగే అద్భుతంగా ఉంది. స్టంట్ సన్నివేశాలు అద్భుతంగా కొరియోగ్రఫీ చేశారు.

సమ్మర్‌లో గేమ్ ఆన్



గీతానంద్, నేహా సోలంకి జంటగా నటిస్తున్న చిత్రం 'గేమ్ ఆన్'. కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్, గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి నిర్మిస్తున్నారు. తమ్ముడి దర్శకత్వంలో అన్నయ్య హీరోగా నటించడం విశేషం. మధుబాల, ఆదిత్య మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తన జీవితాన్ని చాలించాలనుకునే ఓ వ్యక్తి రియల్ టైమ్ గేమ్‌లోకి ఎలా ప్రవేశించాడు?, గేమ్‌లోని టాస్క్‌ను ఎలా స్వీకరించాడు?, అసలు ఆ గేమ్‌ని ఎంచుకోవడానికి కారణం ఏమిటి?, ఈ గేమ్ ఎవరు ఆడుతున్నారు? ఫైనల్‌గా ఏం జరిగింది? అనే అంశాలతో ఆద్యంతం ఉత్కంఠగా సాగే కోర్ డ్రామా ఇది. సమ్మర్‌లో సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లాడుతూ, "రథం' చిత్రం తర్వాత గీతానంద్‌ని మరోస్థాయిలో నిలబెట్టే చిత్రమిది. గీతానంద్, దయానంద్ ఇద్దరితో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమా అవుట్‌పుట్ బాగా వచ్చింది. ఇందులో కీలక పాత్ర పోషించిన మధుబాల గతంలో ఎన్నడూ చేయని పాత్ర చేశారు. న్యూఏజ్ కథతో రూపొందిన ఈ చిత్రం అందరికీ కనెక్ట్ అవుతుంది. ఆదిత్య మీనన్ ఈ సినిమాలో కూడా ఓ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో నటిస్తున్నాడు. నేహా సోలంకి నటనతోపాటు అందచందాలతో కూడా ఆకట్టుకుంటారు. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న హైదరాబాద్ మ్యూజిక్ బ్యాండ్ నవాబ్ గ్యాంగ్ అందించిన సంగీతం సినిమాకు ఎసెట్ అవుతుంది. అనురాగ్ కులకర్ణి, హారిక నారాయణ్ పాడిన రెండో పాట 'పడిపోతున్నా' 2 రోజుల్లో 2 మిలియన్ల వ్యూస్ సాధించింది. ఆ స్పందనతో సినిమాపై మరింత నమ్మకం పెరిగింది' అని తెలిపారు. 'ట్విస్టులు, టర్నులతో ఆద్యంతం ఆసక్తిగా సాగుతుంది. ఈ సినిమాలో యాక్షన్, రొమాన్స్. ఎమోషన్స్... అన్ని రకాల ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి' అని దర్శకుడు దయానంద్ అన్నారు. ఈ చిత్రంలో పాత్రలన్ని గ్రే షేడ్‌లో ఉంటాయి. ప్రతి పాత్రకు ప్రాధాన్యం ఉంటుంది. అన్నివర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుం టుంది" అని హీరో గీతానంద్ చెప్పారు.

మిస్టరీ థ్రిల్లర్ 'అసలు'



యాక్టర్, డైరెక్టర్ రవిబాబు తాజాగా రూపొందించిన మిస్టరీ థ్రిల్లర్ 'అసలు'. ఈటీవీ విన్ సమర్పణలో ఫ్లైయింగ్ ఫ్రాగ్స్ ప్రొడక్షన్ బ్యానర్ పై రవిబాబు కీలక పాత్రలో నటిస్తూ, నిర్మించిన సీట్ ఎడ్జ్ మిస్టరీ థ్రిల్లర్ ఇది. పూర్ణ మరో ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రానికి ఉదయ్, సురేష్ దర్శకత్వం వహించగా, రవిబాబు స్వయంగా కథ అందించారు.

తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంతం క్యూరియాసిటీని పెంచింది. ప్రొఫెసర్ చక్రవర్తిని ఎవరో దారుణంగా హత్య చేయడం, ఆ మర్డర్ మిస్టరీని ఛేదించడానికి పవర్ ఫుల్ కాప్‌గా రవిబాబు రంగంలోకి దిగడం, ఈ కేసులో నలుగురు అనుమానితులు, నాలుగు రహస్యాలు, ఒక ఆశ్చర్యకరమైన నిజం, చివరికి హంతకుడు ఎవరు?.. ఇలా ఆసక్తికరమైన ప్రశ్నలు రేకెత్తిస్తూ ట్రైలర్ గ్రిప్పింగ్‌గా సాగింది. రవిబాబు మరో యూనిక్ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌ని చూపించబోతున్నారని ట్రైలర్ చెప్పకనే చెప్పింది.

సూర్య కుమార్, భగవాన్ దాస్, సత్య కృష్ణన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ, నిర్మాత: రవిబాబు, దర్శకత్వం: ఉదయ్, సురేష్, సంగీతం: ఎస్ఎస్ రాజేష్, డీఓపీ: చరణ్ మాధవనేని.

తెలుగుదనంతో 'గంగులు' ఫోక్ సాంగ్



భీమ్స్ సిసిరిలియో సంగీత సారథ్యంలో జానీ మాస్టర్ శిష్యురాలు శ్రష్టి వర్మ నృత్య దర్శకత్వంలో మానస్, విష్ణు ప్రియ జంటగా రూపొందించిన 'గంగులు' ఫోక్ సాంగ్‌ను నివ్రితి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేసారు.

జ్యోతి కున్నూరు ఈ పాటను నిర్మించారు. తెలుగుదనం ఉట్టి పడేలా స్వచ్ఛమైన తెలుగు పదాలతో తరుణ్ సైదులు రాసిన లిరిక్స్‌కు స్వరాజ్ కీర్తన్ అంతే వినసొంపుగా చాలా బాగా పాడాడు. ఈ పాటకు భీమ్స్ సిసిరిలియో అద్భుతమైన మ్యూజిక్ ఇవ్వగా, పాటకు తగ్గట్టే సాయి శ్రీ రామ్ చాలా చక్కటి విజువల్స్ ఇచ్చాడు. శ్రష్టి వర్మ కోరియోగ్రఫీలో వచ్చిన ఈ పాట ప్రస్తుతం యూట్యూబ్ లో ట్రెండ్ అవుతుంది.

ఈ సందర్భంగా నివృతి వైబ్స్ మనోహర్ మాట్లాడుతూ, 'విష్ణు ప్రియ, మానస్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సాంగ్ ఇది. అంతేకాకుండా భీమ్స్ సంగీత దర్శకత్వంలో వస్తున్న ఈ సాంగ్ కూడా రెండవది. ఇదివరకే మా నివృతిలో వచ్చిన 'జరీ జరీ' సాంగ్ 50 మిలియన్లు దాటింది. ఆ సాంగ్‌ను 100 మిలియన్లకు రీచ్ అయ్యేలా చేసి, ఇప్పుడు వస్తున్న గంగులు సాంగ్‌ను కూడా 100 మిలియన్లకు రీచ్ అయ్యేలా తీసుకెళ్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

'మానస్, విష్ణు ప్రియ చాలా బాగా డ్యాన్స్ చేశారు. నివృతి వైబ్స్‌లో వచ్చిన అన్ని పాటలు హిట్ అయినట్లే ఇప్పుడు వస్తున్న 'గంగులు' పాట కూడా అన్ని లాంగ్వేజ్‌లో బిగ్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని సంగీత దర్శకుడు భీమ్స్ చెప్పారు.

రారా పెనిమిటి



భర్త రాక కోసం..భార్య పడే విరహ వేదన నేపథ్యంలో ఒకే ఒక పాత్రతో రూపొందిన చిత్రం 'రారా పెనిమిటి'. శ్రీ విజయానంద్ పిక్చర్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రంలో సింగిల్ క్యారెక్టర్‌లో నందిత శ్వేత నటించగా, సత్య వెంకట గెద్దాడ దర్శకత్వం వహించారు. ప్రమీల గెద్దాడ నిర్మించిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఏర్పాటు చేసిన ప్రీ - రిలీజ్ వేడుకలో సంగీత దర్శకుడు మణిశర్మ మాట్లాడుతూ,'దర్శకుడు ఒక మంచి కథతో వచ్చి కలిశారు. మంచి పాటలు చేసే అవకాశం కల్పించిన దర్శకుడికి థ్యాంక్స్ చెప్పాలి. నేను ఇంత వరకు చేసిన కంపోజిషన్‌లో నాకు ఇష్టమైన పాటలు ఇందులో ఉన్నాయి. నీలకంఠ చక్కటి సాహిత్యాన్ని అందించారు. నందిత అద్భుతంగా నటించింది' అని అన్నారు.

'దర్శకుడు కథ చెప్పి, ఒకే ఒక పాత్ర అనగానే ... ఈ పాత్ర చేయగలనా అని మొదట భయపడ్డాను. సాహసమే అయినా ఓకే చెప్పాను. కొత్తగా పెళ్లైన అమ్మాయి..తన భర్త రాక కోసం పడే విరహ వేదనే ఈ చిత్రం. అన్ని ఎమోషన్స్ ఈ పాత్రలో ఉన్నాయి. మణిశర్మ సంగీతం ఈ సినిమాకు ప్రాణం' అని హీరోయిన్ నందిత శ్వేత తెలిపారు.

దర్శకుడు సత్య వెంకట గెద్దాడ మాట్లాడుతూ, 'గ్రామీణ నేపథ్యంలో నడిచే కథ కావడంతో ఆ గడుసుతనం ఉన్న అమ్మాయి కావాలని... చాలా మందిని సెర్చ్ చేశాక, నందిత పర్ఫెక్ట్ అని తీసుకున్నాం. తను నేను అనుకున్న దానికన్నా అద్భుతంగా చేసింది. మణిశర్మ సినిమా చేయడమే పెద్ద ఎస్సెట్‌గా భావిస్తున్నాం. నీలకంఠ చక్కటి సాహిత్యాన్ని సమకూర్చారు. ఒకే ఒక పాత్ర అయినప్పటికీ హీరోయిన్‌తో పలు పాత్రలు ఫోన్‌లో సంభాషిస్తుంటాయి. ఆ పాత్రలకు బ్రహ్మానందం, తణికెళ్ల భరణి, సునీల్, సప్తగిరి, హేమ, అన్నపూర్ణమ్మ ఇలా పలువురు నటీనటులు డబ్బింగ్ చెప్పారు. సినిమా అంతా పూర్తయింది. త్వరలో విడుదల చేస్తాం' అని అన్నారు.

'ఉగ్రం' నుంచి అల్బెలా అల్బెలా..



అల్లరి నరేష్, విజయ్ కనకమేడల కాంబోలో రూపొందుతున్న రెండవ ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 'ఉగ్రం'. టీజర్‌లో 'ఉగ్రం' ఇంటెన్స్‌తో పాటు యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఉండనుందని ప్రజెంట్ చేయగా, ఫ్యామిలీ ఆడియన్స్‌ని కూడా సినిమా ఆకట్టుకునేలా ఉంటుందని పాటల ద్వారా తెలుస్తోంది. మొదటి పాట 'దేవేరి..' బ్లాక్‌బస్టర్ కాగా, లేటెస్ట్‌గా సెకండ్ సింగిల్ విడుదలైంది. 'అల్బెలా అల్బెలా..' అంటూ సాగే ఈ పాటను హీరో నాని లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల పెప్పీ బీట్స్‌తో అందించిన ఈ ప్లజెంట్ సాంగ్‌లో కుటుంబంతో గడపడం ఎంత ముఖ్యమో తెలిపారు.

'పోలీసు పాత్రలో నటించిన అల్లరి నరేష్ తన భార్య మిర్నా, కూతురితో హాయిగా గడపడానికి పని నుండి బ్రేక్ తీసుకున్నారు. ఈ విషయాన్ని భాస్కరభట్ల పాట ద్వారా తెలియజేశారు. రేవంత్, శ్రావణ భార్గవి బ్యూటీఫుల్‌గా ఆలపించారు. విజువల్స్ మరింత ఆహ్లాదకరంగా ఉన్నాయి. మనం కూడా విశ్రాంతి తీసుకొని కుటుంబంతో గడిపిన అనుభూతిని పొందుతాము. ఇది మరో చార్ట్‌బస్టర్ కానుంది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు. వేసవి కానుకగా మే 5న ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయనున్నారు' అని చిత్ర బృందం తెలిపింది.

అల్లరి నరేష్, మిర్నా జంటగా రూపొందుతున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: విజయ్ కనకమేడల, కథ: తూమ్ వెంకట్, డైలాగ్స్: అబ్బూరి రవి, డీవోపీ: సిద్

సంగీతం: శ్రీచరణ్ పాకాల, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ప్రపంచ గమనం

అమెరికాలో మాంద్యం!

- జెపీ మోర్గాన్ హెచ్చరిక



న్యూయార్క్ : ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ జెపీ మోర్గాన్ నివేదిక ప్రకారం రానున్న రోజుల్లో అమెరికా మార్కెట్ కుదుపులకు గురికాబోతున్నది. అది 25శాతందాకా పడిపోయే పరిస్థితి ఉంది. దానితో ప్రజలు మార్కెట్‌కు దూరంగా ఉంటారనీ, ద్రవ్యోల్బణం, ప్రపంచ ఆర్థిక పరిస్థితి మెరుగైనప్పటికీ ఈ సంవత్సరం ద్వితియార్థంలో అమెరికా ఆర్థిక మాంద్యంలో ప్రవేశించే అవకాశం ఉందని జెపీ మోర్గాన్ నివేదిక పేర్కొంది.అమెరికా ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న సంక్షోభం ఈమధ్య కాలంలో జరిగిన సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనంలో ప్రతిబింబించింది. ఈ ఆర్థిక సంక్షోభం మాంద్యంగా మారే అవకాశం ఉన్నదని జెపీ మోర్గాన్ చేజ్ సీఈఓ జామీ డిమోన్ అన్నారు. మార్చిలో సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు పతనమైన తరువాత ప్రజలు బ్యాంకుల నుంచి పెద్ద ఎత్తున తమ డిపాజిట్లను ఉపసంహరించుకోవటం జరిగింది. అటువంటి స్థితిలో పతనావస్థలోవున్న ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకులో 30బిలియన్ డాలర్ల డిపాజిట్లను ప్రముఖ అమెరికన్ బ్యాంకులు వేశాయి. అదే జరగకపోతే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు అమెరికాలో పతనమయిన మూడవ బ్యాంకు అయివుండేది. అలా అమెరికాలో మొదలయిన బ్యాంకుల పతనం ఐరోపాకు పాకింది. స్విట్జర్లాండ్ కు చెందిన క్రెడిట్ సూస్సేలో ఏర్పడిన సంక్షోభం ఆ దేశ కేంద్ర బ్యాంకు ప్రమేయంతో దాని ప్రత్యర్థి బ్యాంకుగావున్న యుబిఎస్ కైవసం చేసుకోవటంతో సమసిపోయింది.

తైవాన్ చుట్టూ చైనా సైనిక విన్యాసాలు



బీజింగ్ : "తీవ్ర హెచ్చరిక" ఆపరేషన్ పేరుతో తైవాన్ ద్వీపాన్ని చుట్టుముట్టి చైనా సైనిక విన్యాసాలను నిర్వహించింది. తైవాన్ అధ్యక్షురాలు, సై ఇంగ్ వెన్ అమెరికా పర్యటనను ముగించుకుని రాగానే 71 చైనా యుద్ధ విమానాలు, తొమ్మిది యుద్ధ నౌకలు తైవాన్ జలసంధి పరిధిని దాటాయి. తైవాన్‌ను చైనా తన భూభాగంగా పేర్కొంటున్నది. చైనా, తైవాన్‌ల విలీనం అనివార్యంగా జరగాలని చైనా అధ్యక్షులు జిన్ పింగ్ ప్రకటించారు. తైవాన్ అధ్యక్షులు అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థి తో సమావేశం అయినందుకు ప్రతిగా చైనా తైవాన్ చుట్టూ సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది.

ఉక్రెయిన్ ప్రతిదాడి రష్యాకు అనుకూలం

- చెచెన్ నాయకులు రమజాన్ కడీరోవ్



చెచెన్ : రష్యాపై అమెరికా, నాటో దేశాల అండతో ఉక్రెయిన్ చేయనున్న వసంతకాల సైనిక దాడి రష్యాకు అనుకూలంగా మారుతుందని చెచెన్ రిపబ్లిక్ అధ్యక్షులు రమజాన్ కడీరోవ్ అన్నాడు. రష్యాపైన దాడిచేసి తన చేజారిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఉక్రెయిన్ చేసిన పథక రచనకు చెందిన సమాచారం శుక్రవారం బహిర్గతమైన నేపథ్యంలో అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ఎటువంటి పర్యవసానాలు ఉంటాయనే చర్చ జరుగుతోంది. ఆ చర్చలో భాగంగానే చెచెన్ రిపబ్లిక్ అధ్యక్షుడు రమజాన్ కడీరోవ్ స్పందించాడు.రానున్న రోజుల్లో రష్యాపైన దాడిచేసి గెలవాలనే ఉక్రెయిన్ ఊహ హాస్యాస్పదంగా ఉందని ఆయన తన టెలిగ్రాం పోస్టులో పేర్కొన్నారు. 'వ్యక్తిగతంగా నేను దాన్ని ఆహ్వానిస్తున్నాను. ఒక ప్రతిదాడి విజయవంతం అవ్వాలంటే పెద్ద ఎత్తున వనరులు అవసరం. అటువంటి సైనిక చర్య పర్యవసానంగా ప్రాణ నష్టం కూడా చాలా ఎక్కువ. అదేసమయంలో రష్యా రక్షిత స్థానాల నుంచి ఉక్రెయిన్ దాడిని ఎదుర్కునే వీలు ఉంటుంది' అని పేర్కొన్నారు. ఉక్రెయిన్ జిత్తులను పసిగట్టి తన ఎత్తుగడలకు పదునుపెట్టే నేర్పు రష్యాకు ఉందని నొక్కిచెప్పారు. రక్షత స్థానాల నుండి ఉక్రెయిన్ దాడిని ఎదుర్కోవటానికి అవసరమైన వనరుల పరిమాణం కూడా తక్కువగా ఉంటుందని ఆయన తన టెలిగ్రాం సందేశంలో రాశాడు. ఇదిలా ఉండగా ఏప్రిల్-మే నెలల్లో ఉక్రెయిన్ రష్యా మీద ప్రతిదాడి చేయబోతున్నదని అమెరికా విదేశాంగ కార్యదర్శి, ఆంటోనీ బ్లింకెన్ సూచనప్రాయంగా చెప్పారు. అది ఏకకాలంలో అనేక వైపులనుంచి మొదలవుతుందని ఉక్రెయిన్ రక్షణ మంత్రి అలెక్సీ రెజ్నికోవ్ ప్రకటించారు. రాబోయే ఏడు నెలల్లో ఉక్రెయిన్ క్రిమియాను కైవసం చేసుకుంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సలహాదారు మైకేల్ పొడోలియాక్ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. అయితే ఇది అంత తేలికైన వ్యవహారం కాదని అమెరికా సాయిధ దళాల జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ మార్క్ మిల్లే అన్నారు. అయితే రష్యా సైన్యం ఉక్రెయిన్, నాటో దేశాలతోపాటు అమెరికా సైనిక దళాల కదలికలను నిరంతరం పసిగడుతూనే ఉన్నదని రష్యా అధికార ప్రతినిధి, డిమిత్రీ పెస్కోవ్ ప్రకటించారు.

అమెరికా వీసా ఇకపై మరింత ప్రియం

న్యూఢిల్లీ : వచ్చే నెల నుంచి అమెరికా వీసా ఖర్చు మరింత ప్రియం కాబోతోతున్నది. కొన్ని విభాగాలకు సంబంధించిన ప్రాసెసింగ్ ఫీజుల రేటు పెరుగబోతున్నది. ఈ పెరుగుదల 15 నుంచి 110 డాలర్ల వరకూ ఉంటుందని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. మే 30 నుంచి పెరిగిన చార్జీలు అమలులోకి వస్తాయి. పర్యాటకులు, వ్యాపారులు, విద్యార్థులపై మరింత భారం పడుతుంది. విజిటర్స్ వీసాపై వెళ్లే పర్యాటకులు, వ్యాపారులు, అలాగే విద్యార్థులు అధిక ఫీజు చెల్లించాలి. వారిపై 160 నుంచి 185 డాలర్ల వరకూ అదనపు భారం పడుతుంది. వివిధ కేటగిరీల కింద వెళ్లే తాత్కాలిక ఉద్యోగులు 190 నుంచి 205 డాలర్ల వరకూ అదనంగా చెల్లించాలి. ఈ-కేటగిరీకి సంబంధించి ఫీజు 205 నుంచి 315 డాలర్ల వరకూ పెరుగుతుంది. భారతీయులు వీసాల కోసం ఎదురు చూసే సమయాన్ని తగ్గించేందుకు ఇటీవలి కాలంలో అమెరికా అనేక ప్రయత్నాలు చేసింది. దేశం లోపల హెచ్-1 బీ వీసాలకు సంబంధించి కొన్ని కేటగిరీలకు స్టాంపింగ్ నిమిత్తం రాబోయే నెలల్లో పైలెట్ ప్రాజెక్టును అమలు చేసేందుకు అమెరికా విదేశాంగ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం వర్క్ వీసాల కోసం దరఖాస్తు చేస్తున్న భారతీయులు ఎదురు చూసే సమయం 60 నుంచి 280 రోజులు పడుతున్నది. సాధారణ ప్రయాణికులైతే ఏడాదిన్నర వరకూ ఎదురు చూడాల్సి వస్తోంది. అమెరికా రాయబార కార్యాలయం గతేడాది భారతీయ విద్యార్థులకు 1.25 లక్షల స్టూడెంట్ వీసాలు మంజూరు చేసింది. ఈ ఏడాది ఈ సంఖ్య మరింత పెరగవచ్చు. భారతీయుల కోసం రికార్డు స్థాయిలో వీసాలు జారీ చేసేందుకు అమెరికా రాయబార కార్యాలయం, భారత కాన్సులేట్ కార్యాలయాలు ప్రయత్నిస్తున్నాయి.

ఆ జీవో అన్ని షాపులకు వర్తించదు...

- కార్మిక,ఉపాధి కల్పన శాఖ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని షాపులు, దుకాణ సముదాయాలు 24 గంటలపాటు తెరిచి ఉంచాలంటూ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవోనెం.4 అన్ని షాపులకూ ఆటోమేటిగ్గా వర్తించబోదని కార్మిక, ఉపాధి కల్పన శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సర్కారు విడుదల చేసిన ఉత్తర్వులకనుగుణంగా తగు అనుమతులు పొందిన తర్వాతే ఆయా షాపులను 24 గంటలపాటు నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అందువల్ల ఆ జీవో అన్ని షాపులకు, ముఖ్యంగా ఎక్సయిజ్, ప్రొహిబిషన్ శాఖకు వర్తించోదని వివరించారు. ఆ శాఖకు సంబంధించిన చట్టాలు, నిబంధనల మేరకు టీఎస్ బీసీఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోలు, డిస్టిలరీలు, బ్రేవరీలు, ఏ4 షాపులు, 2బీ బార్లు ప్రత్యేక సమయం ప్రకారం మాత్రమే తెరిచి ఉంటాయని స్పష్టం చేశారు.

భారత ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువ

- అందుకే వేగంగా కరోనా కొత్త వేరియంట్ల వ్యాప్తి
- డబ్ల్యూహెచ్ఓ రీజినల్ డైరెక్టర్ సింగ్



న్యూఢిల్లీ : భారత ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్లనే కొత్త కోవిడ్ వేరియంట్లు వ్యాప్తి చెందుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ రీజినల్ డైరెక్టర్ (ఆగ్నేయాసియా) డాక్టర్ పూనమ్ క్షేత్రపాల్ సింగ్ అభిప్రాయపడ్డారు. వీటికి అడ్డుకట్ట వేయాలంటే వ్యాధులపై నిఘా వేసి ఉంచడం, ప్రజలకు అధిక సంఖ్యలో వ్యాక్సిన్లు ఇవ్వడం వంటి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజలందరూ బూస్టర్ డోసు వేసుకోవాలనీ, కోవిడ్ నిబంధనలు పాటించాలని కోరారు. పలు దేశాల్లో ఇన్‌ఫెక్షన్లు పెరుగుతున్నప్పటికీ ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య పెద్దగా ఉండటం లేదని చెప్పారు. వైరస్ కారణంగా కొత్త వేరియంట్లు పుట్టుకొస్తున్నాయనీ, పరిస్థితి గతంలో మాదిరిగా ఉండదని తెలిపారు. అయినప్పటికీ ప్రమాదాన్ని తక్కువగా అంచనా వేయకూడదని హెచ్చరించారు. కోవిడ్, ఇతర శ్వాసకోశ వ్యాధుల నివారణకు దీర్ఘకాలిక చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. పిల్లలపై ఇన్‌ఫెక్షన్ ప్రభావం పెద్దగా ఉండదని చెప్పారు. వీరికి వ్యాక్సిన్ అందించే విషయంపై ఆయా దేశాలు నిర్ణయం తీసుకోవాలన్నారు. దేశంలో ప్రస్తుతం కోవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. 2022 ప్రారంభంలో వచ్చిన కోవిడ్ వేరియంట్ ఒమిక్రాన్ సమయంలో నమోదైన కేసుల సంఖ్యకు సమానంగా ప్రస్తుతం వస్తున్నాయి. దేశంలో శనివారం కొత్తగా 6,155 కేసులు వెలుగు చూశాయి. యాక్టివ్ కేసుల సంఖ్య 31,194కు చేరిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది సెప్టెంబర్ 16 తర్వాత రోజువారీ కేసుల సంఖ్య ఆరు వేలు దాటింది. కోవిడ్ బారిన పడి శనివారం 14 మంది చనిపోయారు. వీరిలో మహారాష్ట్రలో ముగ్గురు, కర్నాటక, రాజస్థాన్‌లో ఇద్దరు చొప్పున, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్, పంజాబ్, కేరళలో ఒక్కొక్కరు ఉన్నారు.

ఎన్డీటీవీ బోర్డుకు అమన్‌కుమార్ రాజీనామా

న్యూఢిల్లీ : న్యూఢిల్లీ టెలివిజన్ లిమిటెడ్ (ఎన్డీటీవీ లిమిటెడ్) బోర్డుకు అదానీ గ్రూపు కార్పొరేటు బ్రాండ్ కస్టోడియన్, కార్పొరేటు వ్యవహారాల అధిపతి అమన్ కుమార్ సింగ్ రాజీనామా చేశారు. అమన్ కుమార్ ఛత్తీస్‌గఢ్‌లో అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. గతవారం స్టాక్ ఎక్స్చేంజీ ఫైలింగ్‌లో ఎన్డీటీవీ ఈ విషయాన్ని వెల్లడించింది. కంపెనీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదవి నుంచి అమన్ కుమార్ రాజీనామా చేసినట్టు పేర్కొన్నది. ఏప్రిల్ 1 నుంచి ఆయన రాజీనామా వర్తిస్తుందని వివరించింది. ఇతర అంశాల్లో నిమగ్నమై ఉన్నందున అమన్‌కుమార్ ఈ రాజీనామా చేసినట్టు పేర్కొన్నది.

అమన్ కుమార్ మాజీ ఐఆర్ఎస్ (ఇండియన్ రెవెన్యూ సర్వీస్) ఆఫీసర్. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వమున్న సమయంలో అప్పటి సీఎం రమణ్ సింగ్ ప్రభుత్వంలో అమన్ కుమార్ ఒక శక్తివంతమైన ఉన్నతాధికారిగా ఉన్నారు. సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీగా కూడా పని చేశారు. అయితే, సర్వీసును వదులుకున్న ఆయన ఐఆర్ఎస్‌కు రాజీనామా చేసి గతేడాది నవంబర్‌లో అదానీ గ్రూపులో చేరారు. అదానీ గ్రూపు కార్పొరేటు బ్రాండ్ కస్టోడియన్, కార్పొరేటు వ్యవహారాల పదవిలో ఆయన ఉన్నారు. అయితే, ఎన్డీటీవీని అదానీ అధీనంలోకి ఎప్పుడైతే వెళ్లిందో అమన్ సింగ్ న్యూస్ బ్రాడ్‌కాస్టర్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా నియమితులయ్యారు. అయితే, ఆస్తుల అవకతవకల కేసులో ఛత్తీస్‌గఢ్ ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) 2020 ఫిబ్రవరిలో అమన్ సింగ్‌తో పాటు ఆయన భార్య యాస్మిన్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీనిని హైకోర్టు రద్దు చేసినప్పటికీ.. సుప్రీంకోర్టు సమర్థించడంతో ఈఓడబ్ల్యూ ముందు అమన్ మార్చి 6న హాజరయ్యారు. దీంతో అమన్ సింగ్ ఎన్డీటీవీ బోర్డు నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

చరిత్రను తిరగరాయడం ఆపాలి

- ఇది విద్యారంగం పునాదినే దెబ్బతీస్తోంది :ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశాల తొలగింపును ఖండించిన ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ సవరణలతో చరిత్రను తిరగరాయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ఎస్ఎఫ్ఐ ఖండించింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీపీ. సానూ, మయూక్ బిస్వాశ్ ప్రకటన విడుదల చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ చరిత్ర సిలబస్‌లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చరిత్ర పాఠ్యపుస్తకం "ఇండియన్ హిస్టరీ పార్ట్-2కు సంబంధించిన థీమ్స్" నుంచి మొఘల్ కోర్టులకు సంబంధించిన అధ్యాయాలు, అంశాలను తొలగించడం పట్ల తాము తీవ్ర ఆందోళన చెందుతున్నామని పేర్కొన్నారు. రాజకీయ ఎజెండాకు సరిపోయేలా చరిత్రను తిరగరాసే ఆర్ఎస్ఎస్ ప్రయత్నం విద్య, లౌకికవాదం, ప్రజాస్వామ్యం సూత్రాలను ఉల్లంఘించడమేనని విమర్శించారు.

విద్య ఉద్దేశ్యం తటస్థ, నిష్పాక్షిక దృక్పథాన్ని అందించడమేననీ, అంతేతప్ప ప్రచారాన్ని ప్రోత్సహించడం కాదని పేర్కొన్నారు. తమ ప్రయోజనాలకు అనుగుణంగా చరిత్రను తారుమారు చేస్తూ, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విద్యారంగం పునాదినే దెబ్బతీస్తోందని విమర్శించారు. విద్యపై రాజకీయ ప్రభావం లేకుండా ఉండాలనీ, విమర్శనాత్మక, హేతుబద్ధ ఆలోచనలను ప్రోత్సహించాలని ఎస్ఎఫ్ఐ గట్టిగా విశ్వసిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సవరణలకు వ్యతిరేకంగా నిలబడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలకు ఎస్ఎఫ్ఐ సంఘీభావంగా నిలుస్తుందనీ, విద్యా వ్యవస్థ సమగ్రతను కాపాడుకోవడానికి ఐక్య పోరాటానికి పిలుపునిస్తామని తెలిపారు. ఈ మార్పులను తిప్పికొట్టడానికి, విద్యా సమగ్రత, మేధో



స్వేచ్ఛ సూత్రాలను సమర్థించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ది కోసం చరిత్రను తిరగరాసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. నిజమైన ప్రజాస్వామ్య నిష్పాక్షిక విద్యా వ్యవస్థను రూపొందించడానికి కృషిచేస్తామని పేర్కొన్నారు.

దేశంలోని పులులు 3,167

- టైగర్ రిజర్వ్ నివేదికను విడుదల చేసిన ప్రధాని మోడీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



దేశంలో 3,167 పులులున్నాయనీ, వాటి సంఖ్య పెరిగిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ప్రాజెక్ట్ టైగర్ 50వ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం మైసూరులోని మైసూరు విశ్వవిద్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ 'దేశంలో టైగర్ రిజర్వ్ సారాంశ నివేదికను విడుదల చేశారు. 'గణాంకాల ప్రకారం 2006లో 1,411 పులులు, 2010లో 1,706 పులులు, 2014లో 2,226 పులులు, 2018లో 2,967 పులులు, 2018లో 2,967 పులులుండేవి. నాలుగేండ్లలో 200 పెరిగాయి. 2022 నాటికి ఆ సంఖ్య 3,167 పులులకు పెరిగింది' అని చెప్పారు. నాలుగేండ్లలో ఈ సంఖ్య 6.74 శాతం పెరిగిందన్నారు. 2006తో పోల్చినపుడు ప్రస్తుతం పులుల సంఖ్య 124.45 శాతం పెరిగిందని తెలిపారు. మన దేశంలో పులులు, సింహాల సంరక్షణ కోసం పటిష్టమైన విధానాలను అమలు చేస్తున్నామన్నారు. సింహాల సంఖ్య 29 శాతం పెరిగిందని చెప్పారు. దేశవ్యాప్తంగా చిరుత పులుల సంఖ్య 63 శాతం పెరిగిందన్నారు. 2014లో 7,910 చిరుతపులులు ఉండేవనీ, 2018లో 12,852కు వీటి సంఖ్య చేరిందని తెలిపారు. చీతాలు అంతరించిపోకుండా కాపాడటం కోసం 2022లో విదేశాల నుంచి మన దేశానికి చీతాలను తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ట్రాన్స్‌కాంటినెంటల్ ట్రాన్స్‌లోకేషన్ జరగడం ప్రపంచంలోనే మొట్టమొదటిసారి అని తెలిపారు. వన్యప్రాణులు అభివృద్ధి చెందాలంటే, పర్యావరణ వ్యవస్థలు అభివృద్ధి చెందడం చాలా ముఖ్యం, ఇది మన దేశంలో జరుగుతోందని మోడీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన అమృత కాలంలో పులుల సంఖ్య పెరుగుదలపై విజన్ డాక్యుమెంట్‌ను మోడీ విడుదల చేశారు. రూ.50 స్మారక నాణేన్ని, భారత దేశంలో పులుల అభయారణ్యాల మదింపు నివేదికను కూడా విడుదల చేశారు. పులులు, చిరుతలు, సింహాలు, మంచు చిరుతలు, ప్యూమాలు, జాగ్వార్ల వంటి ఏడు రకాల బిగ్ కేట్స్ సంరక్షణ కోసం అంతర్జాతీయ బిగ్ కేట్ అలయెన్స్‌ను మోడీ ప్రారంభించారు. ఈ కూటమిలో దాదాపు 97 దేశాలున్నాయి. వాతావరణ మార్పులతో సహా అనేక రకాల ముప్పుల వల్ల ఈ జంతువులు అంతరించిపోకుండా నిరోధించడంపై ఈ కూటమి దృష్టిసారించి పనిచేస్తుంది. ఈ జంతువుల సంరక్షణకు ఆచరించదగిన చర్యలను నిర్ణయిస్తుంది. నిధులను కూడా సమకూర్చుతుంది.

రైల్వేలో ఖాళీగా 3.5 లక్షల పోస్టులు

న్యూఢిల్లీ : రైల్వేలో మూడున్నర లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టులున్నాయి. మార్చి 31 నాటికి దేశంలోని 18 జోన్లలో భర్తీ చేయాల్సిన పోస్టుల సంఖ్యను రైల్వే వెల్లడించింది. నాన్ గెజిటెడ్ పోస్టుల్లో ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, క్లర్కులు, స్టేషన్ మాస్టర్లు, టికెట్ కలెక్టర్ల పోస్టులుంటాయి.

ఖాళీగా ఉన్న పోస్టుల్లో 2,885 గెజిటెడ్ పోస్టులు కాగా మిగిలినవి నాన్ గెజిటెడ్ పోస్టులు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ తరగతులకు చెందిన 18,670 బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. ఈ సంవత్సరం జనవరి 1 నాటికి 6,112 ఎస్సీ, 5,113 ఎస్టీ, 7,427 ఓబీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఖాళీగా ఉన్న గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టుల్లో అత్యధికంగా 38,754 పోస్టులు ఉత్తర రైల్వేకు చెందినవి. 36,476 పోస్టులు పశ్చిమ రైల్వేకు, 30,141 పోస్టులు తూర్పు రైల్వేకు, 28,650 పోస్టులు సెంట్రల్ రైల్వేకు చెందినవి. మూడేండ్లలో రైల్వేలో 1,41,886 మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీని ప్రయత్నాలు జరుగుతున్నాయని రైల్వే అధికారి ఒకరు తెలిపారు. 1.03,769 పే లెవల్-1 పోస్టుల (గ్రూప్ డి) భర్తీకి నోటిఫికేషన్ జారీ అయిందని చెప్పారు. గ్రూప్ ఎ పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు యూపీఎస్సీకి ఇండెంట్ పెట్టామని ఆయన తెలిపారు.

లక్ష్యానికి దూరంగా ప్రధాని జన్ ఆరోగ్య యోజన

పేదలకు ఉపయోగంగా లేని పథకం



న్యూఢిల్లీ : ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ఆరోగ్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2018 సెప్టెంబరులో ప్రారంభించిన ప్రధాని జన్ ఆరోగ్య యోజన (పీఎం-జేఏవై) లక్ష్యానికి దూరంగా నిలిచింది. ఆయుష్మాన్ భారత్ కింద దీనిని ప్రారంభించారు. యాభై కోట్ల మంది లబ్దిదారులకు ఐదు లక్షల రూపాయల వరకూ ఆరోగ్య బీమా సౌకర్యాన్ని వర్తింపజేయాలని నిర్దేశించుకున్నారు. అయితే బలహీన వర్గాల వారు ఈ పథకాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారని లాన్సెట్ రీజనల్ హెల్త్‌లో ప్రచురితమైన నివేదిక ఎత్తిచూపింది. 2018-2022 మధ్యకాలానికి సంబంధించి దీనిని రూపొందించారు. దీని ప్రకారం... ఈ పథకం విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. పథకం గురించి తెలిసి కూడా నమోదు చేసుకున్న వారి సంఖ్య చాలా తక్కువ. అంటే బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రారంభించిన ఈ పథకం దానిని చేరుకోవడంలో విఫలమైంది.

షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు, ముస్లింలతో పాటు పిల్లలు, వృద్ధులు ఉన్న పేద కుటుంబాల వారు తమ కుటుంబ ఖర్చులో 10 శాతానికి పైగా వైద్య సేవల కోసం వినియోగిస్తున్నారు. పట్టణ ప్రాంతాలు, అభివృద్ధి చెందిన ధనిక రాష్ట్రాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలు, పేద రాష్ట్రాల్లో ఈ వ్యయం అధికంగా ఉంటోంది. పీఎంజేఏవై కింద అందించే సేవల విషయంలో అసమానతలు కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నాయి. వైద్య సేవలు అందించే ఆస్పత్రులు, వైద్య పరికరాలు, మందులకు సంబంధించి సరైన సమాచారం లేదు. పెద్దగా అవసరం లేని రాష్ట్రాలకు సేవలు బాగా అందుతుంటే బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, అసోం వంటి వెనుకబడిన రాష్ట్రాలలో పేదలకు ఈ పథకం పెద్దగా అందుబాటులో లేకుండా పోయింది. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలకు చెందిన లబ్దిదారులను అతి తక్కువ సంఖ్యలో గుర్తిస్తున్నారు. జార్ఖండ్, ఒడిసా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో ఇలాంటి ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. పురుషులు, మహిళలు సమానంగానే ఈ పథకంలో పేర్లు నమోదు చేసుకుంటున్నప్పటికీ లబ్దిదారుల్లో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు. ఈ పథకానికి ఎస్సీ, ఎస్టీలే ఎక్కువగా అర్హులు. అయితే వీరి సంఖ్యలో గణాంకాలు అందుబాటులో లేవు. అయితే పథకం ప్రారంభించినప్పటి నుంచీ ప్రయివేటు ఆస్పత్రుల్లో చేరుతున్న వారిలో ఎస్సీ, ఎస్టీలు వరుసగా వారి జనాభాలో ఐదు శాతం, రెండు శాతం మాత్రమే ఉంటున్నారు. దీనిని బట్టి ఈ పథకం వారికి ఏ మాత్రం ప్రయోజనకరంగా లేదన్న విషయం అర్థమవుతోంది. పీఎంజేఏవైలో ఎన్ని మార్పులు చేసినప్పటికీ అది ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతోంది.

సౌదీ-ఇరాన్ ఒప్పందం

- కంగుతిన్న అమెరికా!



బీజింగ్ : అనేక ఏండ్లపాటు బద్ధ శత్రువులుగావున్న సౌదీ అరేబియా-ఇరాన్ దేశాలు చైనా మధ్యవర్తిత్వంతో బీజింగ్‌లో సమావేశమై దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకోవాలని నిర్ణయించాయి. ఈ పరిణామంతో అమెరికా కంగుతున్నదని ప్రముఖ అమెరికన్ పత్రిక వాల్ స్ట్రీట్ జర్నల్ రాసింది. ఇదే విషయాన్ని అమెరికన్ ఇంటిలిజెన్స్ సంస్థ సీఐఏ డైరెక్టర్ విలియం బర్న్స్ సౌదీ అధికారులకు చెప్పారు. సౌదీ అరేబియా, ఇరాన్ సంబంధాల సాధారణీకరణ మధ్యప్రాచ్యంలో అమెరికా కుటిల నీతికి చావుదెబ్బవంటిది. ఇస్లామిక్ దేశాల మధ్యగల విబేధాలను, విద్వేషాలను పెంచుతూ, యుద్ధాలను ప్రోత్సహిస్తూ తన ఆయుధ వ్యాపారాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్న అమెరికాకు ఇది మింగుడుపడని పరిణామం.చైనా రాజధాని బీజింగ్ లో ఇరాన్, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులు గురువారం సమావేశమై తాజా చొరవకు చెందిన అనేక విషయాలను చర్చించారు. ఇరు దేశాలలో దౌత్య కార్యాలయాలను తిరిగి ప్రారంభించాలనీ, రాయబారులను నియమించాలనే కాకుండా ఇరాన్ అధ్యక్షులు ఇబ్రాహిమ్ రైసీ సౌదీ అరేబియాని సందర్శించే విషయాన్ని కూడా వారు చర్చించారు. అనేక ఏండ్లపాటు ప్రాంతీయ శత్రువులుగా కొనసాగిన ఇరాన్, సౌదీ అరేబియా చైనా మధ్యవర్తిత్వంతో మార్చి 10వ తేదీనాడు ఒక ఒప్పందానికి వచ్చాయి. ఆ ఒప్పందంలో భాగంగానే 2016వ సంవత్సరంలో ఉపసంహరించుకున్న దౌత్య సంబంధాలను తిరిగి పునరుద్ధరించాలనే నిర్ణయం జరిగింది. చైనా కృషితో జరిగిన ఈ దౌత్య విజయం మధ్యప్రాచ్య భౌగోళిక రాజకీయాలలో పెను మార్పులను తీసుకుని వస్తుందనటంలో సందేహం లేదు. ఈ ఒప్పందం తరువాత సౌదీ అరేబియా, ఇరాన్ దౌత్యవేత్తలు యెమెన్‌లో వేలాది ప్రజల మరణాలకు కారణమైన యుద్ధాన్ని ఆపటానికి అనేకసార్లు చర్చలు జరిపారు. అలాగే ఇరాన్ యుఏఈతో సంబంధాలను పునరుద్ధరించుకోవటానికి ప్రయత్నాలను ప్రారంభించింది. సౌదీ అరేబియా కూడా సిరియాతో సంబంధాలను పునరుద్ధరించుకోవటానికి అధ్యక్షులు అస్సద్ ను తమ దేశాన్ని సందర్శించవలసిందిగా కోరనున్నది.

తమిళ్‌తో పాటు ప్రాంతీయ భాషలనూ చేర్చాలి

- సీఆర్‌పీఎఫ్ నియామక పరీక్షపై తక్షణమే జోక్యం చేసుకోవాలి
- కేంద్ర హౌం మంత్రికి తమిళనాడు సీఎం లేఖ



చెన్నై:సీఆర్‌పీఎఫ్ నియామక పరీక్షను ప్రాంతీయ భాషల్లోనూ నిర్వహించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ విషయంలో తమిళనాడు సీఎం సైతం ఇదే మాటను వినిపించారు. తమిళంతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లో ఈ పరీక్షను నిర్వహించాలని కేంద్ర హౌం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ విషయంలో అమిత్ షా తక్షణ జోక్యాన్ని స్టాలిన్ కోరారు. సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుళ్ల నియామకం పరీక్షను కేవలం హిందీ, ఇంగ్లీషు భాషల్లో నిర్వహించాలన్న సీఆర్‌పీఎఫ్ నిర్ణయాన్ని స్టాలిన్ ఈ సందర్భంగా తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్షను నిర్వహించడం వల్ల హిందీ మాట్లాడని ప్రాంతాలకు చెందిన యువతకు పారామిలటరీ దళాల్లో సేవ చేసే అవకాశం సమానంగా లభిస్తుందని లేఖలో వివరించారు. హిందీ భాషలో పరీక్షను నిర్వహించాలన్న నిర్ణయం ఏకపక్షం, వివక్షాపూరితమైనదని పేర్కొన్నారు. మొత్తం 9212 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసేందుకు సీఆర్‌పీఎఫ్ ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే.

గుజరాత్ అమూల్‌కు షాక్

- కేవలం నందిని పాలనే వినియోగిస్తాం
- బృహత్ బెంళూరు హెూటళ్ల అసోసియేషన్ నిర్ణయం

బెంగళూరు : గుజరాత్‌కు చెందిన అమూల్ సంస్థకు కర్నాటకలో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. కర్నాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్) ఆధ్వర్యంలోని నందిని పాలను మాత్రమే వినియోగిస్తామని బృహత్ బెంగళూరు హెూటళ్ల అసోసియేషన్ నిర్ణయించింది. రాష్ట్ర పాడి రైతులకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నది. బెంగళూరు డైరీ మార్కెట్‌లోకి అమూల్ ప్రవేశంపై కర్నాటకలో రాజకీయంగానూ దుమారం రేగింది. ఈ విషయంలో రాష్ట్రంలో అధికార బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. దీనిపై బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్, జేడీ(ఎస్)ల మధ్య మాటల యుద్ధమే జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాజకీయ పార్టీలే కాకుండా కన్నడ సంఘాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్నాటకలో 'పాల' రాజకీయం కూడా ప్రభావాన్ని చూపుతుందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు. ఇప్పటికే అధికార బీజేపీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న కన్నడ ఓటరుకు.. రాష్ట్రంలోని పాడి రైతుల ప్రయోజనాలను పక్కన బెట్టి గుజరాత్‌కు చెందిన అమూల్‌కు కర్నాటక సర్కారు అవకాశం కల్పించడం ఆగ్రహం తెప్పించే విషయమంటున్నారు.

పారిశుధ్య కార్మికులపై చిన్నచూపు


- స్కావెంజింగ్ రూల్స్ అమలులో గుజరాత్ సర్కారు విఫలం

అహ్మదాబాద్ : రాష్ట్రంలోని పారిశుధ్య కార్మికుల సంరక్షణ పట్ల గుజరాత్ సర్కారు అలసత్వం ప్రదర్శిస్తున్నది. సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలు శుభ్రం చేసే పారిశుధ్య కార్మికుల కోసం ఉద్దేశించిన నిబంధనలను అమలు చేయడంలో గుజరాత్ ప్రభుత్వం విఫలమైంది. అండర్ డ్రైన్లు, సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేసే సమయంలో చనిపోతే కార్పొరేషన్‌కు చెందిన క్లాస్ 2 ఆఫీసర్ బాధ్యత వహించాలని నిబంధనలు చెబుతున్నాయి. అయితే రాష్ట్రంలో పారిశుధ్య కార్మికులు ఇలా చనిపోయిన ఘటనలు అనేకం చోటు చేసుకున్నప్పటికీ.. ఒక్క ప్రభుత్వ అధికారిపై కేసు నమోదుకాలేదని పారిశుధ్య కార్మిక హక్కుల కార్యకర్త ఒకరు అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై శానిటరీ వర్కర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికుల సంరక్షణ విషయంలో క్లాస్ 2 ఆఫీసర్ బాధ్యత వహించాల్సి ఉంటుదన్న దానికి సంబంధించిన సర్క్యులర్‌ను 2019లో ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖలు విడుదల చేశాయి. అయితే గుజరాత్‌లో జరిగిన 45 ఘటనల్లో 95 మంది శానిటరీ కార్మికులు చనిపయారనీ, ఏ ఒక్క ప్రభుత్వాధికారిపైనా కేసు నమోదు కాలేదని పారిశుధ్య కార్మిక హక్కుల కార్యకర్త పురుషోత్తమ్ వాఘేలా అన్నారు. గత 15 రోజుల్లోనే మూడు వేర్వేరు ఘటనల్లో ఏడుగురు పారిశుధ్య కార్మికులు చనిపోయారని తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పారిశుధ్య కార్మికుల మరణాల విషయంలో గుజరాత్ రెండో స్థానంలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం 2018లో డ్రైన్, సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేసే పనిలో 13460 మంది ఉన్నారు. 2019 నాటికి అది 58,098కి పెరిగింది.

కేసీఆర్ సారూ..పింఛన్లు ఇప్పించండి

- పోస్టుకార్డులు పంపిన బీడీ కార్మికులు

నవతెలంగాణ-తాడ్వాయి



తమకు జీవన భృతి (పెన్షన్) రావడం లేదనీ, వెంటనే అందజేయాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు బీడీ కార్మికులు పోస్టుకార్డులు పంపారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం ఏండ్రియాల్ గ్రామంలో వార్డు మెంబర్ తిరుపతిరెడ్డితో కలిసి పలువురు బీడీ కార్మికులు సీఎం కేసీఆర్‌కు పోస్టాఫీస్ నుంచి లేఖలను పంపారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులు మాట్లాడుతూ.. బీడీ పిరఛన్ కోసం దరఖాస్తు చేసుకొని పండ్లు గడుస్తున్నా పెన్షన్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, ధర్నాలు, నిరసనలు చేపట్టినా తమ గోడు ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. పెన్షన్ వస్తే తమకు ఆసరాగా నిలుస్తుందనీ, కాబట్టి పింఛన్ మంజూరు చేయాలని కోరారు. సీఎం కేసీఆర్‌తో పాటు సీఎం కార్యాలయానికి సైతం పోస్టుకార్డులను పంపారు.